REGISTERED No. 1118.

విడిప్రతిక అణా

అనుబంధము

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA DAILY

Editor
S. SAMBHU PRASAD

Vol. 26 } మద్రాసు 7-9-39 గురువారము MADRAS, THURSDAY SEPTEMBER 7, 1939 { No. 137

314523

ఫ్రెంచి-జర్మన్ ఫిరంగి యుద్ధము

ఇంగ్లాండుకోస్తాపై జర్మను విమానములు

లండను, సెప్టెంబరు 6:—
ఇంగ్లాండుయొక్క తూర్పు సముద్రతీరము మీద నేటి ప్రాతఃకాలము జర్మనువిమానముల కన్పించెను. కాని, అవి బ్రిటిష్ సైనికస్థానముల మీదకు చొరబడలేదు. ఏవిధమైన నష్టమును కలుగచేయలేదు. అని బ్రిటిష్‌ప్రభుత్వాధికారులు రూటరు ప్రతినిధికి తెలియజేసిరి.

వార్సానగరము ఖాళీచేయబడుట

ప్యారిస్, సెప్టెంబరు 6:—
పోలండు ముఖ్యపట్టణమగు వార్సానగరములోని కేంద్రప్రభుత్వ కార్యాలయములు ఖాళీ చేయబడెనని పోలాండునుండి వార్త ప్రకటింపబడెను.

క్రాకోనగరము జర్మనుల వశమైనది?

బర్లిను, సెప్టెంబరు 6:—
పోలాండులోని క్రాకోనగరమును యుద్ధం చేయకుండానే జర్మనులు వశపరచుకొనిరని జర్మను ప్రభుత్వం ప్రకటించెను.

జర్మనులు వశపరచుకోలేదని పోలండు ప్రభుత్వప్రకటన

లండను, సెప్టెంబరు 6:—
క్రాకోనగరమును జర్మను సేనలవశము కాలేదని పోలాండు ప్రభుత్వం ప్రకటించెను. క్రాకోనగరంమీద జర్మనువిమానములు నేడు బాంబులు వేసెను. అప్పుడు 15 జర్మను విమానములుక్రిందకు పడగొట్టబడెను.

నైరృతిదిశను జర్మనుసేనలను పోలండుసేనలు వెనుకకు తరిమివేయుచున్నవి. వెస్టరుప్లాటువద్దనున్న పోలండుసేనలు విమాయటును కాపాడుచున్నవి. జెస్టాచోవా సమీపంలో మోటారు శకటములుగల జర్మనుపటాలముమీద పోలండు సేనలు బాంబులను వేసెను.

అమెరికా సంయుక్తరాష్ట్రములలో పోలండుకు సహాయంగా ఒక పటాలము ఏర్పడినది. అందులో 5 వేలమంది ఇప్పటికి చేరిరి.

వార్సాపై జర్మను విమానములు-బాంబు ప్రయోగములు

వార్సా, సెప్టెంబరు 6:—
పోలండుప్రభుత్వమిట్లు ప్రకటించెను:—
జర్మను విమానములు పోలండుసేనలమీదను, రైలుమార్గములమీదను బాంబులను ప్రయోగించుచునే యున్నవి. వార్సానగరంమీద అనేక పర్యాయములు బాంబులను వేసినవి. జర్మను సేనలమీద కూడ పోలండువిమానములు బాంబులను వేసెను. ఆకాశంలో జరిగిన విమానయుద్ధములో 15 జర్మనువిమానములు నేడు క్రిందకు పడగొట్టబడెను. నిన్న 20 జర్మనువిమానములు పడగొట్టబడెను. పోలండువారిని 6 విమానములు నష్టమయ్యెను. లోజుజిల్లాలోను, పిమోర్కో జిల్లాలోను, టోమాస్జోజిల్లాలోను, మాజోవిక్కే జిల్లాలోను పోరాటం తీవ్రంగా సాగుచున్నది. టార్నోపు పడమరగాను, టోరన్-సీర్పిలోనుక్రైనుమీదను జర్మనులు ఎక్కువగా ముందుకు సాగినేదు.

వార్సాకు 42 మైళ్లదూరంలో ఉన్నటోనుక్రైపున పోరాటము జరుగుచునే యున్నది. వార్సాకు 58 మైళ్లదూరములోనున్న మోకోవో వద్ద కూడ పోరాటం సాగుచునేయున్నది.

నైరృతిదిశనుండి వచ్చుచున్న ప్రబలమైన జర్మనుసేనలను పోలండు పటాలములు ఎదిరించుచున్నవి.

కారిడర్ (ఖండ్రిక) జర్మనులచే ఆక్రమింపబడెను

జర్మనీ - డాంజిగ్గు - తూర్పుప్రష్యా ఏకఖండముగా కలిసినవి

బర్లిను, సెప్టెంబరు 6:—
జర్మనుపటాలముల సేనాధిపతియగు జనరల్ వాన్ బ్రాకిచ్‌గారు జర్మనుసైన్యమున కిట్లు ప్రకటన చేసిరి.

క్రాకో, బ్రాంబర్గు, గ్రాడెంజు యివి మనకు వశమైనవి. జర్మనీదేశమునకున్ను, జర్మనీకి చెందినట్టి తూర్పుప్రష్యాకున్ను, మధ్యనున్న ఖండ్రికయున్ను డాంజిగ్గు నగరమున్ను ఏకఖండముగా యిప్పుడు జర్మనీవశమై కలిసియున్నవి.

జర్మనుల యుద్ధపద్ధతి

పార్లమెంటులో బట్లరుగారి ప్రకటన

లండను, సెప్టెంబరు 6:—
నేడు కామన్సుసభలో ఆర్. ఏ. బట్లరుగారిట్లు ప్రకటించిరి:—
పోలండులో జర్మను విమానములు యుద్ధతంత్రమునకు ఆటంకపుపట్టులైన ప్రదేశములమీదనే బాంబులను వేయుచున్నవి. కాని, విచక్షణ లేకుండా ప్రతిప్రదేశమీద బాంబులను వేయుట లేదు. కాని, యుద్ధప్రసక్తిలేని సామాన్యపౌరులు కూడా చాలమంది సందర్భవశాత్తుగా మరణించుచున్నారు. జర్మనులు విషవాయువులను ప్రయోగించుచున్నట్లుగా అధికార ప్రమాణమైనవార్తలు రాలేదు. ప్రస్తుత యుద్ధపరిస్థితులనుగూర్చి రేపు కామన్సుసభలో చేంబర్లేనుగారు ప్రకటనచేసెదరు.

పోలండు ముఖ్యపట్టణం మార్పు

వార్సానుండి లూబ్లీనుకు మార్చబడెను

స్టాక్‌హోము, సెప్టెంబరు 6:—
పోలండు ప్రభుత్వ కార్యాలయము లన్నియు వార్సానుండి లూబ్లీనుపట్టణమునకు మార్చబడుట వల్ల వార్సాలోనున్న స్వీడెనుప్రభుత్వరాయబారి లూబ్లీనుకు పంపబడెను.

పోలాండుకు ఋణము

85 లక్షల పౌనులను ఫ్రాన్సున్ను ఇంగ్లాండున్ను యిచ్చును

లండను, సెప్టెంబరు 6:—
బ్రిటిష్‌ప్రభుత్వ ప్రచురణశాఖ యిట్లు ప్రకటించెను.
జర్మనీతో యుద్ధమునకు దిగుటవల్లను, 1936 సం॥పు లండను నాకాదళ ఒడంబడిక ననుసరించియున్ను, 1937 సం॥పు ప్రష్యా ఒడంబడిక ననుసరించియున్ను, 1938 సం॥పు పోలెండు ఒడంబడిక ననుసరించియున్ను, బ్రిటిష్‌ప్రభుత్వానికి గల బాధ్యతలన్నియును కొలనిర్ణయం లేకుండా కొంతకాలంవరకు అనులో ఉండజాలవని ఆయా విదేశప్రభుత్వాలకు తెలియజేయడమైనది.

బ్రిటిష్ ప్రభుత్వమున్ను, ఫ్రెంచి ప్రభుత్వమున్ను ఇటీవల పోలెండుప్రభుత్వానికి కొంత ఋణమును యిచ్చియుండెను. అదిగాక బ్రిటిష్ ప్రభుత్వమున్ను, ఫ్రెంచి ప్రభుత్వమున్ను 85 లక్షల పౌనుల ద్రవ్యమును నగదుగా పోలాండు ప్రభుత్వానికి అప్పు యిచ్చుటకు ఏర్పాటు చేయుచున్నవి. అందుకొరకైన ఋణపత్రముల మీద నేడు సంతకములు చేయబడుచున్నవని బ్రిటిష్ ఖజానాశాఖవారు ప్రకటించుచున్నారు.

ఫ్రాన్సు-జర్మనీసరిహద్దులపోరాటం

అభేద్యమైన దుర్గమశ్రేణిని భేదించుటకు ఉభయసేనల ఫిరంగి యుద్ధము

పోలాండుకు ఫ్రాన్సును, ఇంగ్లండును 85 లక్షలపౌనులు అప్పుయిచ్చుట

క్రాకోనగరమును యుద్ధంచెయ్యకుండా జర్మనులు వశపరచుకొన్నారా?

ఇంగ్లాండుకోస్తాపై జర్మను విమానములు

బ్రస్సెల్సు, సెప్టెంబరు 6:—
ఫ్రాన్సుకు జర్మనీకి మధ్య సరిహద్దులలో ఫ్రెంచివారొక అభేద్యమైన దుర్గమశ్రేణిని నిర్మించుకొనియున్నారు. దీనిపేరు మాగినాటులైను అనబడును. జర్మనీవారు కూడ ఆ సరిహద్దులవద్ద నొక అభేద్యమైన దుర్గమశ్రేణిని నిర్మించుకొనియున్నారు. దీనిపేరు సీస్ఫ్రీడులైను అనబడును. ఈమాగినాటులైనువద్దను సీస్ఫ్రీడు లైనువద్దను ఉభయరాజ్యాల సేనలును ఫిరంగులను బారుచేసి అతి దారుణముగా ప్రేల్చుచున్నవి. గత రాత్రియంతయును మోసెల్లివద్ద ఫిరంగుల యుద్ధం అతితీవ్రంగా జరుగుచున్నది. అని లక్సెంబర్గులోను బాస్లేలో ఉన్న వార్తాపత్రికాప్రతినిధులు తెలియజేసిరి.

ఫ్రెంచి సైన్యముల గమనము

ప్యారిస్, సెప్టెంబరు 6:—
ఫ్రెంచి ప్రభుత్వ మిట్లు ప్రకటించెను:—
ఫ్రెంచి సేనలు జర్మనీ సరిహద్దులవద్దకు ఆయా రణరంగస్థలావసరములను బట్టి తగినంతబలంతో ముందుకు నడచుచున్నవి. మెట్టమీద నడచుచున్న పటాలములును అనుసరించుచు ఆకాశంలో విమానదళములు నడచుచున్నవి. ఎక్కడెక్కడ పటాలములు మకాము చేయవలెనో అక్కడ అవి మకాము చేయుచున్నవి. పటాలములు ధైర్యస్థయిర్యములతో నడచుచున్నవి. మంచి క్రమశిక్షణలో నున్నవి.

గతసాయంకాలం గతరాత్రి కొన్నిపటాలములు ముందుకు సాగినవి.

బ్రిటిష్‌ఫిరంగులు బ్రిటిషువిమానములపై కాల్పుట

లండను, సెప్టెంబరు 6:—
తటస్థరాజ్యమగు డెన్మార్కులోని ఎజ్జెర్గు మీదుగా పోవుచు బ్రిటిషువిమానము లచట బాంబులువేసెను. డెన్మార్కు పౌరులు కొందరు అందువల్ల మరణించిరి. కొందరు గాయపడిరి. బ్రిటిషువిమాన మొకటి జర్మనుయుద్ధనావలమీద బాంబులనువేసి ఇంగ్లండుకు మరలివచ్చుచుండినప్పుడు విమానములోని బరువును తగ్గించుకొనవలసిన అవసరంకలిగి క్రింద నున్నది సముద్రప్రదేశమే అనుకొని కొన్నిబాంబులను క్రిందకు జారవిడుచుటవల్ల ప్రమాదవశమున అవి డెన్మార్కు తీరముమీద పడినవి. బ్రిటిషు విమానంమూలంగా ఈప్రమాదం జరిగినందుకు క్షమింపవలసినదిగా డెన్మార్కు ప్రభుత్వానికి అచటనున్న బ్రిటిషు రాయబారిద్వారా బ్రిటిషు ప్రభుత్వం తన పరితాపమును తెలియజేసెను.

నేటిఉదయము జర్మను విమానములు కొన్ని ఇంగ్లండు కోస్తామీద ఎగిరెను. నాటిని బ్రిటిషు విమానములు వెంటాడితరిమి తిరిగి వచ్చుచుండెను. తిరిగి వచ్చుచున్న విమానములు శత్రువిమానములే అనుకొని బ్రిటిషుసైనికులు ఆ బ్రిటిషు విమానములపై ఫిరంగులను కాల్చెను.

దక్షిణాఫ్రికాకు జర్మనీతో శత్రుత్వము

వాషింగటను, సెప్టెంబరు 6:—
బ్రిటిష్ దక్షిణాఫ్రికా ప్రభుత్వము జర్మనీతో శత్రుత్వమును వహించియున్నదని అమెరికాలో నున్న దక్షిణాఫ్రికా ప్రభుత్వరాయబారి తెలియజేసెను.

లండను, సెప్టెంబరు 7:—
దక్షిణాఫ్రికా ప్రభుత్వం జర్మనీతో శత్రుత్వం వహించియున్నదనియు, ఉభయరాజ్యాల రాయబారులును ఉభయ రాజ్యాలనుండియు పంపివేయ బడుదురని బ్రిటిషుప్రభుత్వి ప్రచురణ శాఖాధికారి ప్రకటించెను.

దక్షిణాఫ్రికా క్రొత్తమంత్రివర్గం

కేపుటవున్, సెప్టెంబరు 6:—
బ్రిటిష్ దక్షిణాఫ్రికా క్రొత్తమంత్రివర్గంలో జనరలు స్మట్సుగారు ప్రధానిగా ఏర్పడిరి. విదేశాంగ వ్యవహారాలు సైనికశాఖ వీరిచేతిలో నుండును. ఖజానాశాఖకు విద్యాశాఖకు డా॥ జే. హెచ్. హాఫ్‌మీరుగారు మంత్రిగా ఏర్పడిరి.

రాజుగారి సోదరునకు సైనికోద్యోగం

లండను, సెప్టెంబరు 6:—
జార్జిచక్రవర్తిగారి తమ్ముడగు గ్లస్టరుప్రభువు రణరంగపటాలములకును, ప్రభుత్వానికి మధ్య వ్యవహార నిర్వాహకులుగా నియమింపబడిరి. ఇరువురలో రిగ్యూలరు సైన్యము టెర్రిటోరియలు సైన్యం, అనుబంధసైన్యం, మిలీషియా అను పేర్లు రకములుగా విభజింపబడియుండెను. అవి యన్నియును చేరి ఒక్కటే బ్రిటిష్‌పటాలంగా నిర్ణయింపబడినది. ఖండాంతరాలలోని పోరాటములకు పోవుటకు ఒప్పుకొనియుండని కొందరు సైనికోద్యోగులుమాత్రం మినహాయింపబడిరి. బ్రిటిష్ మెట్టసైన్యమున కంతకును లెఫ్టినెంటు జనరలు, బ్రౌనురిగ్గుగారు అజ్జూటంటు జనరలుగా నియమింపబడిరి. మేజరుజనరలు సర్ జాన్ బ్రౌనుగారు డిప్యూటీ అజ్జూటెంటు జనరలుగా నియమింపబడిరి.

ఫ్రాన్సులో ఫాక్టరీలు వారానికి 65 గం॥ పనిచేయును

ప్యారిసు, సెప్టెంబరు 6:—
ఫ్రాన్సులోని ఫ్యాక్టరీలు వారానికి 65 గంటల చొ॥ పనిచేయవలెనని ఫ్రెంచిప్రభుత్వం శాసనంప్రకటించెను. కొన్ని మందుగుండు ఫ్యాక్టరీలు వారానికి 72 గంటలుకూడా పని చేయవలెనని నిర్ణయింపబడెను. రోజు 1 కి 11 గంటలకంటె ఎక్కువపనిచేయరాదు. స్త్రీలు పిల్లలు రోజు 1 కి 10 గంటలకంటె ఎక్కువగా గాని వారానికి 60 గంటలకంటె ఎక్కువగా గాని పనిచేయరాదు.

రష్యా ఇటలీ స్పెయిను జపాను తాటస్థ్యము

పార్లమెంటులో ప్రశ్నోత్తరములు

లండను, సెప్టెంబరు 6:—
నేడు కామన్సుసభలో అడిగిన ప్రశ్నకు బ్రిటిష్‌ప్రధాని చేంబర్లేనుగారిని ప్రశ్నింపగా బట్లరుగారిట్లు ప్రత్యుత్తర మొసంగిరి:— రష్యా, ఇటలీ, స్పెయిను, జపాను ప్రభుత్వములు తటస్థంగా ఉంటున్నామని అధికారరీత్యా మాకు లేఖలను అందజేయలేదు. కాని ఇటలీ యీ యుద్ధంలో పాల్గొనదనుకొని 1-9-39 తేదీనిస్తే ఇటలీ ప్రభుత్వం రోమునగరంలో ప్రకటించెను.

4-9-39 తేదీని స్పెయినుప్రభుత్వం తటస్థంగా ఉండదలంచినట్లుగా ప్రభుత్వప్రకటన చేసినదని స్పెయిను ప్రభుత్వం బ్రిటిష్ విదేశాంగమంత్రి యగు హాలిఫాక్సుప్రభువుకు తెలియజేసినది.

జపానుప్రభుత్వం ఏవిధమైనజోక్యం యీ యుద్ధంలో కలుగజేసికొన దలంచుట లేదని తన వైఖరిని నిర్వచించినది.

(రూటరు)

వార్సా ఖాళీ చేయబడుట

ప్రభుత్వం మార్పు పూర్తియైనది

పారిసు, సెప్టెంబరు 7:—
వార్సా నుండిపచ్చిన పోలిషు జనరలు స్టాఫ్ ప్రకటన యందు యిట్లు గలదు:— వార్సా నుండి కేంద్ర ప్రభుత్వము, గాయపడిన సిపాయిలు, పోలిషు ప్రభుత్వ వార్తా కార్యాలయము పూర్తిగ మార్చబడినవి."

రాత్రి యుద్ధం

యుద్ధ కార్యాలయము ప్రకటన యిట్లు గలదు:- మంగళవారం రాత్రి కొన్నిచోట్ల కొద్దిగా సైన్యం చాడిసెడలుట జరిగెను."

బ్రిటిషు యుద్ధనౌకలు జర్మను సబుమెరైనులను కొట్టుట

లండన్, సెప్టెంబరు 7:—
బ్రిటిషు యుద్ధనౌకలు అనేకచోట్ల జర్మను జలాంతర్గాములనుకొట్టినవని ప్రచురణశాఖమంత్రి గారు ప్రకటించిరి.

ఆస్ట్రేలియా ఉన్ని

కాంబరా, సెప్టెం 7:—
యుద్ధమున్నంతకాలము ఆస్ట్రేలియా నుండి ఎగుమతియగు ఉన్ని అంతయు ఇంగ్లండు కొనుటకు అంగీకరించెను.

సయాం తాటస్థ్యము

సింలా, సెప్టెంబరు 7:—
యూరోపియను యుద్ధమునందు సయాం తటస్థంగా నుండునని ప్రకటించెను.

మాల్టా రాజభక్తి

మాల్టా, సెప్టెంబరు 7:—
మాల్టాప్రభుత్వవర్గము ప్రత్యేకసభచేసి బ్రిటిషు ప్రభుత్వమునకు తోడ్పడవలెనని, రాజభక్తి ప్రకటించుచు ఏకగ్రీవముగ తీర్మానించెను.

సిరియా ఫ్రాంసుకిసహాయం

డామిస్కసు, సెప్టెంబరు 7:—
సిరియా ఫ్రాంసునకు సహాయము చేయుటకు నిశ్చయించినట్లు తెల్పుచు సిరియా ప్రభుత్వము హైకమీషనరుకి తంతివార్త పంపెను. జర్మనీ యొక్క దారుణనిరాసమునకు సిరియా ప్రజలు కినియుచున్నారని ఆ సందేశమునందు తెలుపబడెను.

(రూటరు)

జాతీయసంరక్షణ బిల్లు

ఆస్ట్రేలియాలో ప్రవేశపెట్టబడుట

(రూటరు)

కాన్బెర్రా, సెప్టెంబరు 7:—
ఇటీవల బ్రిటిషు పార్లమెంటులో దాని వలెనే జరూరు అధికారాలనిచ్చుచూ, జాతీయ సంరక్షణబిల్లును ప్రతినిధులసభలో పరిశ్రామిక మంత్రి హ్యూస్సుగారు ప్రవేశపెట్టారు. ఈ జరూరు అధికారాలు యుద్ధకాలంలోను, ఆ తర్వాత ఆరుమాసములవరకును ఇవ్వబడును.

శత్రువులతో వ్యాపారం నిషేధిస్తూ మరొక బిల్లు కూడ ప్రవేశపెట్టబడింది.

చైనాదేశమునకు నెహ్రూగారి సందేశము

చంకింగులో దిగినప్పుడు కోలాహలపూరిత స్వాగతము

చంకింగు, (విమానటపా)

కల్కింగునుండి చంకింగు విమానాశ్రయంలో పండిత జవహర్లాలు నెహ్రూగారు దిగినప్పుడు గొప్ప సమూహము వారికి స్వాగతంఇచ్చారు. విమానము కోలాహలపూరిత సంతోష ధ్వానములు చెలరేగుచుండగా దిగినది.

"నేను భారతదేశపు సుహృద్భావమును, అభినందనములను మీకు అందజేయుచున్నాను" అని పండిత జవహర్లాలుగారు మహాసమూహాన్ని సంబోధిస్తూ పలికారు.

"ఉభయప్రజలకును గొప్పభవిష్యత్తు ఉన్నది. చైనాకు, ఇండియాకు గొప్ప ప్రాచీనసభ్యత ఉన్నది. రెండుజాతులకుకూడ చేపటి ప్రపంచంలో గొప్పస్థానం ఉన్నది. స్వాతంత్ర్యప్రియజాతులతో మేము సహకార మొనర్ప సిద్ధులము" అని జవహర్లాలుగారనిరి.

"మీ నాయకత్వమున భారతజాతీయపక్షము న్యాయము, ప్రపంచశాంతి నిలబెట్టుటకు మా యిప్పటిపోరాటంలో, మాకు చూపుమన్న సానుభూతికి మేము కృతజ్ఞులము" అని 193 స్థానికసంఘముల సంతకములు గల స్వాగత ఉత్తరములో నున్నది.

చంకింపత్రికలుకూడా, పండిత నెహ్రూగారికి హృదయపూర్వకస్వాగత మిచ్చాయి. భారతస్వాతంత్ర్యమునకు వారి స్వార్థరహిత పోరాటమును ప్రశంసిస్తూ, యుద్ధంలో భారతప్రజల సానుభూతి, సహాయము జ్ఞప్తికితెచ్చి, చైనా-భారతీయన్నేహితమును తిరిగి దృఢపరుస్తూ, జపాను దౌర్జన్యమునుండి ఆసియాను కాపాడుపనియందు ఉభయప్రజల దీక్షను ప్రకటిస్తూ, సంపాదకీయాలు వ్రాయబడినవి.

తమ గౌరవార్థం ఇవ్వబడిన సన్మానసభలో పండిత నెహ్రూగారిట్లన్నారు:—

అఖిలభారత కాంగ్రెసుఅధ్యక్షుడు రాజేంద్రప్రసాదుగారు, గాంధీమహాత్ముడు, డా॥ రవీంద్రనాథటాగూరు, మరి యితర భారతీయమిత్రులు మీపట్ల తమసగలప్రేమ అభిమానము, మీజయమునుకోరుట మీకు తెల్పుమని నన్నాజ్ఞాపించుట మీకు తెలుసు. భారతదేశపుసద్భావమును స్వయంగా మీనాయకులకు నేనిక్కడున్నకాలంలో తెలుపగోరుచున్నాను."

ఈనాటి తీవ్రపరీక్షలో చైనా మంచిశక్తిని, దౌర్జన్యాన్ని, దాడిని ప్రతిఘటించుటలో ఐకమత్యమును బాగాప్రదర్శించిందని పండితనెహ్రూగారు నొక్కి చెప్పినారు. చైనావారిస్వాతంత్ర్యపోరాటము, ప్రపంచక్షేమానికి కృషి, భారతదేశము గౌరవముగా గమనిస్తున్నారు. ఉభయప్రజలకు సమానమైనవిషయములు ఇన్నిఉన్నాయి గాబట్టి ఉభయులు గొప్పభవిష్యత్తుకు సంసిద్ధమగుట సహజమని నెహ్రూగారనిరి.

(యు. ప్రె)

మాగినాటు, సీజ్ ఫ్రీడ్ లైనులు

ఫ్రాన్సు-జర్మనీ దేశములు ఏర్పరచుకొనినవి దుర్భేద్యమగు సంరక్షణలు

విస్తీర్ణ వైశాల్యాది వివరములు

శత్రుసేనలు ఫ్రాన్సురాజ్యముప్రవేశింపకుండు నట్లు తమ పశ్చిమసరిహద్దులవద్ద ఫ్రాన్సువారు గొప్ప సంరక్షణపు టేర్పాటులు గావించుకొని యున్నారు. ఇదేవిధమున జర్మనివారు తమ తూర్పుసరిహద్దులవద్ద ఇట్టి సంరక్షణపు టేర్పాటులనే గావించుకొనియున్నారు. బ్రిటను ఫ్రాన్సు సేనలకు జర్మనిసేనలకు ఈ ప్రాంతములందే యుద్ధము ప్రారంభమైనది. పోలాండును ఆక్రమించుకొనుటకై సంకల్పించుకొనియున్న జర్మనివారి దృష్టిని మరియొకరంగమునకు ఆకర్షించుటకై బ్రిటను ఫ్రాన్సు సేనలు ప్రాచ్యరంగమున జర్మని సంరక్షణపు టేర్పాటులను విచ్ఛిన్నమొనర్చ ఉద్దేశించియున్నారు. ఈసంరక్షణలకుసంబంధించిన వృత్తివివరములు ఈక్రింద ప్రకటింపబడినవి.

మాగినెటులైను

లక్జెంబర్గునుండి స్విట్జర్లాండువరకు ఫ్రాన్సు పశ్చిమసరిహద్దులబారున దుర్భేద్యమగు సంరక్షణపు టేర్పాటులు గావింపబడియున్నవి. ఈ నిర్మాణమంతయు భూగర్భమునందే నిర్మింపబడినది. 1914 వ సంవత్సరపు యుద్ధమున, జొరబడి శత్రువుల నడిరించుటయే ఉత్తమయుద్ధతంత్రమని పరిగణింపబడెను. ఈ యుద్ధతంత్రమంతలాభకరముకాదనియు సంరక్షణపు టేర్పాటులను గావించుకొనుట అవసరమనియు ఈ ఏర్పాటులు సంరక్షణమునకేగాక ప్రతిఘటనమునకుకూడ ఉపయోగపడవలయుననియు నిపుణులు అభిప్రాయపడిరి. ఈ సూత్రమును ననుసరించి మాగినెటులైను నిర్మింపబడెను.

నిర్మాణపు వివరములు

మాగినెటు లైను నిర్మించుటకు 12½ లక్షల ఘనమీటరుల ప్రమాణము గలభూమి త్రవ్వబడెను. (మీటరు అనగా దాదాపు 39½ ఇంచీలు). ఈ నిర్మాణకార్యము 1929 వ సంవత్సరమున ప్రారంభింపబడి 1936 వ సంవత్సరమున ముగింపబడెను. 15 లక్షల ఘన మీటరుల సిమెంటు కాంక్రీటు ఉపయోగింపబడెను. 50 వేల టన్నుల ఉక్కుకేసులు ఉపయోగింపబడెను. 15 వేల మంది పనివారు 7 సంవత్సరములకాలము పని చేసిరి. 7 లక్షలకోట్ల ఫ్రాంకులు ఈ నిర్మాణమునకై వ్యయమైనది. (ప్రస్తుతపు మారకపురేటు ననుసరించి 1260 ఫ్రాంకుల విలువ నూరురూపాయిలు- అనగా ఈ నిర్మాణమునకై దాదాపు 60 వేల కోట్ల రూపాయలు వ్యయమయ్యెను. ఈ నిర్మాణమంతయు భూగర్భమునందే నిర్మింపబడినది.

సంరక్షణము-ప్రతిఘటనము

శత్రువులను ప్రతిఘటించుటకు అవసరమగు ఏర్పాటులన్నియు గావింపబడినవి. భూగర్భమున విస్తీర్ణము వైశాల్యము గలకోటలు నిర్మింపబడినవి. ఒక్కొక్క కోట బురుజు 120 టన్నుల తూకము గలిగిన విగనున్నవి. ఫిరంగిగుండ్లు ఈబురుజులను ధ్వంసమొనర్చజాలవు. విమానయానములు కోటలోనికి ప్రవేశింపకుండునట్లు తగు ఏర్పాటులు గావింపబడినవి. భూగర్భమునందున్నవారికి చలివల్ల వేడివల్ల ఇబ్బంది కలుగని విధమునః విద్యుచ్ఛక్తి యంత్రములకర్పబడినవి. బురుజులలో పెద్దఫిరంగి లుంచబడినవి. ఉక్కుకవచములు ధరించిన సయిన్యులు ఈ ఫిరంగిలను కాల్చెదరు. కాని వీరికి బురుజు వెలపలనుండు భూప్రదేశ మేమాత్రము కనుపడదు. ఉక్కుకేసుల గదియందుండు సయిన్యాధికారి టెలిస్కోపుతో కోట వెలుపలనున్న ప్రదేశమును పరీక్షించవలె. యేప్రక్కగ ఫిరంగి గుండ్లు కాల్చవలసినది నిర్ణయించి ఉత్తరువులనొసగును. బురుజునందున్న సయికుని యెదుట అమర్చబడిన ఫలకముద్వారా ఈ ఉత్తరువులు సంజ్ఞచేయబడును. ఈవిధమున శత్రువులపై ఫిరంగిగుండ్లు ప్రేల్చబడును.

టెలిఫోనులు

మాగ్నెటులైనన కరతయు టెలిఫోను ఏర్పాటు లున్నవి. రెండు ప్రత్యేకపు విద్యుచ్ఛక్తి తీగలు భూగర్భమున 200 అంగుళముల లోతున కాంక్రీటుపలకారాళ్లమధ్య అమర్చబడినవి. ఒకటైను పెడిపోయినను రెండవదైను పనిచేయు విధమున రెండులైనులు ఏర్పరుపబడినవి. టెలిఫోను ఎక్సుచేంజి భూగర్భమున 2000 అంగుళములలోతున నిర్మింపబడినది.

ఈ విధమున సంరక్షింపబడిన ఫ్రాన్సుసేనలు శత్రుసేనల భయంకరదాడిని ఎదుర్కొనగలవు. అంతేకాక మాగినెటు లైనునుండి ఒకకొనవనుండి మరియొకకొనవరకు శత్రుసేనలపై అగ్నివర్షమును కురిపించవచ్చును. శత్రువుల జాడలను తెలిసికొనుటకై పోస్టులు, శత్రుసేనలశబ్దమును తెలుపు యంత్రములు నూతనవిద్యుచ్ఛక్తియంత్రములతో ఈ మాగినెటులైను నిండియున్నది.

భూగర్భమున కోటలు

మాగినాటులైను కొన్నివరుసలుగ నిర్మింపబడినది. భూగర్భమున, వైశ్యేష్టలప్రక్కన, కొండలమధ్య సంరక్షణపుటేర్పాటుల నిర్మాణము జరిగినది. శత్రువులను ప్రతిఘటించుటకు మరియు అపారమగుశక్తి సంపదగల పెద్దకోటలు భూగర్భమున నిర్మింపబడినవి. ఈ కోటలు కొన్నివైపు పరీక్షగు వలెయున్నవి. విద్యుచ్ఛక్తి ఏర్పాటులు గలిగి యున్నవి. విద్యుచ్ఛక్తి ఉపయోగించి అన్నిపనులు చేసికొనవచ్చును. విషవాయువు ప్రవేశింపనివిధమున తగు కట్టడిట్టములు గావింపబడినవి. ఈప్రాంత్యభుజపుట్టల ముళ్లతీగ కంచెలు విమానములపైకాల్చు రుపాకీలు ఏర్పరుపబడినవి. అన్నివిధముల ఫ్రాన్సువారు నిర్మించుకొనిన మాగినాటులైనువలెనే ఈ లైను కూడ దుర్భేద్యమైనది.

జర్మనివుద్దేశము

ఈ సంరక్షణపుటేర్పాటులను గావించుకొనుట విషయమున జర్మని ఉద్దేశమునరించి నిపుణులు ఈ క్రింది అభిప్రాయము తెలుపుచున్నారు:— పూర్వరాజ్యములపై జర్మనిసేనలు దాడిజరిపినచో జర్మని పశ్చిమసరిహద్దులవద్ద శత్రుభయము లేకుండవలయునను ఉద్దేశముతో హిట్లరు ఈ ఏర్పాటులు గావించుకొనెను.

శత్రుసేనలు పశ్చిమసరిహద్దుల నెదరించినను ప్రాచ్యరంగములందున్న సేనలను పశ్చిమరంగమునకు పంపకయే అల్పసంఖ్యాకులగు సైనికులతో జర్మనివారు ఈ సంరక్షణపుటేర్పాటుల సహాయముతో పశ్చిమసరిహద్దులను సంరక్షించుకొనుచు ప్రాచ్యరంగమున తమకార్యమును ముగించుకొనవచ్చును.

ప్రస్తుత యుద్ధమందు స్త్రీల కర్తవ్యము

బొంబాయి సెప్టెంబరు 7:—

ప్రస్తుత యుద్ధమందు స్త్రీల కర్తవ్యమనే విషయం గూర్చి బొంబాయి లేడీలెయోగుండి లేడీ లక్ష్మీగారు నేటి సాయంత్రము 6-30 కి గంటలకు ఉపన్యసింతురు. (అ. ప్రె.)

స్థానికవార్తలు

హిందూస్థాన్ బాలభటుల సంఘము

మదరాసు, సెప్టెంబరు 6:—

పై సంఘముయొక్క స్కౌటుఆఫీసర్లకు శిక్షణమొసగుటకుగాను సెప్టెంబరు, అక్టోబరు నెలలందు కొయంబత్తూరు జిల్లా పొల్లాచిలోను, కాలికుడి, మధుర, కాసర్గోడులందును శిక్షణ మకాములు జరుపబడును.

డి. సి. ఎన్. మ్యూర్ గారు ఛార్జి తీసుకొనుట

చెన్నపురి, సెప్టెంబరు 7:—

మద్రాసు ప్రావిన్షియల్ ప్రెస్ అడ్వైజరుగ నియమింపబడిన డి. సి. ఎన్. మ్యూర్ ఐ. సి. ఎస్. గారు నేటి ఉదయం ఛార్జిని తీసుకొనిరి.

మదరాసు కేంద్ర పారిశ్రామిక వస్తుప్రదర్శనశాల

మదరాసు, సెప్టెంబరు 7:—

సర్ సియస్. రాధాకృష్ణన్ గారు నిన్న సాయంకాలము 5 గం॥ మదరాసు కేంద్ర వస్తుప్రదర్శనశాలను దర్శించి సంస్థ నిర్వహణమునట్లు సంతృప్తిని వెలిబుచ్చుచూ మ్యూజియమునకు వచ్చే ప్రేక్షకులసంఖ్య ఎక్కువ కాగలుననిఆశించిరి.

హిందూమత ధర్మాదాయముల బోర్డు కమిషనరు పర్యటనము

మదరాసు, సెప్టెంబరు 7:—

పై బోర్డు కమిషనరు శ్రీ టి. జి. శృంగారవేలుపిళ్లగారు యీ నెల 10 వ తేదీని రాత్రి చెన్నపురి నుండి బయలుదేరి, 11, 12 వ తేదీలందు రాజమండ్రి 13, 14 వ తేదీ లందు బెజవాడ 15 వ తేదీ మచిలీపట్నములకు వెళ్లి సెప్టెంబరు 16 తేదీని చెన్నపురి చేరెదరు.

విమానదాడి రక్షణసంఘము

చెన్నపురి, సెప్టెంబరు 6:—

విమానదాడి రక్షణసంఘమువారు చేసిన సూచనల ప్రభుత్వము ఆలోచించుచున్నారు. పోలీసుగారే ఈ విషయమును చూచుచుందురు. నగరములో మెరినాయొద్దనను, తదితరచోట్లను జలిగింపబడు దీపములసంఖ్య తగ్గింపబడవచ్చును

యుద్ధ అవసరసంఘము

యుద్ధ అవసరములకొరకు కొనుటకు ఒక సంఘము నియమింపబడును. ప్రభుత్వ ప్రభావకార్యదర్శి హాడ్ గారు దీనికి అధ్యక్షులుగ నుందురు.

ఉద్యోగ నియామకములు

సబార్డినేటు జడ్జి అను మహమ్మదు జహీ మద్దీన్ సాహెబ్ బహదూర్ గారు సుంటూరు జిల్లా సెహన్సజ్జిగ నియమింపబడిరి. పి. రామన్ మీనన్ గారికి సెలవు ఇవ్వబడినది

టి. జె. హాల్లీగారు సెలవునుండి రాగానే వెటర్నరీ సర్వీస్ డైరెక్టరుగ నియమింపబడిరి.

ఆర్. వి. పన్నీకర్ గారు, మద్రాసు వెటర్నరీ కాలేజీలో మెకానిక్ లెక్చరర్ గా నియమింపబడిరి.

రావుసాహెబ్ యం. అనంతనారాయణరావు గారు వెటర్నరీ కాలేజికి ప్రిన్సిపాలుగా పెర్సనల్ అసిస్టెంటుగ నియమింపబడిరి.

హెచ్. ఎస్. సెల్వ అయ్యంగారు వెటర్నరీ కాలేజీలో అనాటమీ లెక్చరర్ గా నియమింపబడిరి.

ప్రావిన్షియల్ ప్రెస్ అడ్వైజర్

మ్యూర్ ఐ. సి. యస్. గారు నియమింపబడుట

చెన్నపురి, సెప్టెంబరు 6:—

మదరాసు ప్రభుత్వపు ప్రావిన్షియల్ అడ్వైజరుగ మ్యూర్ ఐ. సి. యస్. గారు నియమింపబడిరి. రేపు వుదయము సంటూరు నుండి వచ్చి చార్జి తీసుకొందురు.

ప్లాట్ గారు నగరములో ప్రెసు అడ్వైజరుగనూ పై అధికారి క్రింద పనిచేయుదురు.

హిందూ మహాసభ వర్కింగు కమిటీ సమావేశం

డా॥ పి. వరదరాజులునాయుడుగారికి ఆహ్వానము

మదరాసు, సెప్టెంబరు 7:—

సెప్టెంబరు 10 వ తేదీని బొంబాయిలో యుద్ధ పరిస్థితి గూర్చి ఆలోచించుటకై జరుపబడు హిందూ మహాసభ వర్కింగు కమిటీ సమావేశమున హాజరు కావలెనని కోరుచూ, అఖిల భారత హిందూ మహాసభాధ్యక్షులగు డా॥ వి. డి. సవర్కరుగారు, డా॥ పి. వరదరాజులు నాయుడుగారికి అవసరమగు ఆహ్వాన మందజేసిరి. డా॥ వరదరాజులునాయుడుగారు వర్కింగుకమిటీ సభ్యులుకారు, అయినను వారి సలహా పొందుటకు ఆహ్వానింపబడియున్నారు.

పండిత నెహ్రూగారు

వరదలచే రంగూను చేరలేదు

రంగూను, సెప్టెంబరు 7:—

పండిత జవహర్‌లాలు నెహ్రూగారు నేడు దయం 7-40 గంటలకు రావలసినవారు. కాని వరదల నిరోధము వలన ప్యుంటాజాయం దుండిపోయిరి. అది రంగూనికి 87 మైళ్లదూరము గలదు. మాండలే నుండివచ్చి రాత్రి 2 గంటలకు ప్యూంట్జ విడువవలసిన మెయిలు రైలు వరద త్రగ్గేవరకు ప్యూంట్జా విడువదు. కాని పండిత నెహ్రూగారు శనివారం వరకు రంగూనులో నుండి ఆనాదు కె. ఎల్. ఎం. విమానమునందు బయలుదేరవున్నారు. కావున, యీ ఆలస్యము వారి కార్యక్రమమునకు అడ్డు తగలదు.

రంగూను స్టేషనువద్ద చాలమంది జనము వారికై ఎదురు చూచుచుండిరి. (అ. ప్రె.)

నెహ్రూగారు రంగూను చేరుట

రంగూను, సెప్టెంబరు 7:—

పండిత జవహర్లాలు నెహ్రూగారు ఇవాళ మధ్యాహ్నం 1-20 ఘంటలకు ఇక్కడికి చేరారు. (అ. ప్రె)

మద్రాసునగరములో దీపములు తగ్గించుట

కార్పొరేషనువారి ప్రకటన

మదరాసు, సెప్టెంబరు 7:—

మద్రాసు కార్పొరేషనువారు యుద్ధము వచ్చినందువలన మెరినా, సముద్రము ఒడ్డున దీపములు సముద్రతీరపు దగ్గర ఉండే దీపములు పూర్తిగా పర్మనెంటుగా తగ్గింపబడునని ప్రకటించుచున్నారు.

ధరలు పెరుగుట

తగ్గించుటనుగూర్చి మద్రాసుప్రభుత్వపు ప్రయత్నం

చెన్నపురి, సెప్టెంబరు 7 —

యుద్ధమును పురస్కరించుకొని వస్తుకులధరలు హెచ్చించినందున, వారిని అరికట్టుటకు ఎట్టి చర్యకు గడంగవలెనో తెలుపవలసినదిగ కేంద్ర ప్రభుత్వమువారితో మద్రాసు ప్రభుత్వమువారు ఉత్తర ప్రత్యుత్తరములు సలుపుచున్నారు. ఆహారపదార్థముల ధరలు హెచ్చించి అపరిమిత లాభముల తీసుకొనువారిపై చర్యగైకొనబడునని ఒక ప్రకటన ప్రభుత్వము గావించిరి. ఎట్టిచర్య, ఏ విధముగ గైకొనబడునో కేంద్రప్రభుత్వమునుండి సమాధానము వచ్చుటతోడనే ప్రకటింపబడును.

* * *

వస్తువులధరలు పెరుగుట

ప్రభుత్వయోచన

చెన్నపురి, సెప్టెంబరు 6:—

యుద్ధమువచ్చినతరువాత వస్తువులధరలు అకస్మాత్తుగా పెరుగుటచే, దానిని తగ్గించుటకు ఉత్తర్వు ఇచ్చునిమయమున ప్రభుత్వము ఆలోచించుచున్నారు. వ్యవసాయాభివృద్ధిమంత్రిగారు రాగానే ఒకప్రకటన చేయబడునని తెలియుచున్నది.

* * *

ధరల కంట్రోలు

ఆర్డినెన్సులో మార్పులు చేయబడియుండుట

సిమ్లా, సెప్టెంబరు 7:—

ధరల కంట్రోలు గురించి బొంబాయి, బెంగాలు ప్రభుత్వములు తీసుకొన్న చర్యలగురించి కమిటీవారు, ఎట్టి పరిస్థితిలో వ్యవహరించడానికి కష్టపడి ఇబ్బడిగా సంరక్షణ ఆర్డినెన్సు యేర్పాటుచేసినదని తెలుపబడుచున్నది.

ఆర్డినెన్సుక్రింద చేయబడినబిందువులలో 81 వ రూలు ప్రకారము యే వస్తువులు యేధరప్రకారం అమ్మవలెనో ఉత్తరువుద్వారా నిర్ణయించడానికి కేంద్ర ప్రభుత్వానికి అధికారం ఉన్నది. ఈ ఏర్పాట్లను అతిక్రమిస్తే, 3 సం॥ ఖైదు, జుర్మానా లేక విధింపవచ్చును. (యు. ప్రె.)

నేటి ప్రత్యేకత

బొంబాయి, సెప్టెంబరు 7:—

బొంబాయి స్టాక్ మార్కెటులో నేటి ముఖ్యాంశములు 2 45 గంటకు ప్రత్యేక లీకింపబడినవి:—

బ్రోచ్ బాలై-ఆగస్టు (1939)			
,,	ఏప్రిల్-మే 1940	192 0 0	
ఉచ్చూ	డిసెం-జనవరి 1940	175 8.0	
కాంగాలు	డిసెం-జనవరి 1940	145 8.0	

4 చీనా ఖైదీలు

జపానుకి ఒప్పగించబడుట

టోక్యోను, సెప్టెంబరు 7:—

ఇంగ్లాండు జపానుల వివాదములకు కారణమయిన నల్గురు చీనాఖైదీలు జపానువారి జిల్లా కోర్టు ఉద్యోగులకు ఒప్పగించబడిరి. (రూటరు)

డా॥ రాజేంద్ర ప్రసాదు గారు

వార్ధాప్రయాణం మానుట

పాట్నా, సెప్టెంబరు 7:—

రాష్ట్రపతి రాజేంద్రప్రసాదుగారి ఆరోగ్యం కొంచెంబాగున్నా, డాక్టరుగారిసలహా ననుసరించి, వారు తమవార్ధాప్రయాణం మానుకొన్నారని రాంగరునుంచి వార్త వచ్చినది.

రేపు వార్ధాలో ప్రారంభంకానున్న వర్కింగు కమిటీ అవసరసభ యొక్క చర్చయెలా నడపాలనో తెలుసుకొనుటకు రాష్ట్రపతి గారి సలహా దీసుకొనుటకు మహాదేవదేశాయిగారు ఇవాళ రాంగరుకు వచ్చుచున్నారు. కమిటీవారు విచారించవలసిన ప్రశ్నలగురించి రాజేంద్రబాబుగారి అభిప్రాయంగూడా వారు కనుగొంటారు. (యు. ప్రె.)

వాజిర్ స్థానమున కొట్లాటతగ్గుట

సిమ్లా, సెప్టెంబరు 7:—

కొలదిరోజులుగా ఉత్తరదక్షిణ వాజిర్ స్థానమున సరిహద్దుజాతులతో సంఘర్షణము లేకున్నది. రోడును రక్షించుటకు ఉండేసైనికులు వారి మకాములపై ముట్టడి చాలావరకు తగ్గెను.

ఖారేప్రదేశమును రెండు వారములక్రితము వదలిపోయిన ఇఖీ ఫకీరు డ్యురాండులైనవద్దనుండే టోచీపాయ ముఖముదగ్గర గల దత్తాకేల్ కు సుమారు 20 మైళ్ల దూరమునుండు గోర్వాకత్ అను స్థలమున నున్నాడని నమ్మబడుచున్నది.

బన్ను సమీపమున సురాని ప్రదేశమునున్న చాలామంది ప్రజలు ఇటీవల సరిహద్దులను దాటి విరోధులను కొండజాతులకు ఆహార పదార్థములను సప్లయి జేయ వెళ్లినట్లు జెలియుచున్నది. దీనివలన బనోచి గ్రామస్థులు శత్రుజాతులకే సహాయ్యపడ నెంచియున్నారను భావము స్థిరపడుచున్నది. (అ. ప్రె.)

ఒకసవరణ

రంగూను, సెప్టెంబరు 6:—

ఇండియా ప్రభుత్వ ఏజెంటు ఆర్. హెచ్. హచ్చిన్సన్ గారితో సంభాషణ జరిపి మేము నిన్న పంపిన వార్తలో, ఆఖరు వాక్యము ఈ క్రిందివిధంగా ఉండకలేదు.

"ఇప్పటికు భారతీయుల, బర్మవల మనస్సంతా యుద్ధవిమానమున్నదనిన్నీ, ముఖ్యంగా భారతీయులు, అందరికి గలిగిన ప్రమాదాన్ని ఎదుర్కొనుటకు బర్మాలోని తమ సోదరులకు సహాయం జేయడానికి తమ శక్తులు వినియోగించగలరని హచ్చిన్సన్ భావించిరి. విపరీత లాభాలు పొందుటకుండ నుండుట వారు చేయగల సహాయంలో ఒకటి." (అ. ప్రె)

కోయంబత్తూరుమిల్లుసంఘము

చెన్నపురి, సెప్టెంబరు 6:—

కోయంబత్తూరు మిల్లుమజదూరుల సంఘము వారు పరిశ్రమలశాఖామంత్రికి తంతినిచ్చుమనూలుధర పెరిగినందున కార్మికులకు పూర్తి కాలపుపని ఏర్పాటుచేయగలమనియు, ఉత్పత్తిలో తగ్గింపు ఉండదనియూ తెలిపిరి. అదివరకు వారు మంత్రిగారివద్దకు రాయబారము వచ్చియుండిరి.

వాజిర్ స్థానమున కొట్లాటతగ్గుట

సిమ్లా, సెప్టెంబరు 7:—

కొలదిరోజులుగా ఉత్తరదక్షిణ వాజిర్ స్థానమున సరిహద్దుజాతులతో సంఘర్షణము లేకున్నది. రోడును రక్షించుటకు ఉండేసైనికులు వారి మకాములపై ముట్టడి చాలావరకు తగ్గెను.

ఖారేప్రదేశమును రెండు వారములక్రితము వదలిపోయిన ఇఖీ ఫకీరు డ్యురాండులైనవద్దనుండే టోచీపాయ ముఖముదగ్గర గల దత్తాకేల్ కు సుమారు 20 మైళ్ల దూరమునుండు గోర్వాకత్ అను స్థలమున నున్నాడని నమ్మబడుచున్నది.

బన్ను సమీపమున సురాని ప్రదేశమునున్న చాలామంది ప్రజలు ఇటీవల సరిహద్దులను దాటి విరోధులను కొండజాతులకు ఆహార పదార్థములను సప్లయి జేయ వెళ్లినట్లు జెలియుచున్నది. దీనివలన బనోచి గ్రామస్థులు శత్రుజాతులకే సహాయ్యపడ నెంచియున్నారను భావము స్థిరపడుచున్నది. (అ. ప్రె.)

ఒకసవరణ

రంగూను, సెప్టెంబరు 6:—

ఇండియా ప్రభుత్వ ఏజెంటు ఆర్. హెచ్. హచ్చిన్సన్ గారితో సంభాషణ జరిపి మేము నిన్న పంపిన వార్తలో, ఆఖరు వాక్యము ఈ క్రిందివిధంగా ఉండకలేదు.

"ఇప్పటికు భారతీయుల, బర్మవల మనస్సంతా యుద్ధవిమానమున్నదనిన్నీ, ముఖ్యంగా భారతీయులు, అందరికి గలిగిన ప్రమాదాన్ని ఎదుర్కొనుటకు బర్మాలోని తమ సోదరులకు సహాయం జేయడానికి తమ శక్తులు వినియోగించగలరని హచ్చిన్సన్ భావించిరి. విపరీత లాభాలు పొందుటకుండ నుండుట వారు చేయగల సహాయంలో ఒకటి." (అ. ప్రె)

కోయంబత్తూరుమిల్లుసంఘము

చెన్నపురి, సెప్టెంబరు 6:—

కోయంబత్తూరు మిల్లుమజదూరుల సంఘము వారు పరిశ్రమలశాఖామంత్రికి తంతినిచ్చుమనూలుధర పెరిగినందున కార్మికులకు పూర్తి కాలపుపని ఏర్పాటుచేయగలమనియు, ఉత్పత్తిలో తగ్గింపు ఉండదనియూ తెలిపిరి. అదివరకు వారు మంత్రిగారివద్దకు రాయబారము వచ్చియుండిరి.

భీముని పట్టణ యువజనసంఘము

భీముని పట్నం, సెప్టెంబరు 4:—

భీముని పట్టణము యువజన సంఘ సామాన్య జనసభ నిన్న సాయంకాలము సంఘాలయములో శ్రీ. పి. థిల్లీరావు నాయుడుగారి అధ్యక్షతయందు జరిగెను. అందు ఈ సంఘము యొక్క కూటమి జైలాల నమసరించి సం॥ 1939-41 లకు శ్రీ ల. ఎల్లయ్యనాయుడుగారు కార్యదర్శిగను, పి. ల. మోహనరావుగారు సహ కార్యదర్శిగను, కె. రామమూర్తిగారు కోశాధిపతిగను, శ్రీ వి. తరుణయ్యశెట్టి, పి. దయానందరావుగార్లు కార్యసభ్యులుగను, యున్నకొనబడిరి. మరియు ఈ సంఘముయొక్క 5 వ వార్షికోత్సవమును రాబోవు నెలలో జరుపుటకు నిశ్చయించడమైనది. (జి. వి.)

గణపవరం

చందాదారుల కొక మనవి

మా ఆంధ్ర దైనికపత్రిక, పవిత్ర వారపత్రిక మరి భారతి మాసపత్రికలను పైస్థలమున వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు శ్రీయుత చోంగాటి సత్యనారాయణగారిని 1-9-1939 తేదినుండి మా న్యూస్ ఏజంటుగ నియమించినామని తెలియకోరెదను.

మేనేజరు.

తిరుపతి

(స్వకీయవిలేఖరి)

తిరుపతి, సెప్టెంబరు 6:—

పండిత మదనమోహనమాలవ్యాగారు యీ క్రింది సందేశమును ప్రాచ్యవిజ్ఞానపరిషత్తు డైరెక్టరుకు అందజేసిరి.

తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర ప్రాచ్యవిజ్ఞాన పరిషత్తును స్థాపించినవార్త విన్నందుకు నాకు చాలా సంతోషమైనది. పరిషత్తుకార్యనిర్వాహకాధికారిగా నాముఖ్యస్నేహితుడు రా॥ బ॥ కే. వి. రంగస్వామిఅయ్యంగారు నియమింపబడియున్నారనువార్త తెలియవచ్చినందుకు మరింత సంతోషము కలిగెను. ఈ విద్యాసంస్థకు సంస్కృతవిజ్ఞానము విస్తరింపజేయుటయందు సంపూర్ణవిజయము ప్రసాదించవలెనని నేను దేవుని ప్రార్థించుచున్నాను.

ప్రాచ్యవిజ్ఞాన పరిషత్తుకు చెందు శ్రీ వెంకటేశ్వర సంస్కృత కళాశాల విద్యార్థులు సంయుక్తరాష్ట్ర ప్రభుత్వమువారు జరిపే ప్రాథమిక మధ్యమ పరీక్షలకు హాజరుకావచ్చునని సంయుక్తరాష్ట్రపు ప్రభుత్వ సంస్కృత పరీక్షల రిజిస్ట్రారుని అంగీకారమును పై కళాశాల బడసెను. తిరుపతి సంస్కృత కళాశాల ప్రిన్సిపాలు ఏ. చిన్నస్వామిశాస్త్రిగారికి పండిత సార్వభౌమ అను బిరుదమును కాశీపండిత మహాశయులు యిటీవల నొసగిరి.

కొవ్వూరు

కొవ్వూరు డివిజన్ గ్రామ పునర్నిర్మాణ సంఘము

(స్వకీయవిలేఖరి)

కొవ్వూరు, సెప్టెంబరు 6:—

పై సంఘము నిన్నను డిప్యూటి కలెక్టరాఫీసులో సమావేశమయ్యెను. పాల్ డి. విశ్వాసం (ఆర్. డి. ఓ.) గా రధ్యక్షతవహించిరి. శ్రీయుతులు మంచిరాజు నరసింహకృష్ణరావు. జి. కృష్ణమూర్తి (తణుకు ఎల్. ఎఫ్. ఇంజనీరు), చామర్తి రమణరావు, స్టానిస్ సుందరరాజు పుడమూర్ (తహసిల్దార్), కాట్లూరి లక్ష్మీపతిరావు (అగ్రికల్చరల్ డిమాన్ స్ట్రేటరు) మహమ్మద్ ఘజులుల్లా షెరీఫ్ సాహెబ్ (చింతలపూడి డిప్టితహసిల్దారు) గారలు హాజరైరి. విపులమైన గ్రామ పునర్నిర్మాణ ప్రణాళిక తయారుచేయబడెను. గ్రామములలో పార్కులు వేయించుట, కాలువగట్లపై ఉపయోగకరమైన చెట్లను పాతించుట, పాఠశాలలలో తేనెటీగ పరిశ్రమ నేర్పరచుట మున్నగు విధానములు అంగీకరింపబడెను.

ఉద్యోగి రాక

ఎక్సయిజు అసిస్టెంటుకమిషనరైన శ్రీ. జి. పి. తిరయన్ గారు మొన్న నిటకువచ్చిరి. ఎక్సయిజు సర్కిల్ స్పెక్టరు ఎం. సుందర శివరావుగారు అసిస్టెంటు కమిషనరుగారిని తమ ఆఫీసుకు తీసికొనివెళ్లి చూపిరి. నేటి ఉదయము తిరయన్ గారు కొవ్వూరు విడచి కలకత్తా మెయిలు మీన వెళ్లిరి.

వాతావరణము

నిన్న సాయంకాలమునుండి మిక్కిలి చలిగాలి వీచుచున్నది. చినుకులుకూడ కొంచెము పడుచున్నవి.

కడపటి వార్తలు

శ్రీ సుభాసుబోసు

నెల్లూరుస్టేషనులో స్వాగతము

(స్వకీయవిలేఖరి)

నెల్లూరు, సెప్టెంబరు 7:—

శ్రీ సుభాసుబోసుగారు బెజవాడ యీ ఉదయం ఎక్సుప్రెసులో బోయుండగా నెల్లూరుస్టేషన్లో ఘనముగ స్వాగత మీయబడెను. నెల్లూరు న్యాయవాదులలో అగ్రగణ్యులగు వి. రామస్వామయ్యగారు సుభాసుబోసుగారినిపుష్పమాలాలంకృతులగావించిరి. స్టేషనులో సుభాసుబాబు మాట్లాడుతూ కాంగ్రెసుహరిపురతీర్మానానికిబద్ధులయియుండవలెననియు, సామ్రాజ్యకాంక్షతో చేయు యుద్ధములో భారతదేశం చేరజాలదనియు, గాంధీజీ స్టేటుమెంటు తమ కేమాత్రము సంతృప్తికరంగా లేదనియు, బ్రిటను ఇండియాకు స్వాతంత్ర్యమీయకుండా పోలెండు స్వాతంత్ర్యాన్ని రక్షిస్తున్నానని చెప్పే మాటలు కేవలము బూటకమనియు, యెవరు నాయకులైనను మరొక సంచంభానికి సిద్ధము కావలెననిన్నీ కాంగ్రెసు తీర్మానాన్ని ప్రజలకు తెలియజెప్పవలెననిన్ని ఉద్బోధించిరి. (తంతి)

ఆంధ్రవర్కింగు కమిటీ

నెల్లూరులో సమావేశం

(స్వకీయవిలేఖరి)

నెల్లూరు, సెప్టెంబరు 7:—

నీ డిసెంబరు శ్రీ యస్. సంజీవరెడ్డిగారి అధ్యక్షతన ఆంధ్రరాష్ట్రీయ కాంగ్రెసు కార్యసంఘం సమావేశమైనది. హిందుపురములో కాంగ్రెసుయొక్క నిషేధపు వాక్యాని రద్దుచేయుటకు, బ్రోడ్డుటూరు మ్యునిసిపలు ఛైర్మనుపదవికి కే. సుబ్బయ్యగారిని లైను ఛైర్మనుపదవికి కే. ఆనంతరావుగారిని నియమించుటను తీర్మానించెను. (తంతి)

జవహరలాలు నెహ్రూ చీనాయాత్ర

నెహ్రూగారి మూడవ ప్రకటన

22-8-39వ తేదీన చర్య

లాహోర్, సెప్టెంబరు 4:—

1939 ఆగస్టు 22వ తేదీ వుదయం 6 గంటలు కాగానే మావిమానం పైగాను విమానస్థాన్నుంచి మేఘమండలంలోకి పైకిలేచింది. విమానంమిక్కిలి యెత్తుగా ఎగురుతోవుండడంవల్ల మాకు చలి చాలాఅధికమయింది. క్రిందన చూస్తే యేమీ కనబడలేదు. కొన్నిచోట్ల వానమబ్బులు విమానాలను కమ్మివేశాయి. విమానము నడిపేవాడు చీకటిలోనే నడుపుతూ వుండేవాడు. మధ్యాహ్నము 11గంటలకు విమానము హనాయి చేరింది. సయిగానమండి హనాయిరావడానికి 5 గంటలు పట్టింది. అక్కడ మేము యీవిమానాన్ని వదిలేశాం. ఈవిమానం పేరు లావిస్లేడి కలకత్తా. ఈపేరు విమానంమీద బెంగాలీ భాషలోకూడా వ్రాయబడివుంది. దీనికి కలకత్తా అనే పేరు వుండడంవల్లనే ఆపేరును బెంగాలీలోకూడా వ్రాసివుంటారు.

హనోయి

హనోయి విమానశాలవద్ద చీనా రాయబారి యున్నూ చాలామంది భారతీయులున్నూ నాకోసం కనిపెట్టుకొని వున్నారు. "ఈవాళమధ్యాహ్నము 8గంటలకు యిక్కడినుంచి కున్మింగుకు వక విమానం బయలుదేరుతుంది. దానిలో మీ కొకస్థానం యేర్పాటుచేశాను"అని చీనారాయబారి నాతో చెప్పాడు. అక్కడ రెండురోజులుండవలసిందని భారతీయులు కోరారుగాని అది వీలుకాలేదనిచెప్పాను. సింధుదేశస్తుడైన వక వర్తకుడు నన్ను తనయింటికి తీసుకెళ్లాడు. అతని కొక పెద్ద దుకాణంవుంది. అక్కడ మిక్కిలి అందమయిన ఆనాం యువకులు చాలామంది సరుకులను అమ్ముతున్నారు. హనోయిలో వున్న భారతీయులంతా అక్కడ సమావేశమయినారు. ఆసభలో నేను మాట్లాడాను.సభకు వచ్చినవారిలో సింధుదేశీయులు చాలాకొద్దిగా నేవున్నారు. తక్కినవారందరూ అరవవారే వారిలో హిందువులూ ముస్లిములూకూడా వున్నారు. సింధులకు యిద్దరు ముస్లిములకూ తప్ప తక్కినవారికెవరికీ హిందూస్తానీ తెలియదు.ఇంగ్లీషువచ్చినవారికి తెలియనే తెలియదు వారికి మాత్రభాష తమిళభాషగాని, ఫ్రెంచిభాష వారికందరికి బాగావచ్చును. నేను ఫ్రెంచిభాషలో సరిగా మాటలాడగలవనే నమ్మకంనాకులేనందున నేను హిందూస్తానీలోనే మాట్లాడాను. అక్కడి మసీదులో యిమాంగావున్న ఒకముస్లిం దాన్ని తెమిళంలో తర్జుమాచేసిచెప్పాడు. మనదేశములో యింగ్లీషుభాష యేలాగు హైస్కూలుమందికి తెలుసునో అలాగు హనాయిలో ఫ్రెంచి భాష మిక్కిలి హైస్కూలుమందికి తెలుసు. ముస్లిత్తులునే పిల్లలుకూడా ఫ్రెంచిలోనే యాచించారు. అక్కడ ఆభాషలో పాండిత్యంగలవారు చాలామంది వున్నారు. హనోయిలో 250మంది భారతీయులున్నారు. వారంతా వర్తకులు. అందువల్ల చాలాస్థితిమంతులుగానేవున్నారు. వీరంతా యూరోపియనుల మోస్తరుగానే సూటుహాటు బూటులతోనే వున్నారుగానిచాంకాకుసయిగానులలోని భారతీయులుగా ధోవతులను కట్టుకోలేదు.

మధ్యాహ్నం 3½గంటలకు హనోయి విమానశాలవద్దనుంచి విమానం కొన్నింగుకు బయలుదేరింది. చాలమంది భారతీయులును చీనావారున్నూ విమానశాలవద్దకువచ్చి నన్ను సాగనంపారు యీ విమానం వకయూరేషియాకం పెనివారిది. ఈ కంపెనీలో చీనావారూ జర్మనులూకూడా వాటాదారులుగా వున్నారు. ఈ విమానం జర్మనీలో కట్టబడింది. ఒకజర్మనుదేశీయుడే దానిని నడుపుతున్నాడు. కలకత్తా విమానంకంటే యీ విమానం చిన్నది. 10 మంది ప్రయాణీకులకు దీనిలో స్థలం వుంది. మాకు విమానంలో కొంచం యిరుకాటంగానే వుంది.

చీనాదేశం కనబడుట

చీనాదేశం కంటబడగానే నాకధికోత్సాహం కలిగింది. అక్కడి ప్రకృతిశోభ చాలా ఆకర్షకంగా వుంది. జనకప్రక్క వకపర్వతంవుంది. దానిలోపుట్టిన వరనది ఆ లోయలో ప్రవహిస్తోంది. దానికి రెండుప్రక్కలా చెట్లతోకూడిన అడవులున్నాయి. మధ్యమధ్య సమ్యాలతోకూడిన పొలాలూ చిన్నచిన్న గ్రామాలూ కనబడ్డాయి. ఆ నదిన్నీ, ఆ కొండలున్నూ ఎరుపురంగుగా కనబడ్డాయి. అందువల్ల నేకాబోలు హనాయినదికి శోణనది అనేపేరు కలిగింది.

మా విమానం కొండలపైని 4 వేల అడుగుల ఎత్తునా పోతూవుంది. కిందనుంచిచూస్తే చాలా అందంగా కనబడేప్రదేశాలుకూడా అంతకెత్తునుంచి చూస్తే బేమీఅందంగా కనబడలేదు. కొండల ఆకారాలు క్షణక్షణం మారుతూవుండడంవల్ల నాకది చింతగానేవుంది.గాని చిరుసుగా కనబడలేదు. ఒకలోతైన నీలజల సరోవరం కనబడింది. దీనిచుట్టూ ఆకుపచ్చరు, ఎరుపురంగుగల యిసుకరాళ్ల గుట్టలున్నాయి. దూరంగా యింకొక పెద్దచెరువు కనబడిందిగాని అంతలో విమానంలోని వకవ్యోగి కిటికీలకు తెరలను బిగించాడు. వాటిని తియ్యవద్దన్నాడు. యుద్ధం జరుగుతూ వుండడంవల్లనే అలాడాలను చేశామన్నాడు. విమానంనడిపే పైలటుమాత్రం అంతాబాగా చుస్తూనేవున్నాడు. మాకేగాని అతనికి భయమేలేదు. విమానం కున్మింగు చేరువను వచ్చింది. విమానం కిందకు దిగుచున్నట్లుకూడా తోచింది. చివరకు వక్క తోపుతో విమానం చీనామట్టిమీద దిగింది.

కున్మింగు లేక హన్నంభో

నాకు స్వాగతమియ్యడానికి చుంగకింగునుంచి ప్రత్యేకంగా జాతీయసంఘసభ్యుడైన యాంగు కాంటూగారు కొమింగుటింగు ప్రతినిధిగా కున్మింగా విమానశాలకు అదివరకే వచ్చివున్నాడు. కున్మింగు మేయరుకూడా అక్కడికి వచ్చాడు. ఆరాత్రి కున్మింగులోవుండి మరునాడు చుంగుకింగుకు బయలుదేరాలని వారు నాతో చెప్పి నన్ను వకహోటేలుకు తీసుకొనివెళ్లారు.

చీనాదేశంలో నాగరికత నెనకటికంటె చాలాఅధికమైనందున చీనాలో చాలా మార్పులు కనిపించుతూవుంటాయని నాకు తెలిసివున్నా నేనా హోటేలును చూసేసరికి నాకు అద్భుతంగా కనబడింది. అలాంటి హోటేలును నేనదివర కెన్నడూ చూడనేలేదు. దానిప్రాంగణం, మండపాలు, చావిళ్లు దానిఆకారం యివన్నీ చాలా ఆకర్షకంగా వున్నాయి. చీనాదేశపుశిల్పమే అంతటా కనబడింది. కాని అదివక హోటేలులాగ నాకు కనబడలేదు. నా కిచ్చిన గది చిన్నదేగాని చాలా పరిశుభ్రంగను, సౌఖ్యంగా వుంది. వేడి నీళ్లూ చన్నీళ్లూకూడా వున్నాయి. "ఇది మొదట వక బౌద్ధదేవాలయం. దాన్ని యిటీవల హోటేలుగా మార్చారు. నెనకటి దీనిలో మతసురువులు సన్యాసులూ వుండేవారు. తరువాత ఆగదులలో కొన్నిమార్పులను చేశారు. వాటిలో కొత్త సామానులన్నిటిని అమర్చారు." అని మేనేజరు చెప్పాడు. అయినా మొదట దానిలో వున్న సన్యాసులుకూడా దీన్ని మంచిస్థితిలోనే వుంచారు. ఇండియాలో దేవాలయాలకోసం మసీదులకోసం ప్రజలు ఆస్తమానం పోట్లాడుతూనే వుంటారు. చీనాలో యీలాటిపోట్లాటలులేవు. ఇప్పుడక్కడ చాలా దేవాలయాలను పాఠశాలక్రిందమార్చారు.

ఈ హోటేలుమానేజరు ఫ్రాన్సుదేశీయుడు. అతడు మాకుశ్రేష్ఠమైన ఫ్రాన్సుదేశపు భోజనం తయారుచేయించాడు. తాగడానికి ఇవయ్యగు నీటినియిచ్చాడు. అతనివద్ద ఫ్రాన్సుదేశపుదైన సారాయిద్దు విస్తారంగా బీరువాలలోవున్నాయి. యుద్ధసమయంలో చీనాలో జీవించడం చాలా కష్టం కాని కున్మింగు చీనాలోని తక్కిన పట్నాలవంటిదికాదు. అది సరిహద్దుకు చేరువగా వుంది. అందువల్ల దానిలోనికి విదేశప్రయాణీకులు కూడా వస్తూవుంటారు. విదేశాలవరుకులుకూడా వస్తూవుంటాయి. ఆహోటేలు కేవలం ఫ్రెంచి హోటేలులాగావుంది. భోజనాలబల్లలవద్ద పదార్థాలను అంగిచ్చేబాలురుకూడా ఫ్రెంచిలోనే మాట్లాడారు. ఇంకా చీనాలోను,కున్మింగులోను మరచిపోయిన ఫ్రెంచి భాషలో నేను మళ్ళీ మాట్లాడవలసివచ్చింది. మరేభాషా వారికి తెలియదు. భారతీయులతో ఫ్రెంచి భాషలో మాట్లాడడం నాకుచాలాకష్టంగానేవుంది. భారతదేశంలోనే భారతీయులు వకరితోవకరు ఆస్థమానం యింగ్లీషులోనే మాట్లాడుతూవుండగా నేనీదేశంలో భారతీయులతో ఫ్రెంచిలో మాట్లాడడంలో మేంతప్పుంది?

కున్మింగులో నేను బండిమీదా కాలినడకనుకూడా షికారువెళ్లాను. అది వకపురాతనమైన పట్టణం. జనసంఖ్య నాలుగులక్షలు. ఇది చీనాకు ద్వారంవంటిది గనక యుద్ధం ప్రారంభమైన తరువాత యిక్కడ జనసంఖ్య యింకా చాలాఅధికమయింది. చీనా నుండి వెళ్లిపోయేదారులలో యూనానుఫోఒకటి యూనానుఫోఅన్నా కున్మింగుపోఅన్నా వకటే. వక్కపట్టణానికి యీరెండు పేర్లుకూడావున్నాయి. యూనానుఫోఅనేది పాతపేరు. కున్మింగుఅనేది కొత్తపేరు. కాని ప్రజలు రెండుపేర్లనూకూడా వాడుతూనేవుంటారు. ఈ సంగతినాకు యీవాళే తెలిసింది.

ఒక చీనాస్నేహితునితో నేను పట్టణాన్నంతా చూశాను. అక్కడక్కడ కొంతమందిసోల్జర్లు కనబడడంతప్ప యుద్ధపుహడావిడి మరేమీ కనబడలేదు. కున్మింగుమీద జపాను విమానాలు బాంబులు వేయలేదని ప్రజలు నాతో చెప్పారు. పీపులలో దీపాలు సరిగా లేవు. దుకాణాలలో మంచిదీపాలున్నాయి. ఆహార పదార్థాలూ, బట్టలూ మొదలైనవి విస్తారంగా వున్నాయి. భోగ్యపదార్థాలు హెచ్చుగాలేవు. ప్రజలు పీఠములలో విస్తారంగావున్నారు. రిక్షాబళ్లు తిరుగుతున్నాయి. పత్రికలనమ్మేకుర్రాళ్లు కేకలుపెడుతున్నారు. ప్రజలు ఖులాసాగానున్నట్లుక్యంగానువున్నారు. పట్టణంఅంత శోభస్కరంగాలేదు. పుష్టికలదుకాణాలూ పప్పరుకాణాలూ చాలా హెచ్చుగావున్నాయి. నిమ్నపట్లములుగావున్నాయి. చాలామంది పీపులబద్దలను పట్టుకొని యేకుబుచేస్తున్నారు. వకస్త్రీరాట్టంనిండుమనూలువడుతోంది.చాలమంది దేశులుచేస్తున్నారు. పని అయిపోయినవారు బద్దలనుపట్టుకొని పీఠములలో తిరుగుతున్నారు. పుష్టిగావున్న చిన్నపిడ్డలున్ను బాలురున్నూ బాలికలున్నూ యువతులున్నూ యువకులున్నూ ఖులాసాగానున్నప్పుడు కేరుతు పీఠములలో తిరుగుతున్నారు.

స్త్రీలూ పురుషులూ కూడ నీలిరంగు లేక నలుపురంగు బట్టలనే కట్టుకున్నారు. బాగా కుడినే నాచీనాటి దుస్తులు చాలా అందంగానే వుంటాయి. పనితనం చాలా బాగుంటుంది. బాలురూ బాలికలూ కూడా యిబారులను మట్టలను తొడుకుతారు. మట్టలు పొడుగుగానూ వుంటాయి; పొట్టిగానూ వుంటాయి గాని చాలా దగ్గరగా వుంటాయి. యూరపు వచ్చిన స్త్రీలు కీలుమంటలజాకెట్టు వుండే గౌనులను తొడుకుతారు. వాటికి వక్క పక్కను మోకాలిదాకా సీలిక వుంటుంది. ఇది అందంగానే వుంటాయి గాని చాలాకాలం మన్నవు. కూలిపనులు చేసేవారంతా స్త్రీలు పురుషులు కూడా కడ్డి టోపీలను ఎరుపు పెళ్లటోపీలను పెట్టుకుంటారు. అటు ఎండటోపీలాగ వుంటుంది. అవి తేలికగా వుంటాయి. ఎండ తెగలనియ్యవు. వాటి అంచులు చాల పెడల్పుగా వుంటాయి; గనక వర్షం వచ్చిన వర్షం తడియదు. అవి గొడుగుల్లాగ కూడా పని చేస్తాయి. మన దేశంలో కూలిపని చేసేవారికి కూడా యీలాటి ఎండటోపీలు చాలా బాగా పనికి వస్తాయి. మన దేశంలో ఉత్కళంలోను కేరళంలోను గడ్డి టోపీలను కొందరు పెట్టుకుంటున్నారు.

విందు జరిగినప్పుడు ప్రొఫెసరు టీనుటూలు సెను, కే. టి. హాంగు (గనుల ప్రతినిధి) చీనా పోస్టలు డైరెక్టరు హీనుసంగుగార్లు మొదలైనవారితో నాకు పరిచయం కలిగింది. మేమందాం యిష్టాగోష్ఠిగా చాలాసేపు మాట్లాడాం.

చూంకింగులో నాకు నిర్ణయించబడ్డ కార్యక్రమపత్రాన్ని నాకు చూపించారు. పని చాలా హెచ్చుగానే వుంది గాని చాలా ఆకర్షకంగానే వుంది. రేపు మధ్యాహ్నానికి నేను చూంకింగు స్థానికి చేరుతాను. అక్కడ వారంరోజులు వుంటాను. రేడియోలో మాట్లాడుతాను.

నిన్న పొద్దున్న నేను కలకత్తాలో వున్నాను. తరువాత బర్మా ఇండో చీనా దేశాలమీదుగా యీవాళ చీనాలో వున్నాను. ప్రపంచంలో సంఘర్షణం చాలా హెచ్చుగావుంది." అని శ్రీజవహరలాలుగారు వ్రాశారు.

ఆంధ్రదేశవార్తలు

కర్నూలు

జిల్లా బోర్డు

(స్వకీయవిలేఖరి)

కర్నూలు, సెప్టెంబరు 3:—

కర్నూలు, జిల్లాబోర్డు నుండి జి. పరమేశ్వరంపిళ్లెగారు కోయంబత్తూరు జిల్లాబోర్డుకు మార్చబడిరి. వారిస్థానమునకు మార్చబడిన వి. లక్ష్మీపతిగారు నిన్నటి శుక్రవారమునాడు చార్జు పుచ్చుకొనిరి.

కర్నూలుజిల్లా కమర్షియల్ మ్యూజియము

కర్నూలు సహకార బ్యాంకులో మొన్న సాయంకాలము కర్నూలుజిల్లా కలెక్టరు యస్. యస్. అరుణాచలంగారు జిల్లా కమర్షియల్ మ్యూజియమును తెరచిరి.

రావుసాహెబు జాటూరు రామయ్యశెట్టిగారు (పురపాలకసంఘ అధ్యక్షుడు) జిల్లా కలెక్టరుగారిని బహిరంగ పరచమని కోరుచు ప్రజలు తమ దేశములో తయారు కాబడు వస్తువులను వాడక విదేశవస్తువులను వాడు చుండుట, సోదానీయ మనియు,యెల్లరు మ్యూజియము జరుగునట్లు చేయవలెనని కోరిరి.

జిల్లా ప్రభుత్వపు ఉద్యోగులు శాసనసభ సభ్యులు సమావేశము

ప్రతి మూడునెలలకు ఒక తూరి సమావేశమగు నైన సమావేశము నిన్న సాయంకాలము జిల్లాబోర్డు హాలులో సమావేశమైరి. జిల్లా కలెక్టరు యస్. యస్. అరుణాచలంగారు అధ్యక్షత వహించిరి. అధ్యక్షుడు మాట్లాడుచు ప్రభుత్వము వారు గ్రామములలో మంచినీరు వసతి గ్రామస్థులకు కలిగించు ఉద్దేశ్యముతో 4 గ్రామముల యందు పరిశోధన చేయుచున్నారనియు, పెద్దపాడు, బిక్కాపురము, రంగాపురము, నల్లమేకలపల్లె గ్రామముల యందు బావులు త్రవ్వించుచున్నారనియు తెల్పిరి.

దిగుడుబావుల వల్ల అనారోగ్యము వచ్చుచున్నది గాన బావులకు ఒకటి రెండు పంపులు నిర్మించిన బాగుండుననియు, అలాటి బావులు యిప్పుడు గాడిదమడుగు, పత్తికొండ గ్రామములలో నిర్మించి యున్నారనియు, యితువంటి బావుల నుండి నీరు త్రోడుట వల్ల ఆరోగ్యము చెడకుండ నున్నది తాను స్వయముగా రైతుల నుండి విన్నానని యు, యితువంటి పంపులు యితరస్థలములలో నిర్మించుట మంచిదనియు తెల్పిరి.

గ్రామములలో ఆరోగ్యం గురించి, గ్రామపునరుద్ధరణ విషయమై ప్రాచారము చేయుటకు సలహాలను మెంబర్లకు యివ్వమని కలెక్టరు కోరిరి. అరఘంట దీర్ఘ చర్చ జరిగిన పిదప యీ క్రింది గ్రామములలో పై విషయములను ప్రచారము చేయుటకుగాను సంఘములు స్థాపించుటకు తీర్మానించిరి.

ఆర్లగడ్డ, ప్యాపలి, భాదాపురము, వెల్దుర్తి, కిష్టాపాడు, పెద్దపాడు, పగిడాల, త్రిపురాంతకము, కొమరోలు, ముక్కమల్లి, కొలిమిసంజ్ఞ, హోసూరు, దేవనకొండ, గాజులపల్లె, బనగానపల్లి, ఆళ్ళగడ్డ, మార్కాపురము.

జిల్లా శాసనసభ సభ్యులు యీ క్రింది గ్రామములలో సంఘములను దేర్పరిచి సలహాలను యిచ్చుటకు అంగీకరించిరి.

జిల్లా క్షయరోగ నివారణసంఘము

జిల్లాబోర్డు అధ్యక్షుడగు బి. వి. సుబ్బారెడ్డిగారు, డాక్టరు జానుగారును దోనుతాలూకా ప్యాపలి గ్రామములో ఒక క్షయరోగ ఆసుపత్రిని కట్టించువిషయమై జిల్లాప్రముఖులకు ఆహ్వానములు పంపిరి. చాలమంది సభకు హాజరైరి. సభ జిల్లాబోర్డు ఆఫీసు హాలులో జరిగెను. జిల్లాకలెక్టరు యస్. యస్. అరుణాచలంగారు అధ్యక్షత వహించిరి.

అటుపిమ్మట వైద్యశాల నేర్పరచుటకుగా నొక కార్యనిర్వాహకవర్గమువారు యెన్నుకొనబడిరి.

అధ్యక్షుడు యస్. యస్. అరుణాచలం జిల్లాకలెక్టరు ఉపాధ్యక్షులు:—1. బి. వి. సుబ్బారెడ్డి, జిల్లాబోర్డు అధ్యక్షులు. 2. డి. కుప్పరావు సంధ్యాల మునినిపల్ సంఘ అధ్యక్షుడు. 3. రావుసాహెబు జే. రామయ్యశెట్టి కర్నూలు పురపాలకసంఘ అధ్యక్షుడు. సంయుక్త కార్యదర్శులు:—1. డా॥ రాఘవేంద్రరావు డి. యం. ఓ. 2. డా॥ జానుగారు. కోశాధికారులు:—1. రావుబహదూరు టి. ఆర్. రామచంద్రశాస్త్రి. 2. ప. బాలిరెడ్డి పబ్లిక్ ప్రాసిక్యూటరు.

జాతీయపోరాటవారము

యుద్ధప్రతికూలదినము

కర్నూలు పట్టణ కాంగ్రెసు సోషలిస్టుపార్టి యాజమాన్యమున జరుపబడు జాతీయపోరాట వారములో మూడవ దినమగు యుద్ధప్రతికూల దినము జరుపబడెను. ఆర్. తిప్పారెడ్డిగారు అధ్యక్షత వహించిరి.

టి. వి. నరసింహమూర్తి పరిస్థితులు వివరించుచున్నవనియు, భారతదేశములో కొద్దిమంది సామ్రాజ్య యుద్ధములో పాల్గొనవలెనని చెప్పుట సోషనీయమనియు తెల్పిరి. గతయుద్ధమునందు పాల్గొనిన పోరబాటును గ్రహించి భారతీయులెవరును యుద్ధమునకు యేలాటి సహాయము చేయరాదనియు, ప్రజలు రైల్వేలు, పోర్టులు మొదలగువాటిని బహిష్కరించి, పన్నులు యిచ్చుట నిరాకరించిన స్వరాజ్యము బడయగలరనియు ధనముతోగాని, మనుష్యులతోగాని సామ్రాజ్యవాదులకు సహాయము చేయరాదనియు తెల్పిరి.

ప్రాథమిక ఉపాధ్యాయుల 'రిప్రెషరు' తరగతులు

కర్నూలు, సెప్టెంబరు 4:—

ప్రభుత్వము నూతనముగా ప్రవేశపెట్టిన సిలబసును ఉపాధ్యాయులందరికి తెలియపరచుటకుగాను శ్రీయుత కె. సేషురావుగారు తాలూకాలోని ప్రాథమిక ఉపాధ్యాయుల సమావేశము నేర్పరచిరి. జిల్లా విద్యాశాఖాధికారియగు శ్రీయుత దామోదరముదలియారుగారు సభను ప్రారంభించిరి.

క్రొత్త సిలబసును గురించి అనేకులు మాటలాడిరి.

ఫెడరేషన్ ప్రతిఘటన

కర్నూలుపట్టణ కాంగ్రెసు సోషలిస్టుపార్టి యాజమాన్యమున జరుపబడు జాతీయపోరాట వారముయొక్క నాలుగవదినము సభ ఖద్దరు స్టోర్సు యెదుట జనాభ యం. అబ్దుల్ గనిఖాన్ సాహెబ్ అధ్యక్షత జరిగెను.

శ్రీయుత టి. వి. నరసింహమూర్తిగారు మాట్లాడుచు భారతదేశము తన పరిపాలనావిధానమును తానే నిర్ణయించుకొను హక్కు కలిగియుండవలెననియు, అట్టిహక్కును త్రోసిపుచ్చి బ్రిటిషుప్రభుత్వము బలవంతముగా ఫెడరల్ విధానమును తేనున్నదిగాన స్వాతంత్ర్యము కాంక్షించు ప్రతివ్యక్తియు దీనిని ప్రతిఘటించుటకు పూనుకొనవలెననియు, ప్రజాప్రతినిధి పరిషత్తు భారతీయుల ఆమోదము బడయగలదనియు నుడివిరి.

* * *

పొగాకు వర్తక లైసెన్సులు

కర్నూలు, సెప్టెంబరు 3:—

క్రిందటి సెలాఖరువరకు సుమారు 8000 లైసెన్సులు జిల్లాయంతటను పొగాకు వర్తకులకు యిచ్చినట్లు తెలియుచున్నది నూతికి 10 మంది కూడా ఈపన్ను చేయుటవలన పొగాకు వర్తకము మానివేసినట్లు లేవని తెలియుచున్నది. ఈమాసాంతములోగా కనీసము 5000 లైసెన్సులు పొగాకు అమ్ముటకు కర్నూలుజిల్లా నుండి యీయబడునని అంచనావేయబడినది.

హత్యకేసు అన్వేషణ

కంజీవెంకటసుబ్బయ్యగారి హత్యసందర్భమున ప్రభుత్వమువారి కాలిఅడుగుల పరిశ్రమ నిపుణుడును తిరుపతి పోలీసు ఇన్స్పెక్టరుగారును ఆయిన వెంకయ్యనాయుడుగారు మొన్న ఆర్లగడ్డ సదుపాలకుపోయి నేరస్థుల పాదములను పోలీసులు తీసికొనెను.

తిరుత్తని

ఆంధ్రరాష్ట్రమునకు ప్రాతికూల్యము

(స్వకీయవిలేఖరి)

తిరుత్తని, సెప్టెంబరు 4:—

నిన్నటి సాయంత్రం ఈ యూరియందలి వహ్నికుల క్షత్రియుల సత్రములో తిరుత్తని యువజనసంఘమువారి ఏర్పాటు ననుసరించి ఒక బహిరంగసభ సమావేశపరుపబడెను. ఆ సభకు శ్రీయుతులు సి. మణుక్కగుగారు అధ్యక్షత వహించిరి. నాటి సభాధ్యక్షులు మాత్రమే గాక మరికొందరు ఆంధ్రరాష్ట్రనిర్మాణమును ప్రతిఘటించుచు మాట్లాడిరి. ఉపన్యాసము లైనతరువాత ఆంధ్రరాష్ట్ర నిర్మాణము ప్రస్తుత పరిస్థితులలో అనవసరమనియు, ఒకవేళ రాష్ట్రనిర్మాణమే జరుగునెడ రాయలసీమను ఆంధ్రరాష్ట్రమున చేర్చరాదనియు, రాష్ట్రముల సరిహద్దుల నిర్ణయించునప్పుడు చిత్తూరు మండలమందలి తిరుపతివరకుగల భాగములను వదలేందుకు నిశ్చయించు తమ నుపసరించి తమిళరాష్ట్రమునకే చేర్చవలెననియు, చిత్తూరు-దక్షిణమండలములనెడి రాయలసీమను ఆంధ్రవిశ్వవిద్యాలయమున చేర్చనేరాదనియు తీర్మానములను గావించిరి.

హరిజనుల దేవాలయప్రవేశసమస్య

ఈ యూరికి ఆరుమైళ్ల దూరమునందుండెడి అరుంపురా గ్రామములోని శ్రీరామభజనమందిర ప్రాంగణమున నిన్నటి దినము సాయంత్రము గ్రామప్రజల బహిరంగసభ యొకటి శ్రీయుతులు కె. మాధవరెడ్డిగారి యాజమాన్యమున జరిగినది. ఆసభలో తిరుత్తని బోర్డు హైస్కూలు తెలుగు పండితులను శ్రీయుతులు బూమూరు రామానుజులురెడ్డిగారు "హరిజన దేవాలయప్రవేశ సమస్య" అను విషయమునుగూర్చి ఉపన్యాసమొసంగి హరిజనులు దేవాలయప్రవేశమునకు అర్హులే యని నిర్ణయించి చెప్పిరి.

కాలమానము

ఎండ విపరీతముగా కాయుచు పడమటిగాలి తీవ్రముగా వీచుచున్నది. తిరుత్తని తాలూకాలో మొత్తమునకు వర్షాభావమువలన పుంజపైరులన్నియు మలమల మాడిపోయినవి. వరిపైరులు బెట్టుకొనుటకు ఆశయే లేకపోవుచున్నది. నీటిపట్టులన్నియు వట్టిపోయినందున త్రాగుటకు నీరు పైతము కఱవైపోయినందున ప్రజలు చాల కష్టపడుచున్నారు. పశువులకు పైతము మేత లేనందున విపరీతముగా చచ్చిపోవుచున్నవి.

గ్రామపునరుద్ధరణ సేవకుల ప్రబోధము

చిత్తూరుజిల్లా చంద్రగిరి గూరల్ అప్లిఫ్టు స్కూలుకు చెందిన విద్యార్థులను శ్రీయుతులు, బి. బాలకృష్ణారెడ్డి, జె. యస్. పురుషోత్తమరెడ్డి, జై. శ్రీనివాసులునాయుడు, వి. భవపాలునాయుడు, డి. నాసులునాయుడుగారలు నిన్నమొన్న నీతాలూకాలోని చివ్వాడ, నారసింహులునాయుడు ఖండ్రిగ గ్రామాదులలో బహిరంగసభలు చేసి గ్రామపునరుద్ధరణమును కావల్సికము లనువిషయములను గూర్చి ఉపన్యసించి ప్రబోధమును కల్పించిరి.

ఏలూరుపట్టణ కళావంతుల సభ

దేవదాసీ నిషేధ చట్టమును బలపరచుట

ఏలూరు, సెప్టెంబరు 4:—

నిన్న మధ్యాహ్నము శ్రీరామ మందిరమున శ్రీయుత కంపెట్టు పానకాలుగారి అధ్యక్షత క్రింద ఏలూరుపట్టణ కళావంతుల సంఘ సంస్కరణ మహాసభ జరుపబడినది.

స్త్రీలు, పురుషులు, పెక్కు మంగి నుండ్లాడిరి.

విస్కూట మదనాసు ఎసెంబ్లీలో శ్రీ కంధం అమ్మన్నరాజాగారు ఉపపాదించి యున్న దేవాదాసీ నిషేధ చట్టమును బలపరచుచూ ఆంధ్రదేశములో దేవదాసీ దీక్షా పద్ధతి లేదు. కాని దేవాలయములలో దేవదాసీలు నాట్య, సంగీతములు నౌకరీలను చేయుటయే వారిని దేవాలయములకు అర్పించు ఆచారముగా నున్నది.

కాబట్టి శ్రీ అమ్మన్నరాజాగారి బిల్లును, నాట్య కుంభిదారులు నౌకరీలను దేవదాసీలచే దేవాలయములలో చేయించకుండా పూర్తిగా నిషేధించుటకు సవరణచేసి శాసనము గావించి యీ బిల్లుతోనైనను నిర్బంధముగా దేవదాసీలనుచేయు పద్ధతి మాన్పింప గౌ॥ ప్రధానమంత్రిగారిని కోరవలసి కమిటీవారిని చట్టసభ్యులను యీ సభవారు ప్రార్థించుచు తీర్మానము గావింపబడెను.

ఒకసెలలోపల నిపట్నము కళావంతుల సాంఘిక సంఘ సంస్కరణ మహాసభను జరిపి ఏలూరు కళావంతుల కార్యసంఘమును స్థాపించుటకు శ్రీయుతులు కంకెట్టుపానకాలు చదలవాడ కృష్ణారావు మద్దుల వీరవెంకటసుబ్బారావుగార్లను యీ సన్నాహము ఏర్పాటు చేయుచున్నారు. (ఒ. వి.)

ఒంగోలు తాలూకా గ్రామోద్యోగుల మహాసభ

ఒంగోలు తాలూకా గ్రామోద్యోగుల మహాసభ 9-9-39 తేదీన జరుగును. తిరిగి 14-9-39 సరువారం పగలు 12 గంటలకు ఒంగోలునందలి శ్రీ జయరాం టాకీసు హాలునందు సభ జరుపబడును.

తెన్నేటి విశ్వనాథంగారి సంచారం

శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు 7-వ తేదీ లక్ష్మీవారం సాయంత్రం 4 గంటలకు వందలూరు కారుమీదపోయి నెరుపులు తనిఖీచేసి రాత్రికి మద్రాసు చేరుదురు.

రెవిన్యూమంత్రిగారి పర్యటనము

కదిరి తాలూకాలోని గ్రామములు దర్శించుట

(స్వకీయవిలేఖరి)

పెనుకొండ, సెప్టెంబరు 3:—

గౌ॥ రెవిన్యూమంత్రి ప్రకాశం పంతులుగారు మొన్నటిదినము హిందూపురము వదలినపిదప గోరంట్లగ్రామమునుచేరిరి. అచట జిల్లాకాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ సత్యనారాయణ శ్రేష్ఠిగారు మంత్రిగారికి స్వాగతమొసగిరి. రైతుల పక్షమున, కాంగ్రెసుసంఘముపక్షమున సన్మానపత్రములు చదవబడెను. వానిలో వ్యవసాయమునకు నీటిపన్నులు ఎక్కువచేయవలెననియు, బోనుపన్ను తగ్గించవలెననియు, మద్యపాననిషేధము ప్రవేశపెట్టవలెననియు, విన్నవించియుండిరి. తరువాత మంత్రిగారు సున్నంపల్లి చేరవలెనంటనే రైతులు సంఘములుగావచ్చి చౌడేపల్లి చెరువు మరమ్మతు చేయించవలెనని మొరపెట్టుకొనిరి. మంత్రిగారు ఆ చెరువును చూచివచ్చిరి. ఇనగలూరు, పులగంపల్లి గ్రామములలో రైతులు తండోపతండములగ చేరి మంత్రిగారికి తమ యిబ్బందులను విన్నవించుకొనిరి.

తరువాత కదిరి గ్రామమున పెనుకొండ సబ్ కలెక్టరు శ్రీ. జె. సి. గ్రిఫిత్సుగారు శ్రీ నారాయణ రెడ్డి, కే. శ్రీనివాసాచారిగార్లు మొదలైనవారు మంత్రిగారికి స్వాగతం బొసంగిరి. వర్షము యీ యేడు యిదివరకు రానందున దిన్న పైర్లు ఎండి పోయినవని రైతులపక్షమున తెలియజేయబడెను.

పట్టణ కాంగ్రెసు యాజమాన్యమున ఒక బహిరంగసభ ఏర్పరుపబడెను. 2000 మంది సమావేశమై యుండిరి. మంత్రిగారు రుపన్యసించుచు, మద్రాసు కాంగ్రెసు మంత్రివర్గము చేసిన పనులను సమర్థించి రాబోవు గ్రామ పంచాయతుల బిల్లును గూర్చి వివరించిరి. మంత్రిగారికి నల్ల చెరువుపట్టద్ద రైతులు స్వాగత మర్పించిరి. శ్రీ. ఎ. హనుమంతరావుగారు, ఉద్యోగులలో లంచగొండితనము హెచ్చినదనియు, దాని మాన్పవలెననియు విన్నవించిరి.

మంత్రిగారు బదులు చెప్పుచు, ఊరక యుద్యోగులలో లంచగొండితన మున్నదని చెప్పుటవలన లాభములేదనియు, అట్టివారెవరైన యున్న వివరములు తెలిపిన తగిన చర్య గైకొనబడునని యు తెలిపిరి.

పన్నులభారమును గ్రామజనుల మీద నుండి, పట్టణములు ప్రజలపైపడునట్లు చేయుచు సర్కారువారు చేయు ప్రయత్నముల గూర్చి చెప్పిరి. వ్యవసాయవిషయమున అమలులో పెట్టవలసిన చిన్నచిన్ని స్కీములు ఎన్నోయున్నవనియు, వారివలన చాలధనములు సాగుబడికి రాగలదనియు, కాని గవర్నమెంటుకు చాలినంతధనము లేదనియు, ప్రజలు కొయకష్టము పుచితముగ చేసితోడ్పడిన మిగిలిన ఖర్చులు ప్రభుత్వమువారు భరింతురనియు చెప్పిరి. స్త్రీలు నూలువడికి తమకు కావలసిన ఖద్దరు సుడ్డలు, తయారుచేసుకొనవలెననిరి. పిమ్మట మంత్రిగారు మదనపల్లికి జెడలిపోయిరి.

ఇంగువను శాస్త్రీయపద్ధతులలో తయారుచేయుటలో మేమే మొదటివారము

శాస్త్రీయమైన టి. టి. యింగువను యితర రకములతో పరిపోల్చతగ్గదికాదు. దానికి ప్రత్యేక రంగు, పరిమళము, రుచి, రసాయనిక పదార్థముల కూడికతో సహా గలవు.

పరిమళము: మీరు యితర యే రకములైన పరిమళము

డేనిష్ నావలపై బాంబులు

బ్రిటిష్‌వారు సంతాపము దెలుపుట

లండన్, సెప్టెంబరు 6:—

ఎస్‌బర్గ్‌మీద నుండి బ్రిటిష్ బాంబింగ్ విమానము డేనిష్ నౌకలపై బాంబులు వేయుట చేత చాల ఉపద్రవము, ప్రాణహాని జరిగెనని డేనిష్ ప్రభుత్వమువారు తెలిపియుండిరి. ఇందుకు ఆంగ్ల ప్రభుత్వమువారిసంతాపము తెలుపవలసినదిగా కోపెన్‌హెగెనునందలి బ్రిటిష్ మంత్రి కోరబడెను. ఇందువిషయమై విమానశాఖా మంత్రి చాల జాగ్రత్తగా పరిశీలించెను. జర్మను యుద్ధనౌకలపై బాంబులువేసి తిరిగి వచ్చుచున్న విమానము లేవియు డేనిష్ ఓడలమీద బాంబులు వేసియుండలేదని తేలెను. డేనిష్ తాటస్థ్యమును గౌరవింపవలసినదని అన్ని విమానములవారికిని ఉత్తరువు లొసంగబడియుండెను. జర్మను యుద్ధనౌకలపై మాత్రమే బాంబులు వేయవలసినదని ఉత్తరువులు గావింపబడెను. విమానదాడి చాల చెడ్డ వాతావరణములో జరుపబడెను. జర్మను నౌకలపై బాంబులువేసినతరువాత ఆంగ్లవిమానములకును, జర్మనువిమానములకును ఆకసమున యుద్ధము జరిగెను. ఇదివరకు తెలుపబడినట్లు కొన్ని విమానములు కూలిపోయెను. ఈ యుద్ధములో పాల్గొనియుండిన ఆంగ్ల విమానమొకటి అశక్తమై, వశముతప్పుటచేత సముద్రముమీద పడవేయుచున్నామని తలచి విమానములోనివారు డేనిష్ ఓడలపై బాంబులువేసియుండవచ్చును. బాంబులు బ్రిటిష్‌వారివని డేనిష్‌ప్రభుత్వమువారు చెప్పుటచేత ఆ మాట నిజమనియూహించి పైనచెప్పిన విధమున డేనిష్‌ప్రభుత్వమువారికి బ్రిటిష్ ప్రభుత్వమువారు తమ సంతాపము దెలిపియున్నారు.

(రూటర్)

ఆంగ్లేయులకు ఆస్ట్రేలియా తోడ్పాటు

లండను, సెప్టెంబరు:—

ఈడెనును అధినివేశముల కార్యదర్శిగా నియమించినందులకు సంతోషము దెలుపుచు, ఈడెనుకు అన్నివిధముల తోడ్పడెదమని వాగ్దానము చేయుచు ఆస్ట్రేలియా ప్రభుత్వము, న్యూజీలెండు ప్రభుత్వము, విక్టోరియా ప్రభుత్వము, వెస్టరన్ ఆస్ట్రేలియా గవర్నరులనుండి అధినివేశ కార్యాలయమునకు వార్తలువచ్చినవి.

(రూటరు)

యుద్ధనిర్వహణకు 5 లక్షల విరాళము

ఇండోరు మహారాజాగారి ఔదార్యము

ఇండోరు, సెప్టెంబరు 6:—

యుద్ధనిర్వహణ నిమిత్తం వారికి తోచినరీతి ఉపయోగించుటకుగాను వైస్రాయిగారి పరంగా ఇండోరు మహారాజు హోల్కారుగారు రు 5 లక్షల ఇచ్చినారు.

మహారాజుగారి ఉత్తరువుల ననుసరించి, ఈ పరీక్షాకాలంలో సామ్రాజ్యమంతా దిట్టంగా ఐకమత్యంగా నిలుపబడవలెనని చక్రవర్తిగారి సందేశమును పరిపాలించవలసినదని మహారాజుగారి పౌరులకు ప్రధానమంత్రి రాయబహదూరు కల్నల్ దినానాథుగారు విజ్ఞాపన చేసియున్నారు. (అ. ప్రె.)

జయపూరులో ఒకపూట హర్తాళము

జయపూరు, సెప్టెంబరు 6:—

మసీదుగేటును వెడల్పుచేయడానికి ముస్లిములకు జయపూరు ప్రభుత్వమువారు అనుమతిచ్చినందుకు ఆక్షేపణగా ఇవాళ ఉదయం నగరంలోని అన్ని హిందూదుకాణములు హర్తాళము చేసినాయిగాని తర్వాత తెరిచినారు. మామూలు వ్యాపారం సాగింది.

ఇవాళ సాయంత్రం హిందుసభ రాయబారం మహారాజుగారిని సందర్శిస్తారు. హిందూవర్తకుల రాయబారమొకటి నిన్న మహారాజుగారి దర్శనము చేసుకొనలేక పోయినది.

నగరమంతా శాంతంగా ఉన్నది (అ. ప్రె)

కలకత్తా - బాంకాకు రేడియో మార్గము మాయుట

బొంబాయి, సెప్టెంబరు 6:—

సెప్టెంబరు 5 నుండి కలకత్తా - బాంకాకు రేడియో మార్గము తాత్కాలికముగ మూయబడినదని టెలిగ్రాఫుశాఖవారు ప్రకటిస్తున్నారు. (అ. ప్రె.)

హాలెండు, డెన్మార్కు తాటస్థ్యభంగము

ఆంగ్లపత్రికలలో వ్యాఖ్యలు

లండను, సెప్టెంబరు 6:—

విమానములు డెన్మార్కు, హాలెండు తటస్థభావమును భంగపరుచుటవలన చాల ముఖ్య సమస్యలు తప్పన్న మగుచుండుటచే ఈ సమస్యలు ఆంగ్ల పత్రికలలో జాగ్రత్తగా పరిశీలింపబడుచున్నవి. ఇందువిషయమై డెయిలీ టెలిగ్రాఫుపత్రిక యిట్లు చెప్పుచున్నది:—

"తమదేశముపైకి రామని ఆంగ్ల దేశము తాటస్థ్యరాజ్యములవారికి సంపూర్ణముగా గారంటీ యిచ్చియున్నారు. విమానములు నడుపువారు పొరబాటులు చేయకుండ తగిన ఉత్తరువు లొసంగబడును. ఇందువిషయమున మిత్రవర్గమువారు తమకుదాము విధించుకొన్న శాసనమును ఉల్లంఘింపకుండుట మిత్రవర్గమువారికి లాభము. ఫ్రాంసు, బ్రిటెను బలహీనులను వారి రాజ్యములను రక్షించుటకు యుద్ధమునకు దిగినవి. స్వలాభమునకుగాదు. యుద్ధములో తాటస్థ్యముగానున్న వారి స్వాతంత్ర్యమునకు భంగము కలుగు పనులు వారేమియు చేయరు. హాలెండు, బెల్జియము యొక్క వైదేశికస్వరూపమునుబట్టి శత్రువులు వారిరాజ్యములోనికివచ్చి ఆంగ్ల దేశముపైనను గ్రీసుపైనను యుద్ధముచేయకుండ ఆ రాజ్యముల వారు జాగ్రత్త పుచ్చుకొనవలెను. అవసరమైనచో ఆంగ్లేయులు హాలెండు స్వాతంత్ర్యమును రక్షింపబూనుకొన్నట్లే యితర చిన్నరాజ్యములనుగూడ రక్షించుటకు పూనుకొందురు."

(రూటరు)

'ఎథీనియా' వినాశము

కామన్సులో ప్రకటన

లండను, సెప్టెంబరు6:—

'అథీనియా' మునిగిపోయిన విషయమై ఫస్టు లార్డు ఆఫ్ ది అడ్మిరాలిటీ యగు బర్టిల్‌గారు కామన్సులో ప్రకటన గావించుచు యిట్లు చెప్పెను:—

ఓడ ఛీఫ్ ఆఫీసరునుండియు, ప్రాణము దక్కించుకొనివచ్చిన వారినుండియు వాఙ్మూలములు గైకొనబడినవి. ఇట్టివాఙ్మూలములిచ్చిన వారిలో ఆంగ్లేయులును, అమెరికనులను గలరు. కనుక ఓడ మునిగినవిషయమై యింకను రెండుక్కువ సంగతులు తెలియవచ్చినవి. ఇదివర కనుకొన్నదానికంటె నష్టము హెచ్చుగా నుండవచ్చునని చెప్పవలసివచ్చినందుకు చింతించుచున్నాము. హెచ్చరికలేకుండ ఒక జలాంతర్గామి (సబ్ మారిన్) ఓడను ముంచెను. ఆదివారము రాత్రి 7-45 గంటలకు ఐర్లెండు పశ్చిమమున 250 మైళ్లదూరమున టార్పెడో పడవకు తగిలెను. అది ఇంజనురూముకు తగిలెను. టార్పెడో పడవకు తగలగానే సబ్ మారినుపైకి వచ్చి తుపాకి కొట్టెను. అది పడవ పైభాగమున ప్రేలెను. జలాంతర్గామి మునిగిపోవుచున్న ఓడచుట్టు తిరిగెను. ఈ సంగతి చూచినట్లు చాలమంది వాఙ్మూలములిచ్చిరి. ఒక్క ఆంగ్లేయులు మాత్రమే గాక అమెరికావారు గూడి ఈ సంగతిని స్పష్టపరిచిరి. ఎంతమంది చనిపోయిరో నిశ్చయముగా చెప్పుట సాధ్యకాదు. మొదట ప్రేలుడు జరిగినప్పుడెందరు చనిపోయిరో, ప్రయాణీకులు పడవలలోనికి చేర్చబడిన తరువాత ఆబోట్లు మునుగుటచేత యెందరు చనిపోయిరో తెలుప సాధ్యములేదు. చావకుండ బ్రదికినవారిని రెండు బ్రిటిషు డిస్ట్రాయర్లు ఎక్కించుకొనెను. మరియొక స్వీడిష్ పడవగూడ కొందరి నెక్కించుకొనెను. ప్రస్తుతము 125 మంది ప్రయాణీకులు, నావికులు యేమైరో తెలియకున్నది. వీరిలో కొందరు స్వీడిష్‌పడవలో నుండవచ్చును. అథీనియా ఓడమీద తుపాకులు లేకుండెను. తుపాకులు పెట్టుటకు పైభాగము బలపరుపబడి యుండలేదు. అని చర్చిలుగారు చెప్పిరి. (రూటరు)

పంజాబునుంచి ఖాష్కరులను రానియ్యగూడదు

సంయుక్త రాష్ట్రములో జిల్లా మేజిస్ట్రేటుల కుత్తరువు

లాహోరు, సెప్టెంబరు 6:—

పంజాబు సరిహద్దు దాడి సంయుక్త రాష్ట్రములోకి ఖాష్కరులు ప్రవేశించకుండా తగిన చర్యలు తీసుకోవాలని తమ జిల్లా మేజిస్ట్రేట్లకు, సంయుక్త రాష్ట్ర ప్రభుత్వమువారు గట్టిగా ఉత్తరువు చేశారు.

ఖాష్కరు నాయకుని సంయుక్త రాష్ట్రములోకి రాకుండా నిషేధించి నప్పటినుండి ఖాష్కరులు రాష్ట్రములో ప్రవేశించడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. (అ. ప్రె.)

బొంబాయి అసెంబ్లీ కౌన్సిలు సమావేశ సమాప్తి

బొంబాయి, సెప్టెంబరు 6 —

బొంబాయి అసెంబ్లీ సమావేశం కౌన్సిలు సమావేశం సమాప్తమైనట్లు ప్రభుత్వప్రకటన తెలుపుచున్నది. (అ. ప్రె.)

సార్వభౌముడు సైనికదుస్తులు ధరించుట

జర్మనీలో కరపత్రములు వెదజల్లినందుకు అంగీకారము

ఆంగ్ల దేశముయొక్క ఆర్థికసౌష్ఠవము

లండను, సెప్టెంబరు 6:—

సార్వభౌముని గృహపరిచారకు లందరును సైనికదుస్తులుధరింపవలెనని సార్వభౌముడు ఉత్తరువులు గావించెను. యుద్ధము ప్రారంభమైనప్పటినుండియు సార్వభౌముడు సైనికదుస్తులుధరించుచుండెను. మాస్కోకు ఆంగ్లసైనిక రాయబార వర్గనాయకుడుగావెళ్లిన అడ్మిరల్ సర్ రెజినాల్డు ఎర్నిల్‌డ్రక్సుగారికి నేడు సార్వభౌముడు దర్శన మిచ్చెను.

నేడు సార్వభౌముడు రాయల్ ఎయిర్ ఫోర్సు ఫైటర్ కమాండ్ కార్యాలయమును దర్శించెను. ఈ కార్యాలయమునుండియే ఆంగ్ల దేశరక్షణము కొనసాగింపబడుచున్నది. యుద్ధము ప్రారంభమైనతరువాత సార్వభౌముడు యుద్ధకార్యాలయములను వీక్షించుట కిదియే ప్రథమము.

జర్మనీలో కరపత్రములు వేయుట

రాయల్ ఎయిర్ ఫోర్సువిమానములు జర్మనీలోనికి వెళ్లి అనేక లక్షల కరపత్రములు వెదజల్లెనని పాశకులకు తెలిసియే యున్నది. ఆంగ్ల విమానములు సాహసించి యిట్లుచేసినందుకు ప్రజలు చాల సంతోషించుచున్నారు. చాల పత్రికలు ఈ పనికి అధికారులను పొగడుచు సంపాదకీయములను ప్రచురించినవి. డెయిలీఎక్స్‌ప్రెసు పత్రిక యిట్లు వ్రాయుచున్నది:—

"జర్మనీ టార్పెడోవలన ఆథీనియా స్టీమరు మునిగిపోవుచున్న సమయమున రాయల్ ఎయిర్ ఫోర్సువారు జర్మనీలోనికి వెళ్లి చరిత్రలో నిదివరకెన్నడును కనివిని యెరుగనిప్రచారము గావించిరి. జర్మనీ ఛాన్సెలరు హిట్లరు చెప్పిన అబద్ధములను జర్మనుప్రజలకు తెలియజెప్పుటకును నిజమును జర్మనీ ప్రజలకు తెలియజేయుటకును ఆంగ్ల విమానములు 60 లక్షల కరపత్రములను జర్మనీలో వెదజల్లెను. ఇందువిషయమై న్యూస్‌క్రానికలు గూడ ఒక వ్యాసమువ్రాయుచు నిట్లు చెప్పుచున్నది. ఆంగ్లదేశమునకు ఈ యుద్ధము సవ్యముగానే ప్రారంభమైనది. పూర్వ యుద్ధములకును ఈ యుద్ధమునకును చాల వ్యత్యాసము కలదు. ఈ యుద్ధము సిద్ధాంతములపై చేయబడుచున్నది. దుర్భరమగు నాజీ ప్రభుత్వ నిరంకుశత్వమును ప్రతిఘటించి అశేష ఆంగ్ల జర్మను ప్రజలు శాంతి, స్వాతంత్ర్యములపై చేయుచున్న యుద్ధమిది.

కళాశాలల యేర్పాటులు

యుద్ధమువలన విజ్ఞానమునకు హానికలుగకుండ చేయబడుచున్నది. యుద్ధమునకు పిలువబడనివారికిని, పిలువబడదగనివారికిని పాఠములు చెప్పబడునని కేంబ్రిజ్జిలో నేడు ప్రకటింపబడెను. చాల కళాశాలలలో లండను ఆసుపత్రులనుండి పంపివేయబడిన వైద్యవిద్యార్థులు తమవిద్యను అభ్యసించుదురుదురు. యుద్ధసమయమున గూడ విద్యనేర్వవలసిన అవశ్యకతను వైస్రాయిస్సెలరు స్పష్టము చేసెను.

ఆంగ్ల దేశ ఆర్థికసౌష్ఠవము

స్టాక్ ఎక్సుచేంజి మంగళవారము తెరువబడెను. ఆంగ్ల దేశము ఆర్థికముగా సౌష్ఠవముగానున్నదని సుప్రసిద్ధపత్రికయగు ఫైనాన్షల్ బ్రూగ్ వ్రాయుచున్నది. యుద్ధసమాపత్తినుండి యుద్ధస్థితికి వెళ్లునప్పుడు ఒడిదుడుకు లేమియు లేకుండెననియు, చక్కగా కంటెవెట్టిన బండివలె ఆంగ్ల దేశ ఆర్థికవిధానము నడుచుచున్నదనియు పత్రిక వ్రాయుచున్నది. ధరలను నియమించుటకు, ప్రజలకు వస్తువులు సప్లయియగునట్లు చూచుటయు అధికారుల ఉద్దేశ్యమైనట్లు పత్రిక వ్రాయుచున్నది. (రూటరు)

వైస్రాయికి జయపూరు మహారాజు తంతి

స్వయంగా యుద్ధంలో పాల్గొంటారు

యుద్ధసహాయ తంతివార్తలు వైస్రాయికి చేరుతున్నయి

జయపూరు, సెప్టెంబరు 6:—

యుద్ధంలో స్వయంగా పాల్గొనడానికి సంసిద్ధత తెలుపుతూ జయపూరు మహారాజుగారు వైస్రాయికి వర్తమానంపంపారు. అనుమతించేటట్లయితే, గత వర్షం వేసవికాలంలో లండనులోఉన్నప్పుడు తమకుసంబంధమున్న రైఫుగార్డు రెజిమెంటులో పనిచెయ్యటం నీకిక సంకల్పం, వీరి సైన్యాన్నీ సంస్థానంయొక్క సంపదనూ యుద్ధ వినియోగార్థం, సార్వభౌముని కిదివరకే వాగ్దత్తం చేశారు.

క్వెట్టా, సెప్టెంబరు6:—

కాలట్ లాస్బెల్లా సంస్థానాల అధిపతులు గూడా వైస్రాయిగారికిటువంటి సందేశాలు పంపారు. వైస్రాయిగారు కృతజ్ఞత తెలుపుతూ జవాబిచ్చారు.

అడవిజాతుల నాయకులుగూడా యుద్ధంలో సహాయం చేస్తామని ఇండియాప్రభుత్వ ప్రతినిధియైన బెలుచిస్తాను ఏజెంటుతో చెప్పారు. (అ. ప్రె.)

యుద్ధ సమయమున లండను స్థితి

పత్రికలవారు పుటలను తగ్గించుచుండుట

వివాహములు చేసుకొనుటకు మిథునము లెగబడుచున్నారు

లండను, సెప్టెంబరు 5:—

యుద్ధసమయమగుటచే లండనుపత్రికలు పగమునకు పగముపుటలు తగ్గించినవి. అద్దె మోటారులు కర వసుచున్నవి. ఎక్కడనైన అగ్నిప్రమాదములు జరుగుచో నుపయోగించుటకు వీనిని ప్రత్యేకించుచున్నారు. పైన ఆకసమునందు వందలకొలది బెలూనులు పొదరసపుటుడ్లవలె ప్రకాశించుచున్నవి. ఈ 8½ రోజులలో 6,50,000 బడిపిల్లలును, ముందు వెలుపలికి గైకొనిపోబడవలసినవారును పేచీలుగాని ఉపద్రవములుగాని లేకుండ సురక్షితమగు నితరస్థలములకు గొంపోబడిరి. 20 వేల నాలంటీరులు విసుకు విరామము లేకుండ సహాయము చేసిరి. వివాహములు చేసుకొనుటకుగాను యువతీయువతులు యెగబడుచున్నారు. గతయుద్ధములో వివాహములు చేసుకొనదలచినవారికంటె యిప్పుడు సంఖ్య యెక్కువగానున్నది. వివాహము చేసుకొనుటకుగాని, విడాకులకును నోటీసిచ్చుటకుగాని ప్రతి రిజిస్ట్రారు ఆఫీసులోను చాలమంది కనిపెట్టుకొనియున్నారు. ప్రత్యేక లైసెన్సులకు అనేకదరఖాస్తులు వచ్చినవి. తమపేర్లు, చిరునామాలు రిజిష్టరు చేయించుకొనుటకు అసంఖ్యాకులగు జర్మను ప్రజలును, ఆస్ట్రియా ప్రజలును పోలీసుస్టేషనులయెదుట వేచియున్నారు. ఉత్తరువులేకుండ అక్కడినుండి 5 మైళ్లు మించి వారు పోవీలులేదు. జెస్కులు రిజిస్టరు చేయించుకొనవసరములేదని అధికారులు నోటీసులు అంటించియున్నారు.

స్త్రీవాలంటీర్లు

యుద్ధములో చేరి పనిచేయుటకై దరఖాస్తులు పెట్టుటకు వెస్టుమినిస్టరులో స్త్రీల వాలంటీరు సర్వీసను కార్యాలయమునందు చాల మంది బాలికలు మూగుచున్నారు. వారిలో చాలమంది దుకాణములలో పనులుచేయు బాలికలు. దుకాణములవారు తమ వ్యాపారము తగ్గించుచుండుట చేత వీరు యితరపనులు చూచుకొనవలసినవారైరి. సేనలో చేరుటకు దరఖాస్తులు విపరీతముగా వచ్చుచున్నవి. స్త్రీల ఆక్సిలరీ ఎయిర్ ఫోర్సు యుద్ధమునకు తయారైన స్థితిలో నున్నది. దానిలో 25 వేలమందియున్నారు. స్త్రీలు వంటలక్కలుగాను, బంట్రోతులుగాను, సమాస్తాలుగాను, సామగ్రిని చూచుకొనువారుగాను, సప్లయిడ్రైవర్లుగాను, దుస్తులు తయారుచేయువారుగాను, ప్రాథమికచికిత్స చేయువారుగాను కావలసియున్నారు.

భారతీయ ఐచ్ఛికచికిత్సాదళము

భారతదేశమువారు, స్ట్రెయిట్సు సెటిల్‌మెంట్లవారు, బ్రిటిషు మలయాస్టేట్లవారితో గూడిన ఐచ్ఛిక చికిత్సాదళము (వాలంటీర్ ఆంబులెన్సు సర్వీసు) ను నిర్మించుటకు లండన్ కౌంటీ కౌన్సిలువారు అంగీకరించిరి. (రూటరు)

ఆస్ట్రేలియా యుద్ధసంసిద్ధత

ఆస్ట్రేలియా దేశపు సేన 78,000 తడవకు 10 వేల చొప్పున తర్ఫీదుకై పిలువబడుదురని ఆర్. జి. మెన్‌జీస్‌గారు చెప్పిరి. యుద్ధకార్యాలయములయందు వీరు శిక్షణముపొందినమీదట రక్షణీయమగు స్థలములయందు నియోగింపబడుదురు. ప్రతి జట్టు 16 రోజులవరకు యుద్ధకార్యములయందు తర్ఫీదుచేయబడుదురు. ఈ కాలపరిమితి తరువాత హెచ్చింపబడవచ్చును. అవసరమనుచో ప్రతివారు యుద్ధములో చేరవలెను నియమము తరువాత విధించబడును. (రూటరు)

కెనడాలో సైనికులను చేర్చుట

టొరాంటో, సెప్టెంబరు 6 —

సైనిక పటాలములన్నియు, యుద్ధమునకు తగినట్లు తమ సంఖ్యలను వృద్ధిచేసుకొనుచుండుటచేత రిక్రూటింగు ఆఫీసులు అనగా సైనికులుగా చేర్చుకొనుట కేర్పరుపబడిన స్థలములు జనసమూహములచే నిండియున్నవి. (రూటరు)

తేయాకుధరలు నిర్ణయింపబడుట

లండను, సెప్టెంబరు 5:—

తేయాకుధరలు నిర్ణయించుటకును, విదేశముల నుండి దిగుమతియగు తేయాకు వ్యాపారమును నియమించుటకును ఉత్తరువులు జారీచేయబడినవి. ఆంగ్లదేశములో ప్రస్తుతమున్నట్టియూ, ఆంగ్లదేశములోని కికముంచురాగలట్టి తేయాకు సరుకును ఫుడ్ డిపార్టుమెంటువారు తమవశము గావించుకొనుచున్నారు. గతవారాంతమున ధర లెంతగా నుండెనో అంతకంటె తేయాకుధర హెచ్చుగా నుండరాదు విధింపబడినది. (రూటరు)

కాంగ్రెసు సోషలిస్టు పార్టీ

కార్యసంఘ సభ

లక్నో, సెప్టెంబరు 6: —

భారత కాంగ్రెసు సోషలిస్టు పార్టీ కార్యసంఘసభ లక్నోలో యీవాళ మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంకాలం 6 గంటల దాక ఆచార్య నరేంద్రదేవుగారి అధ్యక్షతక్రింద జరిగెను. ఈవాళ రాత్రి 8½ గంటలకు మళ్లీ కార్యసంఘసభ జరుగనుంది. మోహనాలీ జయప్రకాశనారాయణ, మున్షీ అమదుదాసు మోహనలాలు గౌతమ్, డాక్టరు జడ్. ఎ. అహమదు, సజ్జాదు జహీరు తోగీళ చంద్ర ఘటర్జీ గార్లు మొదలైనవారు సభకు వచ్చారు. ప్రస్తుత విషమస్థితిని గురించి చర్చ జరిగింది.

(యు: ప్రె.)

జర్మనీ నావలపై బ్రిటిష్ బాంబులు

అనుకొన్నదానికంటె జర్మనీకి యెక్కువనష్టము కలిగెను

3 ఓడలు నాశమగుట

లండన్, సెప్టెంబరు 6:—

జర్మనీ సముద్రములో జర్మన్ నౌకలపై రాయల్ ఏయిర్ ఫోర్సు వారు గావించియుండిన విమానదాడివలన జర్మనీ నౌకలకు వెంటనే నమకొన్న నష్టముకంటె ఎక్కువనష్టము కలిగెనని నమ్ముటకు కారణములు కలవు. ఆయుధసహితములగు జలాంతర్గాములుగా మార్చబడగిన 3 జర్మన్ ఓడలు అట్లాంటిక్ మహాసముద్రమున నాశముచేయబడినవి. నాని యందలి నావికులు రక్షింపబడిరి. నీటిలో మైనులు అనగా శత్రునావలను ముంచుసాధనములు వేయబడెనని జర్మన్ ప్రభుత్వమువారు ప్రకటించిరి. ఇందువలన రెండు తటస్థదేశములనౌకలు, చేపలుపట్టు డేనిషుపడవ ఒకటి, గ్రీసువారి వాణిజ్యనౌక యొకటి మునిగిపోయెను.

శత్రుజలాంతర్గాముల నాశమునుగూర్చి వార్తలు ప్రకటించుట ఉచితముకాదని నౌకాకార్యాలయమువారు తెలుపుచున్నారు. ఇట్టివార్తలు ప్రచురింపబడనంతమాత్రమున బ్రిటిషువారికి జయములు కలుగుచుండుట లేదని యూహింపరాదు. చెప్పదగిన విషయములున్నప్పుడు నౌకాకార్యాలయమువారు వానిని తప్పక చెప్పెదరు.

ఆర్థికముగా శత్రువును క్రుంగదీయుట అత్యవసరమనుచర్యయని గ్రహింపబడుచున్నది. అయినను, తటస్థదేశములకు న్యాయముగా కావలసిన సరుకు విషయమై గమనింపబడును.

(అ. ప్రె.)

దేశరక్షణ ఆర్డినెన్సు

భారతశాసన సభ్యులసవరణలు

హైకోర్టుకు అప్పీలు చెయ్యటాని కవకాశం

సిమ్లా, సెప్టెంబరు 6—

డిఫెన్సు ఆఫ్ ఇండియా ఆర్డినెన్సును భారత శాసనసభలో బిల్లురూపంగా ప్రవేశపెడుచున్నారు. శుక్రవారం చర్చకు వస్తుంది. సేవ నలిస్టు పార్టీవారు తేనున్న సవరణలలో చాల ముఖ్యమైన సవరణ హయికోర్టులో అప్పీలు చేసుకోటాని కవకాశం కల్పిస్తున్నది. బిల్లులోని మరతులకు విరుద్ధంగా ప్రవర్తించినందుకు 5 ఏళ్లకంటె ఎక్కువ కాలం స్పెషల్ డిబ్యూషల్ ఖైదు విధిస్తే, హైకోర్టుకు అప్పీలు చేసుకోటానికి ఈ సవరణ ప్రకారం వీలుంటుంది. బిల్లు ప్రకారం నేరాలైన చర్యలను విచారించటానికి బిల్లు ఒక స్పెషల్ ట్రిబ్యునలును అనగా ఒక ప్రత్యేక విచారణసంస్థను సృష్టిస్తున్నది.

క్రొత్తఢిల్లీలో ఒక చిత్ర ప్రదర్శనశాల; అంతు ప్రదర్శనశాల, అఖిలభారతి మ్యూజియం, ఏర్పాటుచెయ్యవలసినవి యామీనా భానుగారి తీర్మానాలు కోరుతున్నయి.

సిమ్లాను పంజాబు ప్రభుత్వంవారి చేతిలోనుంచి ఇండియా ప్రభుత్వంవారు తీసుకుని ప్రస్తుతమున్న మ్యునిసిపాలిటికి బదులు అనధికారసభ్యులధిక సంఖ్యగా ఉండేటటువంటి మ్యునిసిపాలిటిని ఏర్పరచాలని, ఆ మ్యునిసిపాలిటికి అధ్యక్షునిగా రాష్ట్ర) ప్రభుత్వంక్రింద గాని, ఇండియాప్రభుత్వం క్రింద గాని ఉద్యోగం చేసే అతనిని గాకుండా అధ్యక్ష కార్య నిర్వహణం తప్పితే ఇతర పని ఏమీ లేనిరీతిగా ప్రతినెలా జీతమిస్తూ ఎవరి సేవా నియమించాలనీ యామీనా భానుగారొక తీర్మానం చర్చకు తెస్తారు.

ఇతర రాష్ట్రాలవలె బెలుచిస్థానానికి రాష్ట్రీయ స్వాతంత్ర్యం ప్రసాదించాలనీ ఫస్టుగ్రేడు కాలేజి ఒకటి కట్టించాలనీ సుయా సర్దారు జి. బి. రాయిగార్ల తీర్మానాలకోరకు. (అ ప్రె)

రేడియో లైసెన్సులు

జూలైమాసంలో అభివృద్ధి

న్యూ ఢిల్లీ, సెప్టెంబరు 6:—

రేడియో లైసెన్సులు ఇచ్చుటలో జూలైమాసంలో క్రమమైన అభివృద్ధి సాగినది. 6390 లైసెన్సులు ఇవ్వబడినవి. ఇందులో 2678 క్రొత్తవి. ఇండియాలో బ్రాడ్‌కాస్టింగు పెట్టినది మొదలు ఆ మాసానికి ఇది పెద్ద సంఖ్య. అఖిలభారత రేడియోవారి క్రొత్త స్టేషనులు ఏర్పరుచుటవల్ల ఫలితం కనుపడుచున్నది.

1939 జూలై ఆఖరున అమలులో నుండిన లైసెన్సుల మొత్తం సంఖ్య 78,236,193 జూలై ఆఖరున వాటిసంఖ్య 56,571.

డక్కాలో క్రొత్త 5 కి 8లోటువా నిరాడియం లేవు. ట్రాన్సుమిట్టరు పూర్తియగుచున్నది. 16-12-1939 న తెరవబడునని అనుకొనబడుచున్నది. (అ. ప్రె)

ఆంగ్ల దేశమునకు అల్సేషియరు సహాయము

సైన్యములో చేరుటకు ప్రజల ఉత్సాహము

లండను, సెప్టెంబరు 6:—

ఉత్తర ఐర్లెండు ప్రధానమంత్రి ఈ క్రింది ప్రకటనము గావించెను:—

ఆంగ్ల దేశములోని ప్రజలు తమ విధ్యుక్తమును యెంత బాగుగా గ్రహించిరో అల్సేషియరు ప్రజలుగూడ తమ విధ్యుక్తము వంతబాగుగా గ్రహించియున్నారు. ఆంగ్ల దేశము తప్పని సరిగా చేయవలసివచ్చిన యుద్ధములో పాల్గొనుటకు ఆంగ్ల దేశప్రజలతోబాటు అల్సేషియరు ప్రజలును అహమహమికజూపుచున్నారు. ఇంతకుపూర్వము ఆంగ్ల దేశమునం దికరప్రాంతములతోబాటు అల్సేషియరుగూడ మనుష్యులను పంపుచుండెను. ఏనాడు యిప్పుడు క్రొలడిరోజులనుండియు సైన్యములో చేరుటకు ప్రజలు విస్తారముగా మూగుచున్నారు. దౌర్జన్యమును ప్రతిఘటించి ఋజుమార్గమును ప్రతిష్ఠించుటకు పోరియుండినవారు మరల స్వాతంత్ర్యపోరాటమున అసంఖ్యాకులుగా చేరుటకు సిద్ధముగానున్నారు. ఆంగ్ల దేశమెప్పుడు కోరినప్పుడు, ఎంతమంది కావలెనన్న అంతమంది యుద్ధములో చేరగలరని యింగుమూలకముగా తెలుపుచున్నారు. (రూటరు)

విమానదళపు రిజర్వును సృష్టిచేయుట

మరియొక ఆర్డినెన్సు

బొంబాయిలో జర్మను కంపెనీల వ్యాపార నిషేధం

యుద్ధసంరక్షణ చర్యలు

సిమ్లా, సెప్టెంబరు 6:—

విమానదళానికి సంబంధించిన వాలంటీర్ల రిజర్వును వక దానిని సృష్టిచేసేటట్లు, రిజర్వులో ఉన్న సైనికుల కట్టుబాటుకు సంబంధించిన ఆర్డినెన్సు తెలుపుతున్నది. ఇది ఏడవ ఆర్డినెన్సు. దీనిని ఇవ్వాళ ప్రకటించారు. ఇండియా ప్రభుత్వంవారికముందు నిర్ణయించే లేదీనుండి ఇది అమలుకు వస్తుంది. రిజర్వు సైనికుల కట్టుబాటుకు, పరిపాలనకు తగిన నిబంధనలు చెయ్యడానికి ఇండియా ప్రభుత్వంవారి కధికారం ఇయ్యటం ఈ ఆర్డినెన్సు సంకల్పం. రిజర్వు అంటే ఉత్తమయాలలో ఏమీ పనిలేక యుద్ధసమయంలో సైనిక కార్యాలకు ప్రభుత్వం పిలువనంపే వారి సమూహం.

రిజర్వు అధికారులను పిలిపించుట

రెగ్యులర్ రిజర్వు అధికారులను సయిన్యంలో పని చెయ్యరలసిందని సభాయుక్తుడైన వైస్రాయి ఉత్తర్వు చేసినట్లు గెజెటు ప్రకటన తెలుపుతున్నది.

జర్మనుకంపెనీల వ్యాపారనిషేధం

బొంబాయి, సెప్టెంబరు6:—

పరిపాలకవర్గంలో జర్మనులున్న కంపెనీలనూ, జర్మనీతో సరాసరి వ్యాపారం చేస్తున్న కంపెనీలనూ వ్యాపారం పూర్తిగా ఆపివెయ్యవలసిందనీ, వ్యాపారం చెయ్యగూడదనీ బొంబాయి నగరంలో ఉత్తర్వు చేశారు. ఈ ఉత్తర్వు బొంబాయినగరంలో ఉన్న సుమారు 30 కంపెనీలకు వర్తిస్తున్నది. ఈ కంపెనీల వస్తుసముదాయం ఉన్నదేమో అనే అనుమానంతో వాటి నిడ్డంసలను, ఇతరచాట్లను బొంబాయి సర్కిలులో శత్రుకంపెనీల డెప్యూటీ కంట్రోలరుగారు మూసివేసి సీలువేశారు.

బొంబాయి నగరంలో జర్మను స్త్రీలను చాలా విధినిషేధాలక్రింద ఉంచుతున్నారు. 200 మంది జర్మను స్త్రీలు ఇవ్వాళ విదేశీయుల రిజిస్ట్రేషను కార్యాలయానికి హాజరైనారు.

కరాచిలో దీపాలార్పుట

శత్రువిమానదాడి ప్రారంభమవుతుందనగానే, శత్రువిమానాలకు ఏకట్టడం ఎక్కడ ఉన్నదో సరి తెలియకుండా వెంటనే దీపాలార్పటం అవసరం. కరాచినగరం ఇందుకు సిద్ధంగా ఉన్నదా లేదా అని పరిశీలించటానికి దీపాలార్పి చూశారు. హెచ్చరిక వినపడగానే విద్యుద్దీపాలన్నీ ఒక్కమాటుగా ఆరిపోయినవి.

దీపాలార్పనివారిని వెంటనే దీపాలార్పవలసిందని పోలీసువారు 23 గురు వార్డెనులతో వచ్చి హెచ్చరించారు. రేవులో దీపాలతో నెలలసుతున్న స్టీమరులకు హెచ్చరిక తెలుపగానే దీపాలార్పి వేసినయి. (అ. ప్రె)

అబిసీనియాకు క్రొత్త తపాలారేట్లు

సిమ్లా, సెప్టెంబరు 6:—

అబిసీనియాకు పంపే పార్సెలులకు తపాలారేట్లు ఈక్రిందివిధంగా మార్చారు. రెండు పౌండ్లకంటె ఎక్కువ తూకంలేనివాటికి 2 రూపాయలు, 3 పౌండ్లకంటె ఎక్కువ తూకంలేనివాటికి 2-14-6 రూపాయలు, 7 పౌండ్లకంటె ఎక్కువ తూకంలేనివాటికి 3-6-6 రూపాయలు. 11 పౌండ్లకంటె ఎక్కువ తూకంలేనివాటికి 3-15-0 రూపాయలు. 20 పౌండ్లకంటె ఎక్కువతూకం లేనివాటికి 6-0-6 రూపాయలు.

(అ. ప్రె

భారతకాంగ్రెసు కార్యసంఘసభ

బాబు రాజేంద్రప్రసాదుగారు రాజాలరు

ప్రస్తుతసమయంలో ఇండియాలో ప్రజలందరు ఐకమత్యంగా వుండడం మిక్కిలి అవసరం

మౌలానా అబులుకలాం అజదు, మౌలానా నూరుద్దీను బెహారిగార్ల ప్రకటన

మౌలానా అబులుకలాంఅజదుగారి ప్రకటన

కలకత్తా, సెప్టెంబరు 6:—

"ప్రస్తుతసమయంలో యిండియాలో ప్రజలందరూ ఐకమత్యంగా వుండడం మిక్కిలి అవసరం. అన్ని రాజకీయపక్షాలవారున్ను అన్ని మతాలవారున్ను యేకీభవించి పనిచెయ్యాలి. బ్రిటను పోలండు ఫ్రాన్సు మొదలయిన దేశాలకున్ను జర్మనీదేశానికిన్నీ అయిరోపాఖండంలో యిప్పుడు కొత్తగా యుద్ధం ప్రారంభంకావడం వల్ల ఇండియాలో చాలా సున్నితమైన స్థితి యేర్పడింది. భారతదేశం ప్రజాపరిపాలనగల దేశాలపట్ల సానుభూతినికలిగివున్నది. రాజకీయంగాను మతసమయకంగానుకూడా ప్రజలలో గాఢతమమైన ఐకమత్యం కలిగితేగాని కార్యసాధ్యంకలదు. ఇండియాలో జాతీయవాదులలో అయికమత్యంలేకపోవడం జాతీయోద్యమం ప్రారంభమైనప్పటినుంచీకూడా వుంది. జాతీయోద్యమం కొనసాగకపోవడానికి యిదే ముఖ్యకారణం కాబట్టి మిక్కిలి గొప్పదైనయీలోపమును తొలగించడానికి మనం ఇప్పుడు మిక్కిలి గట్టిప్రయత్నం చెయ్యక తప్పదు. భారతదేశంలో కలిగిన అధికమైన జాతీయప్రబోధాన్ని బట్టి చూస్తే యిది అసాధ్యమైన పని కాదు. ప్రస్తుతకాలాన్ని బట్టి దీని కిప్పుడు అత్యధికమైన ప్రాముఖ్యం కలిగింది. కాబట్టి దేశీయులందరూ యిదివరకు కలిగిన అభిప్రాయభేదాలన్నిటినీ పూర్తిగా వదిలివేయాలి. మందు జరగవలసిన కర్తవ్యమును యేకగ్రీవంగా నిర్ణయించి అయికమత్యంగా ప్రకటించాలి. ఆ నిర్ణయం యేలాటిదైనాకూడా సరే, అది యేకగ్రీవమైనదిగా వుండడమే ముఖ్యతమమైన విషయం. ఏపని చేయదలచుకొన్నా దేశీయులందరూ కలిసి యే చెయ్యాలి. ప్రస్తుతసమయంలో సరియైన నిర్ణయంకోసం ఐతకడంలో భిన్నాభిప్రాయాలను కలిగివుండడంకంటె పొరపాటు నిర్ణయంచేయడంలో అందరూ యేకీభవించడమే చాలామంది.

ఈ నెల 8 వ తేదీని వార్ధాలో భారతకాంగ్రెసు కార్యసంఘసభ జరుగుతుంది. ఆసభకు నేనువెళుతున్నాను. ఇటుపైని మనంచేయవలసిన పనిని నిర్ణయించడంమాత్రమేకాకుండా ఆదేశంలో ప్రజలలో మిక్కిలి అధికమైన అయికమత్యముకలగడానికి తగినపద్ధతినికూడా నిర్ణయించడంకూడా ఆసభలో జరగాలనే పట్టుదలతోనే నేను వార్ధా వెళుతున్నాను." అని భారతకాంగ్రెసు కార్యసంఘసభ్యులలో ఒకరైన మౌలానా అబులుకలాంఅజదుగారు ప్రకటించారు.

(అ. ప్రె.)

కాంగ్రెసు కార్యసంఘసభకు సభ్యులరాక

మహాత్మగాంధి, పటేలు, కృపాలినీగార్లు వార్ధాకు బయలుదేరుట

ఢిల్లీ, సెప్టెంబరు 6:—

ఈవారాన్న సాయంకాలం గ్రాండుట్రంకు ఎక్స్‌ప్రెసులో గాంధిమహాత్ముడున్ను, వల్లభాయి పటేలుగారున్ను భారతకాంగ్రెసు కార్యదర్శి ఆచార్యకృపాలినీగారున్ను భారత కాంగ్రెసు కార్యసంఘసభ నిమిత్తం వార్ధాకు బయలుదేరారు.

భా. కాం. కార్యసంఘసభకు రాజేంద్రప్రసాదుగారు రాజాలరు

ఈ నెల 8 వ తేదీని వార్ధాలో జరుగనున్న భారతకాంగ్రెసు కార్యసంఘసభకు భారతకాంగ్రెసు అధ్యక్షుడు రాజేంద్రప్రసాదుగారు రాజాలరని తెలిసింది. రాజేంద్రప్రసాదుగారికి ఆరోగ్యం సరిగాలేదని తెలిసినందున గాంధిమహాత్ముని కార్యదర్శి మహాదేవదేశాయిగారు రాజేంద్రప్రసాదుగారినిచూడడానికి యీవారాన్న ఢిల్లీనుంచి రాంచీవెళ్లారు. (అ. ప్రె.)

భా. కాం. కార్యసంఘసభకు కలకత్తా నాయకులరాక

కలకత్తా, సెప్టెంబరు 6:—

భారతకాంగ్రెసు కార్యసంఘసభ్యులైన డా॥ ప్రఫుల్ల చంద్రఘోషు, డా॥ బిధానుచంద్రరాయిగార్లు కలకత్తానుంచి వార్ధా వెళతారు. ఘోషుగారు యీవారాన్న వార్ధా వెళ్లారు. రాయిగారు రేపు వెళతారు.

విడుదలచేయబడిన రాజకీయఖైదీలు వార్ధావెళ్లుట

యుద్ధనిమయంలో భారతదేశ రక్షణం నిమిత్తం విశేషాయులు చేయవలసిన పనినిసరించి మహాత్మునితో మాట్లాడడానికి యిటీవలనే విడువల చేయబడిన రాజకీయ ఖైదీలు సురేంద్రనాథఘోషు, హరకుమార చక్రవర్తి, డా॥ భూపేంద్ర నాథదత్తు, మనోరంజనగుప్తగార్లు రేపు కలకత్తా నుంచి వార్ధావెళతారు. (యు. ప్రె.)

కాంగ్రెసు సంఘం తీర్మానాలు

నిరసించినవారిపైని చర్య

ఈసారికి వారిని మందలించి వదలివేయుట

పూనా, సెప్టెంబరు 6:—

'మహారాష్ట్రంలో 8 మంది కాంగ్రెసువారు జూలై నెల 9 వ తేదీని జరిగిన సభలో భారతకాంగ్రెసుసంఘంవారి తీర్మానాలను నిరసించినందులకు సమాధానం చెప్పవలసిందని రాష్ట్రీయ కాంగ్రెసు అధ్యక్షుడు ఎన్. వి. గడ్గిలుగారు వారికి వ్రాశారు. వీరందరూ జవాబులువ్రాశారు.

"భారతకాంగ్రెసు సంఘంవారి తీర్మానాలకు మహారాష్ట్రంలో ప్రాతికూల్యం నామమాత్రంగానే వుందిగాని ప్రబలంగా లేదు. ప్రస్తుతస్థితిలో కాంగ్రెసువారిలో మనస్థాపాలు కలుగగూడదు. కాబట్టి యీపారికి వీరిని మందలించివదలివేస్తున్నాను." అని అధ్యక్షుడు ప్రకటించాడు.

(అ. ప్రె.)

ఎక్స్‌ప్రెసు డెలివరీ పద్ధతి

శాశ్వత మొనరించుట

సిమ్లా, సెప్టెంబరు 6:—

అరిజస్టర్డు లెటర్లకు మాత్రమే కాకుండా బుక్ పాకెట్లకు కూడా ఎక్స్‌ప్రెసు డెలివరీ పద్ధతిని ఏడాదిపాటు ప్రవేశపెట్టారు. ఆపద్ధతిని శాశ్వతంచేసినట్లు ప్రభుత్వ ప్రకటన తెలుపుతున్నది. తంతి తపాలాశాఖలో 28 బి. 54 ఎ. క్లాజులలో తెలిపిన నిబంధనలకు లోబడి బుక్ పాకెట్లను ఎక్స్‌ప్రెస్ డెలివరీకి పంపవచ్చు. (అ. ప్రె.)

బీహారు ప్రభుత్వము

రాంచి, సెప్టెంబరు 6:—

బీహారు ప్రభుత్వమువారు ఈ వారం ఆఖరున పాట్నాకు తిరిగి వెళ్లుతున్నారనిన్నీ, అన్ని కార్యాలయములు వచ్చే సోమవారం నాడు పాట్నాలో తిరిగి తెరవబడునని తెలుస్తున్నది. (అ. ప్రె.)

ధరలు పెంచుట

మదరాసు ప్రభుత్వం హెచ్చరిక

మదరాసు, సెప్టెంబరు 6:—

మదరాసు ప్రచురణశాఖ మంత్రిగారు యీ దిగువరీతి ప్రకటించుచున్నారు:—

గతకొలది రోజులలో రాష్ట్రమునందు పెక్కుభాగములందు ప్రజలకు ముఖ్యముగా అవసరమగు తినుబండారములు, వస్తువుల ధరలు పెంచబడినట్లు, అందువలన ప్రజలకనవసరమయినభయము కలుగుచున్నట్లును ప్రభుత్వంవారికి తెలియజేయబడెను. ఏవస్తువుధరగాని తగ్గించుటకు అవసరంలేదు. ముఖ్యంగా ఆహారపదార్థముల ధరలు పెంచుటకు ఏమీ అవకాశంలేదు. అంతర్జాతీయ పరిస్థితుల అవకాశములగైకొని కొందరు వర్తకులు లాభముదోచుకొనవలెననిచేయుచున్న పనిని ప్రభుత్వమువారు తీవ్రముగ నిరసించుచున్నారు. ఈదేశానికి యింకా నిజంగా యుద్ధంవలన ప్రమాదం కలుగందే, అన్యాయమును అనవసరమునను ఈ చర్యగైకొను వ్యామోహమును రాష్ట్రమునందున్న వర్తకులందరును వదలికొందురని ప్రభుత్వమువారు నమ్ముచున్నారు. లేకున్న ప్రభుత్వమువారు ఇండియారక్షణ ఆర్డినెన్సునిబంధనల ప్రకారంగల అధికారముల ననుసరించితీవ్రచర్య గైకొనవలసి వచ్చును.

బొంబాయి ప్రభుత్వచర్య

ధర లమితంగా పెంచినచో ప్రజలు పోలీసుకు తెలియజేయగోరుట

బొంబాయి, సెప్టెంబరు 6—

బొంబాయి ప్రభుత్వంవారు యీదిగువ ప్రకటన గావించుచున్నారు—రాష్ట్రమునందు ముఖ్యంగా బొంబాయినగరమునందు వర్తకులు అమితలాభములు పొందుటకు ధరలు పెంచుతున్నారని తెలియుటకు విచారమగుచున్నది. ప్రస్తుత పరిస్థితుల అవకాశములను గైకొనిఅన్యాయంగా వర్తకులు లాభంచేయుచున్నట్లు తెలియుచున్నది. అన్యాయంగా లాభంపొందుట వెంటనే మానకుండినచో ప్రజాశ్రేయము కొరకు ప్రభుత్వమువారు తీవ్రమగు చర్యగైకొనవలసియుండునని హెచ్చరించుచున్నారు. ఈలోగా ప్రజలుగూడ ఎక్కువవరకు నిలువచేసి యుంచుకొనరాదు. అత్యధికధరలు కోరబడినచో వస్తువులు కొనుటగూడ మానుకొనవలెను. ప్రస్తుతము ప్రజాజీవనమున కవసరమగు వస్తువుల ధరలు మామూలు ధరలకు మించినధరలకు అమ్మవలసిన కారణ మగుపడదు.

ఈ హెచ్చరిక నుల్లంఘించి వర్తకులు అత్యధికంగా ధరలు కోరుచున్నారని కొనే ప్రజలకు తెలిసినచో వారు వెంటనే పోలీసువారికి తెలియజేయవలెను.

బెంగాలులో

ప్రభుత్వచర్యవలన ధరలు తగ్గుట

కలకత్తా, సెప్టెంబరు 6:—

బెంగాలు ప్రభుత్వంవారు కలిగచర్య గైకొని అన్యాయంగా ధరలు పెంచిన ముఖ్య వర్తకులు కొందరిని అరెస్టుచేసినందున, వెంటనే ధరలితగుపడెను. మార్కెటులో ధరలు నేడు యుద్ధమునకు పూర్వస్థితికి వచ్చినవి.

ప్రాఫిటీరింగు నిరోధపు ఆర్డినెన్సు ప్రకారం నేడు 50 మంది అరెస్టుచేయబడిరి. పోలీసువారు వీధులలోను మార్కెటులలోను సంచారముచేయుచు, వస్తువులధరలు పెంచరాదని హెచ్చరించుచుండిరి. కొన్నిచోట్ల ప్రజలు అదివరకు ధరలు పెరుగుటవలన నష్టపోయి దానికి పరిహారరూపముగ దుకాణముల నుండి వస్తువులను లూటీచేయుచుండగా పోలీసువారు అడ్డుకొనిరి.

నిన్నరాత్రి నేడుదయం అరెస్టుచేయబడిన వర్తకులందరు విడిచిపెట్టబడిరి.

ప్రభుత్వప్రకటన

యుద్ధప్రకటన ననుసరించి అకారణంగా వస్తువులధరలు పెంచబడినందున, అన్యాయంగా లాభంపొందేచర్యలను ఎట్లయినను అణచివేయుటకు ప్రభుత్వంవారు నిశ్చయించిరని హెచ్చరించుటకుగాను, కొన్ని తీవ్రచర్యలకు గడంగవలసివచ్చినందుకు విచారమగుచున్నది. కొందరిని అరెస్టుచేయుటవలన యీదురాచారము తొలగునని ప్రభుత్వంవారు నమ్ముచున్నారు.

మామూలు వ్యాపారములకు ఇవరోధము కలిగించుట ప్రభుత్వమువారి ఉద్దేశము కాదు. కాని తినుబండారములు, వంటచెరకు, మందులు, మామూలుగ ప్రజల కవసరమగు యితర వస్తువుల ధరలు అన్యాయముగా పెంచి లాభము పొందుటను మాత్రము సహింపరు.

ముందుగ హెచ్చరింపవలెను

కలకత్తా, సెప్టెంబరు 6:—

ప్రభుత్వమువారి చర్య చాల అవసరమయినదియు, యుక్తియుక్తముగ నున్నదనియు బెంగాలు వాణిజ్య సంఘాధ్యక్షులగు హెచ్. హెచ్. బర్నుగారు నుడివిరి.

సర్ ఆర్దులు హాలీం గజ్నవిగారు, యం. యల్. ఎ., ముస్లిము వాణిజ్య సంఘాధ్యక్షులు. ప్రభుత్వమువారు దురాశావ్యాపారమును ఖండించు చర్య గైకొన్నందుకు అభినందించుచు, అమితాశతో ధరలు పెంచుచున్నాడని తెలిసిన వర్తకునిపై చర్య గైకొనుటకు ముందుగ హెచ్చరించుట మంచిదనిరి.

అహమ్మదాబాదు వర్తకులు

అహమ్మదాబాదు, సెప్టెంబరు 6:—

యుద్ధంవచ్చినందున ధరలు ఉపద్రవంగా పెరిగిపోవుచున్నందున మస్కటి బట్టలవర్తకులసంఘం అధ్యక్షులు బోసిలాలు సుతారియాగారు, అత్యవసరసమావేశం జరిపి, వర్తకులందరును ఎక్కువ ధరలకు వస్తువులను కొనరాదు, అమ్మరాదని సలహాచేసిరి. సభ్యులంగీకరించిరి.

బొంబాయి ప్రత్తివర్తకులు

క్రొత్త వ్యాపారము చేయరాదు

సర్ పి. తాకూరుదాసుగారి సలహా

బొంబాయి, సెప్టెంబరు 6:—

సర్ పురుషోత్తమదాసు ఠాకూరుదాసుగారు తూర్పుఇండియా ప్రత్తిసంఘాధ్యక్షులు ఈ దిగువ రీతిని ప్రకటన గావించిరి.

యుద్ధంవచ్చిన నివప గతనాల్గురోజులలో ప్రత్తిమార్కెటునందు ధరలు తారుమారగుచున్నందున సంఘసభ్యులు పలువురు సంఘకార్యవర్గము శ్రద్ధవహింపవలెనని కొందరు సభ్యులు నేడు నాకు తెలియజేసిరి ప్రస్తుత విపరీతపరిస్థితులందు సభ్యులకు సలహాచేయుట నా విధియని ఎంచుచున్నాను. సభ్యులు క్రొత్తవ్యాపారముచేయుట లేగించి చేయరాదు.

విదేశములందు ముఖ్యమార్కెటులలోనే ప్రస్తుత అస్థిరపరిస్థితులలో వ్యాపారమునందు కొన్ని నిర్బంధము లేర్పడుకొనుచున్నందున, యీ సంఘసభ్యులు క్రొత్తవ్యాపారములకు పూనుటలో అత్యంతమగు మెలకువ కలిగియుండవలెను.

రేపు సెలవుదినమయినను, బోర్డు అత్యావసర సమావేశము జరుపనిశ్చయించితిని. రేపు ప్రస్తుత పరిస్థితులనుగూర్చి చర్చించి 2 గంటలలోగానే సభ్యులకు ఉత్తరువులు అందజేయగలము. బోర్డువారు ప్రత్తివ్యాపారమునకు అవసరమగు శ్రద్ధ నంతయు గైకొందురు. (అ. ప్రె.)

ఖైదీలు: నిరాహారదీక్ష

బెంగాలుప్రభుత్వంవారి సూత్రాలు

కలకత్తా, సెప్టెంబరు 6:—

"తమకోర్కెలు ఇచ్చేటందుకు ప్రభుత్వాన్ని బలవంతపరచుటకు గాను పూనుకొన్న" ఖైదీల నిరాహారదీక్షల విషయంలో ఎలా వ్యవహరించాలని బాగా, జాగ్రత్తగా విచారించి, కొన్ని సూత్రాలప్రకారము నడవడానికి బెంగాలు ప్రభుత్వంవారు నిశ్చయించారని, పట్లకు ఇన్వర్మేషను డైరెక్టరుగారు ఛానిపత్రికా ప్రకటనలో తెలుపబడినది.

ఖయిదీలు నిరాహారదీక్షపూనితే, వారిప్రాణాలను రక్షించడానికి సాధ్యమైన అన్ని ప్రయత్నాలు ప్రభుత్వము చేస్తారు, అవసరమైతే కృత్రిమవిధంగా ఆహారం ఇస్తారని సూచింపబడుచున్నది. కృత్రిమవిధంగా ఆహారం ఇస్తించడంలో కొన్నిప్రమాదాలున్నాయి. కాబట్టి నిరాహారదీక్షవల్లగాని, కృత్రిమవిధంగా ఆహారం ఇవ్వడంవల్లగాని, లెంటివల్లగాని కలిగే అనర్థకాలకు ప్రభుత్వంవారు బాధ్యత వహించరని స్పష్టంగా చెప్పగోరుచున్నారు. సరియైన హెచ్చరిక తర్వాతగూడ ఆహారం తీసుకొనుటకు నిరాకరించేఖయిదీలు జైలుకోడు రూల్సుప్రకారము శిక్షింపబడుతారు. వారిస్థితి నిజంగా ప్రమాదమైతే తప్ప, వారికి ఇంటర్వ్యూలు అనుమతింపబడవు. అప్పుడు ప్రభుత్వంవారి అనుమతితో దగ్గరబంధువులు వారిని చూడవచ్చును. ఖయిదీలు నిరాహారదీక్షలో నుండేటంతవరకు ఉత్తరములు వ్రాయుటకుగాని, అందు కొనుటకుగాని అనుమతింపబడదు. మూడోపక్షంవారు వారిని చూడడానికి గాని, ప్రభుత్వానికి ఖయిదీలకు మధ్య రాజీ చేయడానికిగాని, రాజీచేయ ప్రయత్నించడానికి గాని ప్రభుత్వంవారు ఒప్పుకొనరు.

పరిస్థితులు అలాంటిఅవసరం కలగచేస్తే నిరాహారదీక్షలసరించిగాని, అని పూనుకొన్నవారి సరించి గాని పత్రికలలో ఏసంగతిగూడ పడకుండ ఆపడానికి ప్రభుత్వంవారు అన్నిచర్యలు దీసుకొంటారు. నిరాహారదీక్ష సందర్భమున అట్టహాసాలు, ఆందోళన అపడానికి గూడ అన్నిచర్యలు దీసుకొంటారు అనికూడ ప్రకటనలో నున్నది. (అ. ప్రె.)

బెంగాలు పార్లమెంటరీ కార్యదర్శులు

గవర్నరుగారి నియామకము

కలకత్తా, సెప్టెంబరు 6:—

ఈ క్రింది బెంగాలు లెజిస్లేటివు కౌన్సిలు, బెంగాలు లెజిస్లేటివు అసెంబ్లీ సభ్యులను పార్లమెంటరీ కార్యదర్శులుగా బెంగాలు గవర్నరుగారు నియమించారు.

కె. మహమ్మద్దీను, యం. యల్. ఏ., కే. నజరుల్లా యం. యల్. ఏ. మెహబూబ్దీను, యం. యల్. సి. గార్లు. (అ. ప్రె. స్పె.)

దేవాలయ ప్రవేశబిల్లు

వైస్రాయి అనుమతి

చెన్నపురి, సెప్టెంబరు 6:—

మద్రాసు ప్రభుత్వపు దేవాలయ ప్రవేశబిల్లునకు వైస్రాయి అనుమతి నొసంగెను.

బెంగళూరు సైన్సు ఇన్‌స్టిట్యూటు

సర్ యం. విశ్వేశ్వరయ్యగారి సలహా

బెంగళూరు, సెప్టెంబరు 6:—

ఇండియన్ సైన్సు ఇన్‌స్టిట్యూటు కోర్టు అధ్యక్షుడు సర్ యం. విశ్వేశ్వరయ్యగారు నిన్న మధ్యాహ్నం ఇన్‌స్టిట్యూటుకు వచ్చిరి. డైరెక్టరుగారు వారికి అన్ని శాఖలను చూపిరి.

వివిధశాఖలలో సాగింపబడుచున్న పారిశ్రామికపరిశోధనలలో సర్ యం. విశ్వేశ్వరయ్యగారు గొప్ప శ్రద్ధచూపి, వివిధ పరిశోధనలన వర్తక వ్యాపారములకు వినియోగించవలసినదని శాఖా పెద్దలకు సలహా యిచ్చారు. అలాంటి పనికి అధికారులు ప్రోత్సాహ మివ్వాల నన్నారు.

ఇన్‌స్టిట్యూటు సహకారంతో టెక్నాలజీ బి. యస్. సి. డిగ్రీని ఏర్పాటు చేయు సూచనను మద్రాసు విశ్వవిద్యాలయ వైస్ చాన్సలరు గారు ఇన్‌స్టిట్యూటుకు వ్రాసినారని తెలుస్తున్నది. అందుకొరకు మద్రాసు విద్యార్థులు బేసిల్ టెక్నాలజీలో ఎక్కువభాగం తరిదీసు పొందవలెను. అందుకుగాను మద్రాసు విశ్వవిద్యాలయంవారు ఇన్‌స్టిట్యూటుకు వార్షికగ్రాంటు నిస్తారు. ఈ విషయం గవర్నింగు కౌన్సిలు ఎదుట పెట్టబడును.

(అ. ప్రె)

కాశ్మీరు రాజ్యాంగ సంస్కారము

మహారాజాగారు క్రొత్తచట్టం ప్రకటించుట

శ్రీనగరు, సెప్టెంబరు 6:—

మహారాజాగారు జమూ కాశ్మీరు నూతన రాజ్యాంగవిధానము రేపటినుండి అమలుజరుగునట్లు ప్రకటించిరి:—

రాజ్యాంగ విధానచట్టము ఆరుభాగములు కలిగియున్నది. 78 సెక్షనులు పరిపాలనవిషయమునందు శాసనములు చేయుట, నిర్వహించుట, న్యాయశాఖాధికారములన్ని మహారాజాగారికి స్వతంత్రసిద్ధముగ నుండును. వాటికి లోబడి ప్రధానమంత్రిని, మరికొందరు మంత్రులను నివిలు పరిపాలనాధికారములతో మహారాజాగారు నియమింతురు. అడ్వొకేటు జనరలు గూడ నియమించబడును.

శాసనసభనుగూర్చి 8 వ భాగమునందుగలదు. ప్రజాసభయనబడుదానియందు 75 మంది సభ్యులుందురు. వీరు గాక అధ్యక్షుడు కౌన్సిలుసభ్యులు ప్రజాసభ్యులగ నుందురు, 40 మంది ప్రజలచే ఎన్నుకొనబడినవారు మిగిలినవారు మహారాజాగారిచే నియమింపబడినవారందురు.

(అ. ప్రె.)

కాంగ్రెసులో చేరండి

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘ ప్రకటన

యావద్భారతదేశానికే కాక యావత్ప్రపంచానికి రాగలకాలం యెంతో ముఖ్యమైనది. భారతదేశానికి ప్రాతినిధ్యం వహించిన యేకైక ప్రజాసంస్థ కాంగ్రెసు యింకా క్రొత్త బలశక్తులను సమకూర్చుకొనవలసి యున్నది. ప్రజానీకం యావన్మందినీ తంత్రోపతంత్రములుగ లక్షోపలక్షలుగ కాంగ్రెసులో జేరి కాంగ్రెసుకు అండగ నిల్చి స్వాతంత్ర్య సమరమునకు సంసిద్ధులుగా కావలసియున్నది.

ఈనెల శుక్రవారం 15 వ తేదీరాత్రి 12 గంటలకు సభ్యులను చేర్చుటకు కాలపరిమితి అంతమగును. ఆంధ్రమహాజనులెల్లరును ఆ తేదీలోపుగ కాంగ్రెసులో జేరివరని ప్రార్థించుచున్నాను. పై సంవత్సరము కాంగ్రెసు యెన్నికలలో ఓటు చేయదలచువారు యిప్పుడే సభ్యులుగ చేరవలసి యుండును. 15 వ సెప్టెంబరు తేదీలోపుగ చేరువారికి ఈ సంవత్సరమే కాక పై సంవత్సరమున్ను ఓటుచేయు హక్కు సిద్ధించును.

గత సంవత్సరము కాంగ్రెసుసభ్యత్వ సంఖ్యా బాహుళ్యములో ఆంధ్రదేశము చాలుగవస్థానము నాక్రమించెను. ఈ సంవత్సరము కనీసము అంతకు తగ్గనట్లుగ సభ్యత్వసంఖ్యను నిలుపవలెనని కోరుచున్నాను.

గో॥ బ్రహ్మయ్య,
ప్రధాన కార్యదర్శి.

వేల్పూరు పంచాయితీబోర్డు రద్దు చేయబడుట

మదరాసు, సెప్టెంబరు 6:—

పశ్చిమగోదావరిజిల్లా తణుకుతాలూకా వేల్పూరు పంచాయితీ బోర్డు దానివిధులు సరిగా నిర్వహించుటకు అసమర్థముగా నుండుట వలన దానిని మదరాసు గవర్నరుగారు రద్దుచేసిరి.

రాబోవు డిశంబరు 1 వ తేదీలోగా తిరిగి క్రొత్తగా ఏర్పాటు చేయుటకు ఉత్తరువు జేసిరి.

మహాత్ముని ప్రకటన

ప్రజాభిప్రాయమును తెలుపుట లేదు

సుభాషబోసుగారి అభిప్రాయం

మదరాసు, సెప్టెంబరు 7:—

సుభాషచంద్రబోసుగారు నేడు మధురనుండి తిరిగి రాగానే పత్రికా విలేఖరులు సందర్శింపగా, మహాత్మ గాంధిగారు అంతర్జాతీయ పరిస్థితుల గూర్చి గావించిన ప్రకటనపై యీ దిగువరీతి తమ అభిప్రాయమును తెలిపిరి:—

"మహాత్మ గాంధిగారి ప్రకటన చాల ఆశాభంగము కలిగించెను. ఇండియాలో నేటి ప్రజాభిప్రాయమును అందు జెల్లజేయబడలేదు. ప్రస్తుతము నేను అంతకుమించి ఏమియూ చెప్పను. కాంగ్రెసు వర్కింగు కమిటీ సభలో తెలిపెదను."

ప్రజల అభిమానమునకు కృతజ్ఞత

ఈ రాష్ట్రమునందు తమ సంచారముగూర్చి శ్రీ బోసుగారు యీ దిగువరీతిగ తెలిపిరి:—

"నన్నరాష్ట్రమునందు అతివడిగా నేచేసిన సంచారము చాల జయప్రదమగనున్నది. రాష్ట్రంలో నేను ప్రవేశించినప్పటినుండి యిప్పటివరకు ప్రజలు అమితోత్సాహము కన్పరచి హృదయపూర్వకమగు సన్మానము సంసగిరి. మదరాసులోను, మధురలోను జరిగిన సభలకు అదివరకెన్నడు రానంతజనము వచ్చినట్లు మిత్రులు చెప్పుచున్నారు.

మా కార్యనిర్వాహకము, కాంగ్రెసులో సామాన్య సభ్యులు పెంకక్కడ్రస నచ్చుతుం దనుటకు నాకెట్టి సందేహములేదు. కాంగ్రెసు వర్కింగు కమిటీ పైఖరియు, పక్షపాతంవారి పైఖరియు ఎట్లున్నను సరే రాష్ట్రప్రజలు నాయందు దయపరచిన ఆప్తరాభిమానములకు ఎంత కృతజ్ఞత తెలిపినను చాలదు. సంచారములో మిగిలియున్న భాగములు వర్కింగుకమిటీ సమావేశానంతరం పూర్తిచేయుటకు ఎదురు చూచుచున్నాను."

వామపక్ష సమావేశం

శ్రీ సుభాషచంద్రబోసుగారు యీ దిగువప్రకటన గావించిరి:—

వార్ధాలో 8 వ తేదీన వామపక్ష ఐక్యకరణ సంఘసమావేశమును ఏర్పాటు చేయుచున్నాను. సంఘసభ్యులు పత్రికలలో యీ ప్రకటన చూడగానే బయలుదేరకోరెదను. నేను సభ్యులకుపంపే తంతివార్తలు ఆలస్యంగా చేరవచ్చును. అందుచే వారు తంతివార్తలకై వేచియుండ నవసరంలేదు. 8 వ తేదినాటికి హాజరుకాలేకపోయినా, చర్చలు కొన్నాళ్లవరకు జరుగును. కనుక మరునాటికైన తప్పక రావలెను.

విమాన నిబంధనలు

కొన్నిసవరణలు

సిమ్లా, సెప్టెంబరు 6:—

ఇండియను విమాన నిబంధనలలో సబ్ రూలు 2 క్లాజులు 7, 8 కి బదులు ఈ క్రింది క్లాజులు పెట్టుచూ, సవరణలు ప్రత్యేక ఇండియా గెజెటులో ప్రకటింపబడినవి.

విమాన నిబ్బందిలోని ప్రతి వాని పేరు, స్థిరవిలాసము, జాతి, పుట్టినచోటు తెలుపు ఒక లిస్టు;

తీసుకొనిపోవు అన్ని సామానుల రకము, మొత్తము చూపే ఒక స్టోర్సులిస్టు;

ప్రయాణికుల నెక్కించుకొనిపోయే విమానమైతే, ప్రతి ప్రయాణికుని పేరు, స్థిరవిలాసము, జాతి పుట్టినచోటు, ఇప్పటి గమ్యస్థానము, ఆఖరు గమ్యస్థానము, తెలిపే లిస్టు;

సామానులు తీసికొని పోయే స్టీమరు అయితే విమానానికి ఒప్పు చెప్పే కాగితాలు, సామానుల రకము, వర్ణన పంపేవారు, పంపబడిన వారి పేరు, ఎక్కడికి తీసుకుపోయేది, ఆఖరు గమ్యస్థానము గల లిస్టు;

సబ్ రూలు (2) తర్వాత ఈ క్రింది సబ్ రూలు చేర్చబడును:—

సబ్ రూలు (2) యొక్క నియమములు అంతర్జాతీయ ప్రయాణమొర్చుచు విమానాలకుగూడ వర్తించును. కాని తమప్రారంభస్థలము సవిమానమును వదలక, మరియొకచోట దిగక, తిరిగి ప్రారంభస్థలములో దిగువిమానాలకు వర్తించదు.

ఈ క్రింది సవరణలు సవరణ లుండును.

విమానం ఎగురుటకు అస్తమించగలదనే సర్టిఫికేటు తీసుకొని వెళ్లనక్కరలేదు, (అది ఉండాలనే ఈ రూల్సులో ఇతరవిధంగా విధింపబడితే తప్ప). విమానం, ఇంజను లాసుపుస్తకాల బదులు వాటి వర్కింగుసరక్షణ తీసుకొని పోవచ్చును.

(అ. ప్రె.)

బొంబాయి, సెప్టెంబరు 6:—

సెప్టెంబరు 6 నుండి లె. కర్నల్ టి. సి. క్రిట్టనుగారు ఖాళీచేసినస్థానానికి బొంబాయి గవర్నరుగారి మిలిటరీ కార్యదర్శిగా మేజర్ యల్. సి పాల్కుగారు నియమింపబడిరి. (అ. ప్రె. స్పె.)

సెకండరీ విద్యావిధాన సంస్కరణము

విద్యాంగమంత్రివార్కిగారి సూచనలు

హైస్కూళ్లలో వృత్తి విద్యలు

సెక్రటేరియటులో సమావేశము

మదరాసు, సెప్టెంబరు 7:—

చెన్నరాష్ట్రమున సెకండరీ ప్రస్తుత విద్యావిధానమును సంస్కరించుటనుగురించి చర్చించుటకుగాను విద్యాంగమంత్రిచే నేర్పరుపబడిన సమావేశము, నేడు మధ్యాహ్నము సెక్రటేరియటునందు సమావేశమయ్యెను.

చాలమంది హైస్కూళ్ల అధికారులును, విశ్వవిద్యాలయ ప్రతినిధులును, వర్తకప్రముఖులును సభకుహాజరైరి.

గౌ॥ వార్కిగారు సమావేశమును ప్రారంభించుచు, హైస్కూళ్లయందును, విశ్వవిద్యాలయములందును సాధారణ సారస్వత వైజ్ఞానిక శాస్త్రములతోబాటు, వృత్తివిద్యలకు సంబంధించిన శాస్త్రములను, శిక్షణమునుగూడ ఏర్పరుపవలెనని సూచించిరి.

విద్యాంగమంత్రి సూచనలు

విద్యాంగమంత్రి గౌ॥ పి. జె. వార్కిగారు ఆహ్వానితులకు స్వాగతమొసగుచు మొదట నీ సమావేశముయొక్క ఉద్దేశమును, వారు సలహాయొసగవలసిన విషయములను సంగ్రహముగ వివరించిరి. మారుచున్న ఈ రాష్ట్రీయ వ్యవహార పరిస్థితులకు అనుగుణముగ సెకండరీ విద్యావిధానమును గురించి ఆలోచించుటకు మాత్రమే ఈసమావేశం ఏర్పరుపబడెను. అందుచే గ్రాంటు ఇన్‌ఎయిడ్ నిబంధనలు, ఉపాధ్యాయుల వేతనాదికములు, వారివిధులు మొదలగు ఇతర అంశము లెవ్వియును నిపుడిచట చర్చింపబడవు. అందుచే ముఖ్యముగా సెకండరీ విద్యావిధానముతో సంబంధము గల సంస్థలకు మాత్రమే ఆహ్వానము లంపబడెను.

మంత్రిగారి సూచనలు

సెకండరీ విద్యావిధానమునందు గావింపవలసిన మార్పుల గురించి నాయభిప్రాయములు, సభ్యుల కందజేయబడిన చిత్తు ప్రణాళికయందు విశదీకరింపబడెను. నేనొసగిన విశ్వవిద్యాలయ పట్టప్రదానోపన్యాసమునందు గూడ సంగ్రహముగ సూచింపబడెను. నే నాయుపన్యాసములో 'విశ్వవిద్యాలయ పరీక్షలయందు విఫలులగు వారిలో కొందరు సరిగా చదువకపోవుటచేతనే విఫలులగుచున్నారను విషయము నిజమే కాని వారిలో అధికసంఖ్యాకులు విఫలులగుటకు వారికి ఉన్నతవిద్యయందు తగినంత అభిరుచి లేకపోవుటయే కారణము, సెకండరీ విద్యనుముగించిన వారందరును ఇపుడుఒక్కత్రోవను విశ్వవిద్యాలయములకే పరుగెత్తవలసివచ్చుచున్నది. ఇటులగాక, సెకండరీ విద్యావశయంబే, వేర్వేరు వృత్తివిద్యలనుగూడా, విద్యావిధానమునం దొకభాగముగ జేసినయెడల, ప్రతి విద్యార్థియును తమ అభిరుచులకును, ఆర్థికసౌకర్యములకును అనుగుణమగు విద్యల నభ్యసించుటకవకాశముండును, సెకండరీ విద్యావిధానమున అభ్యసించిన ఆయా వృత్తి విద్యలయందు ఉన్నతవిద్య నభ్యసించుటకుగాను విశ్వవిద్యాలయ విద్యావిధానమునందుగూడ ఏర్పాటు లొనర్పవలెను. ఈవిధముగ సెకండరీ విద్యావిధానమునందును విశ్వవిద్యాలయ విద్యావిధానమునందునుగూడ మరికొన్ని వృత్తివిద్యల నేర్పరుచుటవలన సాధ్యమయినంతవర కీసమస్యలు పరిష్కారమగును. పిమ్మట విశ్వవిద్యాలయాధికారులు, ప్రభుత్వము, పారిశ్రామికులు కలసి ఆలోచించినయెడల విద్యావంతులయందు నేడు వ్యాపించియున్న నిరుద్యోగ సమస్యను చాలవరకు పరిష్కరింపవచ్చును" అని నే నాయుపన్యాసమున తెలిపియుంటిని.

ఈ సభయందు సమావేశమై యున్నవారిలో ప్రభుత్వసభ్యులు, విశ్వవిద్యాలయ ప్రతినిధులు, వర్తకులును గూడ గలరు. అందుచే నీసమావేశమువారు విద్యావంతులకును వారి నుపయోగించు వారికిని గూడ శ్రేయస్కరమగు రీతిని సమస్యల పరిష్కరించుటకు ప్రయత్నింపవలసియున్నది. ప్రస్తుతమున్న విద్యావిధానము కేవలము గ్రంథపఠనమునకు మాత్రమే సంబంధించినది. దీని నభ్యసించువారు బళ్ళ తరగతిపనులకు తప్ప ఇతర పనులకు పనికిరారు. నేను పైన సూచించినటుల సెకండరీ విద్యావిధానమున వృత్తివిద్యల నభ్యసించిన వారికి గూడ విశ్వవిద్యాలయముల ప్రవేశించి ఆయాశాస్త్రములం దున్నతవిద్య నభ్యసించుటకు అవకాశముండవలెనని నేనిదివరకే సూచించియుంటిని. విశ్వవిద్యాలయ విద్యార్థుల సంఖ్యను తగ్గించు నాశురతలో ఆయాశాస్త్రములం దున్నతవిద్య నభ్యసింపగోరువారికి ప్రవేశమును నిరాకరించుట మంచిదిగాదు. ఆశాస్త్రమునందు ఆశక్తి లేనివారికి గూడ కేవలము భాషావిషయికశాస్త్రములకు సంబంధించిన ఉన్నతవిద్యను మాత్రమే అభ్యసింపవలసిన పరిస్థితుల తొలగింపవలెను. హైస్కూళ్లయందు నేర్పరు వృత్తివిద్యలయం దాకర్షకమగు శిక్షణము నేర్పరుపవలెను. విశ్వవిద్యాలయములు గూడ ఆయా విద్యలందు పరిపూర్ణమగు నాకర్షకమగు శిక్షణము నేర్పరుపవలెను. దీనివిట్టి హైస్కూళ్లయందును కళాశాలలందును గూడ వృత్తివిద్యల నేర్పరుచుటయు హైస్కూళ్లలోని వృత్తివిద్యలయందే కాక కళాశాలలలోగూడ ఉన్నతశిక్షణము నొసగుటయు, నేను సూచించిన ప్రణాళికయందలి ప్రధానాంశములు.

ప్రస్తుతము మనరాష్ట్రమున విద్యాధికులలో రెండు లెగలూ రాగలరు. ఒకరు, 6 వ ఫారము వరకు విద్యావిధాన మప్పటివలెనే యుండవలెనని చెప్పుదురు. పిమ్మట విశ్వవిద్యాలయ విధానమున మాత్రమే వృత్తివిద్యలను నేర్పుచేయవలెనని వీరి యభిప్రాయము. అనగా, తలిదండ్రులు తమపిల్లలకు 5 వత్సరముల ప్రాథమిక తరగతులందును 6 వత్సరములు సెకండరీ తరగతులందును 3 లేక 4 ఏండ్లు విశ్వవిద్యాలయ తరగతులందును - మొత్తము 14 లేక 15 వత్సరముల కాలము చదువుచెప్పించుకొనగల స్థితియం దుండురని వీరు అభిప్రాయముపడుచున్నట్లు గన్పించును. కాని సామాన్యకుటుంబీకుల కిది పూర్తిగ దుస్సాధ్యమగు విషయము.

రెండవతరగతివారు, వృత్తివిద్యలను వైజ్ఞానిక విద్యలను మేళవించి చెప్పవలెనని చెప్పుదురు. నా చిత్తుప్రణాళికయందు, మిడిలు స్కూలువరకును తరగతులలో వృత్తివిద్యలకంటె వైజ్ఞానికశిక్షణ మత్యధికముగ నుండును. 60 లేక 70 పాళ్లు వైజ్ఞానికశిక్షణము, 40 లేక 30 పాళ్లు వృత్తివిద్యలలో శిక్షణముండును. హైస్కూళ్లలో రెండును సరిసమానముగ వేర్వేరుగనుండును. ఒక శాఖయందు వైజ్ఞానికాంశములకు ప్రాధాన్య మొసగబడును. రెండవశాఖయందు వృత్తివిద్యలకు ప్రాధాన్య మొసగబడును. ఈ పద్ధతివలన వేరువేరు వృత్తుల నవలంబించువారికిని మంచివిజ్ఞానశిక్షణము లభించును. ప్రతివారికిని ఏదోజీవనోపాధిగూడ సులభముగ లభించును. స్కూలు ఫైనలులో ప్రభుత్వము వారి సర్టిఫికేటు లందునుగనుక చాలమందియువకు వృత్తివిద్యలకొరకు శ్రమింపబడెదరు. బొంబాయి సంయుక్తపరగణాలలో నీ పద్ధతి అమలు జరుపబడెను. వృత్తివిద్యలను వైజ్ఞానిక శిక్షణమునుండి పూర్తిగా వేరుచేయరాదు. ఈరెంటిని సమానముగ మేళవించి సాగింపవలసి యుండుటచే ఒకే అధికారిక్రింద నుండవలెను.

ఈ విధానమువలన ప్రస్తుతమున్న నిరుద్యోగస్థితి కొంతతగ్గినను, మరియొకవిధమగు నిరుద్యోగస్థితియే దోర్వదుననియు, తగినపరిక్షలు లేనిచో వృత్తివిద్యల నభ్యసించినవారుగూడ నిరుద్యోగులనుదురనియు, అది మరి ఉపద్రవకరమనియు నొకవిమర్శన గలదు. కాని ఇట్టిప్రమాదము సంభవింపకుండ, ఇపుడును ఎప్పుడునుగూడ నిరాటంకముగ జరుగునట్టి కొన్ని వృత్తివిద్యలమాత్రమే ప్రస్తుతము ప్రవేశపెట్టుట నా యుద్దేశము. నాకు దెలిసినంత వరకు, ప్రాధాన్యమునుబట్టి కొన్ని వృత్తివిద్యల నిచట నుదాహరించెదను.

ఈ క్రిందివానియందు బాలురందరును శిక్షణ మందవచ్చును. బాలికలు కొన్నిటియందు మాత్రమే శిక్షణ మందవచ్చును. (1) ప్రభుత్వోద్యోగములు (2) సమాస్తావృత్తులు (3) ఉపాధ్యాయవృత్తి (4) ముద్రణము, బైండింగు (5) నూలు వడుకుట, నేత, రంగులవేయుట (6) ఎలెక్ట్రికలు ఇంజనీయరింగు (7) మెకానికలు ఇంజనీయరింగు (8) ఎంగ్రేవింగు కార్వింగు (9) లోహములపని-ఎలెక్ట్రో ప్లేటింగు (10) విక్రయ శిక్షణము, ట్రావెలింగు ఏజెంటుపని (11) తోలుపని (12) కాగితపు పని, (13) కుండలపని (14) పాల పరిశ్రమ, కోళ్లు మొదలగువాని పెంపకము, డిజైనింగు, పేముపని, వడ్రంగం, బాలికాపాఠశాలలయం దీ క్రింది విషయములలో శిక్షణ మొసగవచ్చును. (15) నగిషీ అల్లిక, కుట్టుపని (16) సంగీతము నాట్యము (17) చిత్రలేఖనము ఫొటోగ్రఫీ (18) వంటపని, ఇంటిపని.

పై వానిలో మొదటిమూడును ఎక్కువ ఖర్చులేకుండగనే మన పాఠశాలలయందు వెంటనే ప్రవేశపెట్టవచ్చును. వీనిని సాధ్యమైనన్ని హైస్కూళ్లలో ప్రవేశపెట్టెందుట నా యభిప్రాయము.

నెం. 8, 15,16,17,18 అంశములను బాలికాపాఠశాల లన్నిటియందును ప్రవేశపెట్టవలె నని నా యుద్దేశము. వీనియందు శిక్షణముపొందిన బాలురకు బాలికలకు మంచిగిరాకీ కలదు. వీరికి నిరుద్యోగస్థితి యనునదుండదు. ప్రభుత్వార్థిక స్థితి అభివృద్ధిపొందినకొలదియు, సౌకర్యములు లభించినకొలదియు నితర వృత్తివిద్యలు గూడ క్రమముగా ప్రవేశపెట్టబడును. ఈవిధముగ కొలది వత్సరములలోనే ప్రతిజిల్లాయందును ప్రతి హైస్కూలునందును గూడ అన్ని వృత్తివిద్యలయందును శిక్షణ మొసగగలస్థితియం దుండును.

ఈవిషయములను మీరు చర్చించి, ఆమూల్యము మీవలహో యొసగగలరని నమ్ముచున్నాను అని మంత్రిగారు నుడివిరి.

సెకండరీ విద్యాసంస్కరణ సంఘం

సెక్రటేరియట్‌లో సమావేశమగుట

చెన్నపురి, సెప్టెంబరు 7:—

చెన్నరాజధానిలో సెకండరీ విద్యావిధానము నేతీరున సంస్కరింపవలెనో చర్చించు ఒక విధానము నేర్పరచుటకు మద్రాసు ప్రభుత్వమువారిచే పిలువబడిన విద్యావేత్తల సమావేశము నేడు ఉదయం 11-30 కలి॥ లకు సెక్రటేరియట్‌లో సమావేశమాయెను. గౌ॥ సి. జె. వార్కిగారు అధ్యక్షత వహించిరి. హైస్కూలుకోర్సును భేధపెట్టుటచేత ఒకేమనలకొర్సు, ప్రవేశపెట్టు విషయమై చర్చసాగెను. సి. జె. వార్కిగారు తమ ఉద్దేశ్యములను సభవారి కెరుకపరచిరి. 1-30 లకు సభివారు భోజనాలకు లేచి తిరిగి 2-30 గంటలకు సమావేశమైరి. ఇంతవరకూ ఏ నిర్ణయమునకు రాలేదు. సభ రేపుగూడా జరుగవచ్చును. సభకు వచ్చినవారిలో ఈ క్రిందివారలు గలరు.

సర్ మహమ్మద్ ఉస్మాన్, సి. ఆర్. రెడ్డి, ప్రొ॥ యం. వెంకటరంగయ్య, ఎస్. ఇ. రంగనాథన్, శ్రీ రైటు ఆనరబిల్ వి. ఎస్. శ్రీనివాసశాస్త్రి, ప్రొ॥ ఎస్. కె. యజ్ఞనారాయణ, శ్రీమతి రాధాబాయిసుబ్బరాయన్, డా॥ లక్ష్మణస్వామి మొదలియార్, టి. టి. కృష్ణమాచారి, ఎం. సి. రాజా, కొన్నికళాశాలల ప్రధానాధ్యక్షులు, అధ్యాపకులు మొత్తం 24 మందివచ్చిరి.

పోర్టుసెంటు జార్జి గెజిటు

(5—9—39)

రాజకీయశాఖ

శ్రీ టి. పద్మనాభరావుగారు రంపా చోడవరం డిప్యుటీ తహసీల్దారు తూర్పుగోదావరిజిల్లా ఏజెన్సీ బోర్డు సభ్యుడుగా నియమింపబడిరి.

స్పెషలు

శ్రీ వి. వి. సుబ్రహ్మణ్యం ఐ. సి. యస్. గారు పల్లికుశాఖ తాత్కాలిక అడిషనలు అండర్ సెక్రటరీగా నియమింపబడిరి.

ఆర్థికశాఖ

శ్రీ యస్. జి. విశ్వనాథయ్యర్ గారు ఆర్థిక శాఖ సూపరింటెంటు తాత్కాలిక అసిస్టెంటు సెక్రటరీగా సెప్టెంబరు 1 వ తేదీనుండి నియమింపబడిరి.

హోము డిపార్టుమెంటు

ఏ. జే. కింసుగారు పోలీసుజిల్లాసూపరింటెంటు సెలవునుండి రాగానే బళ్లారిజిల్లాపోలీసు సూపరింటెంటుగానుండ నియమింపబడిరి.

శ్రీ వి. సాంబమూర్తిగారు గౌరవజెంటిల్‌మేన్ స్ట్రేటుగా శ్రీకాకుళములో నియమింపబడిరి.

రెవిన్యూశాఖ

శ్రీ డి. వెంకటరమణరావు పంతులుగారు డిప్యూటీకలెక్టరు విశాఖపట్నంజిల్లా పాతపట్నం స్పెషలు రెవిన్యూఆఫీసరు బళ్లారి జనరలుడ్యూటీకి మార్చబడిరి.

అభివృద్ధిశాఖ

శ్రీ కే. వెంకట్రామయ్యరుగారు మారుటేరు వ్యవసాయ పరిశోధనసంస్థ సూపరింటెండెంటు అనకాపల్లిసంస్థకు మార్చబడిరి.

ప్రజారోగ్యశాఖ

కేప్టెన్ పి. యల్. ఓనీల్‌గారు విశాఖపట్నం కింగ్ జార్జి ఆసుపత్రిలో శస్త్రచికిత్స నిపుణుడుగా నియమింపబడిరి.

శ్రీ యస్. సుందరరాజరావు, శ్రీ యస్. రఘునాథసింగుగార్లు నెల్లూరు ఆసుపత్రియందు గౌరవ అసిస్టెంటు మెడికలు ఆఫీసర్లుగా 5 యేండ్ల పర్యంతము నియమింపబడిరి.

శ్రీ. బి. ఆర్. కుల శేఖరన్ గారు ప్రొద్దుటూరు ఆసుపత్రియందు గౌరవ అసిస్టెంటు మెడికలు ఆఫీసరుగా నియమింపబడిరి.

స్థానిక పరిపాలనా శాఖ

ఈ క్రిందివారు అనంతపూరు పురపాలక సంఘ సభ్యులుగా ఎన్నుకోబడిరి.

శ్రీయుతులు టి వెంకయ్యరాయ చెట్టి, వీ. నారాయణ, మహ్మద్ ముస్తాక్ సాహేబు, రామస్వామి జోసప్, బి. కే. రంగనాథన్, యస్. జలాలుద్దీన్ సాహేబు శేషప్ప గోంధి, టి. చిన్నయ్య నాయుడు, డి. ఫక్రుద్దీన్ సాహేబు కే. పెద్ద కొండప్ప, మాలచంచప్ప, కె. హమీదుద్దీన్ సాహేబుగార్లు.

విద్యాశాఖ

సులాం దస్తగీర్ సాహేబుగారు చిత్తూరు జిల్లా విద్యాధికారిగా నియమింపబడిరి.

జుడిషియలు

శ్రీ. వి. టి. యం. రాఘవాచార్యులుగారు జిల్లా మునసబు సెలవునుండి రాగానే నరసాపూరు జిల్లా మునసబు కోర్టుకు నియమింపబడిరి.

మెడికల్

శ్రీ వి. విశ్వనాథశర్మగారు సివిలు అసిస్టెంటు సర్జను మలబారుజిల్లా మంజేరి ఆసుపత్రినుండి పశ్చిమగోదావరిజిల్లా తెనులు ఆసుపత్రికి మార్చబడిరి. శ్రీమతి బి. పురుషోత్తం సతిగారు శ్రీ అసిస్టెంటు సర్జను సెలవునుండి రాగానే విశాఖపట్నం కింగ్ జార్జి ఆసుపత్రికి నియమింపబడిరి.

పబ్లికువర్క్సు శాఖ

శ్రీ టి. వి. శేషయ్యగారు అసిస్టెంటు ఇంజనీరు సెలవునుండి రాగానే బళ్లారి సర్కిలుకు నియమింపబడిరి.

నంద్యాల

పురపాలక వ్యవహారములగురించి పౌరసభలో చర్చ

(స్వకీయవిలేఖిని)

నంద్యాల, సెప్టెంబరు 4:—

పురపాలకసంఘ వ్యవహారముల చర్చించి, తనసలహాల సూచింప, స్థానిక మునిసిపల్ సివిక్ విజిలెన్సుకమిటీవారి యాజమాన్యమున పీపుల్సు అసోసియేషన్ ఆవరణమునందు నిన్నటి సాయంత్రమొక బహిరంగ సభ జరుపబడెను. శ్రీ జి. వెంకటరెడ్డి ఎం. ఎల్. ఎ. గారధ్యక్షత వహించిరి.

సి. వెంకటరామిరెడ్డిగారు, పురాభివృద్ధియెడ మిక్కిలి శ్రద్ధగాని, కృషిసల్పుచున్న స్థానిక మునిసిపల్ కమీషనరుగారను శ్రీ యస్. సీతారామయ్యగారిని ప్రశంసించుచూ, సభతరపున అందులకు వారి నభినందించుచు నొక తీర్మానమును ప్రతిపాదించిరి.

శ్రీ యలుకూరు యల్లయ్యశెట్టిగారు పన్నుసింధుచు పురాభివృద్ధియెడ పురపాలకసంఘమువారు శ్రద్ధవహించవలెననియు పన్నులభారము మాత్రము హెచ్చింపనిచో ప్రజలు మిక్కిలి కృతజ్ఞులుగా నుండగలరని యు నుడివిరి.

పురపాలకసంఘ వుపాధ్యక్షులగు శ్రీ రాజా పెద్దసుబ్బాయుడు శ్రేష్ఠిగారు తదుపరి వుపన్యసించుచు, కాంగ్రెసుపక్షమున తాము ఎన్నుకొనబడియుండినను స్థానికకాంగ్రెससంఘమువారు వుచితకార్యక్రమమునుగాని, సలహాలనుగాని సూచించియుండినందులకు విచారించిరి. తా మింతవరకు జేయుగల్గినకార్యవివరములను దెల్పి, ఎక్కువగా జేయుకపోవుటకు ద్రవ్యాభావమే కారణమనిరి. పురపాలకసంఘమునకువచ్చు ఆదాయమున దాదాపు సగము నౌకర్లజీతములు కివ్వవలసియున్నదనియు, మిగతసగముతో వీలగువరకు పురాభివృద్ధియెడ బాటుపడుచుంటిమనియు, టౌనుప్లానింగ్, రక్షిత నీటివసతి, రోడ్లు మున్నగు పెక్కు వసతుల నిర్వహింపదలచుచుంటిమి గాని ద్రవ్యలోప మందులకెదుర్కొనుచుండె ననిరి. పుజరులందు బీదలును, ధనికులును చెల్లించు చుండు పన్నులను పోల్చి, ఆదాయములను బోల్చుచో బీదలే ఎక్కువగా పన్ను చెల్లించు చున్నటుల తెలియగలదనియు, పురాభివృద్ధిని గోరి పన్నుల హెచ్చించినను ధనికులు ఆందోళన జేయక పురాభివృద్ధిబాధ్యతను గ్రహించి, చెల్లించుట కంగీకరించి వలసినదిగా విన్నవించిరి.

పురపాలకసంఘాధ్యక్షులు లను శ్రీయుత జేశాయి కుప్పుస్వామిగారు రచంతర ముపన్యసించుచు, వుపాధ్యక్షులుగారు దెలిపిన విషయములనే బలపర్చి, యింకను ఎక్కువగా నిర్వహింపవలెన్న ద్రవ్యాభావము అడ్డు దగులు చుండెననియు, ఎక్కువ పన్నుల విధించుటకు పౌరు లంగీకరించుచో పురాభివృద్ధి గల్గగలదనియు దెలియపర్చిరి తదుపరి మాజీ ఛైర్మనుగారును, ప్రస్తుతము కౌన్సిలునందు ప్రతిపక్షనాయకులును అగు ఆలిజానాబ్ దాదేఖాన్ పిరానిగారు వుద్రేక పూరితముగా నుపన్యసించుచు, కాంగ్రెసు సభల విధానమును విమర్శించిరి.

ఆసందర్భమున శ్రీ కోడి నరసింహంగారు శ్రీసుభాషుచంద్రబోసుగారి క్రీగ్రాము వచ్చునపుడు సన్మానింపవలెనని ప్రతిపాదించిరి.

కాని పైతీర్మానమును అధ్యక్షులవారంగీకరింపరైరి. అధ్యక్షులవారి ఆంతోపన్యాసముతో సభ విడమంచబడెను.

మునిసిపలు కాంగ్రెసు పక్ష సభ

స్థానిక మునిసిపల్ కాంగ్రెసు పక్ష ప్రత్యేక సభ నిన్నటిసాయంత్రము, పార్టీలీడరు సుజేశాయి కుప్పుస్వామిగారి అధ్యక్షతన జరుపబడెను. సభ్యులందు కొందరికి గల పరస్పర భేదములనుగూర్చి చర్చించి, సద్దుబాటొనర్పిరి. శ్రీ జి. వెంకటరెడ్డి ఎం. ఎల్. ఎ. గారును, జిల్లాకాంగ్రెసు సంఘ ప్రధాన కార్యదర్శిగా రగు శ్రీ కే. వెంచిరెడ్డిగారును ప్రత్యేకాహ్వానముపై సమావేశమునకు హాజరై యుండిరి.

సుభాసుచంద్రబోసుగారికి సన్మానము

శ్రీ సుభాసుచంద్రబోసుగా రీ పురమున కేతెంచు సందర్భమున వారి నుచితరీతిని సన్మానించుట కేర్పాట్లు వితరీతి గావించుటకై డాక్టరు యం. రంగాచారిగారు అధ్యక్షులుగను, శ్రీ ఆల్వకొండ వెంకటసుబ్బయ్యగారు కార్యదర్శిగను, శ్రీ యలుకూరు యల్లయ్యశెట్టి, కొల్వ కేశవన్నశెట్టి, యస్. యం. రహంతుల్లాసాహెబుగార్లు మున్నగువారు సభ్యులుగానలదొక ఆహ్వాన సంఘ మేర్పరుపబడినది.

శ్రీయుత యం. సుబ్రహ్మణ్యం సస్త్రిగారి అధ్యక్షతను స్థానిక ఆర్యవైశ్య యువజనసంఘమువారు యిచ్చటరం సాయంత్రము సమావేశమై శ్రీ బోసుగా రీపురమున కరుదెంచుతటి నొక స్వాగత పత్రము నొసగి సన్మానించ తీర్మానించిరి.

జలాశయములు కాపాడు యోర్పాటు

ఉదకమండలియు, సెప్టెంబరు 7:—

ఉదకమండలము సమీపమున 'ముప్తి' ఆనకట్టును గ్లెన్‌మార్గన్‌వద్ద పైకారా విద్యుచ్ఛక్తిస్టేషను, శింగారవద్ద విద్యుచ్ఛక్తిస్టేషనులను కాపాడుటకై స్థలములందు పోలీసులు, సయినికులు కాపలాకై నియమింపబడి యున్నారు.

(అ. ప్రె.)

కళింగపట్నంలో స్టీమరుమాయ

శ్రీకాకుళంలో నాజీగూఢచారి అరెస్టు

(స్వకీయ విలేఖిని)

3 దినముల క్రిందట రాత్రి 9 గంటలప్పుడు కళింగపట్నములో ఒక స్టీమరు రేవుకు 3 మైళ్ల దూరములో నుండి లైటువేసెననియు, అంత ప్రజలు ఆతురపడి పారిపోయిరనియు, పోర్టువారు వెళ్లి భోగట్టాచేయబోగా స్టీమరు పరారియైనదనియు తెలియుచున్నది.

జర్మనీ గూఢచారుని అరెస్టు

శ్రీకాకుళం, సెప్టెంబరు 5:—

కురుట్ హుంలేసెమేన్ ఫీదో-ఫ్రెడ్రిచ్ అను 30 సంవత్సరముల జర్మను యువకుని నేడు శ్రీకాకుళం టవున్ పోలీసు సబ్ యినస్పెక్టరు శ్రీ ఆర్. యస్. పట్నాయక్‌గారు అరెస్టు చేసిరి.

1914-18 గ్రేటువారు అనంతరము జర్మనీలో హిట్లరు ప్రాముఖ్యమునకు వచ్చిన పిమ్మట యీ యువకుడు చీనాదేశము చూచి హిందూదేశమునకు వచ్చినట్లున్నూ అచ్చటచ్చట గలవింతలు, విశేషములు, సమాచారములు, తన ప్రభుత్వమునకు హిట్లరుకు తెలియచేయుచున్నట్లు తెలిపెను.

ఈతడు బంగాళీ ఫేషన్‌గా ఖద్దరుదుస్తులు ధరించియున్నాడు. యివిగాక కాకిదుస్తులు కూడ ఒక జతకలదు.

2 వ తేదీని యితడు విశాఖపట్నం టవున్ పోలీసువారి కస్టడీలో యుంటూవుండి తప్పించుకొని సముద్రతీరమునుండి జెల్లిపోయి నాడని ఆచూకీకైని తెలియగ అతని పట్టుకొనుటకై గమనించవలెనని భీమునిపట్నం శ్రీకాకుళం పోలీసువారికి తెలియగా శ్రీకాకుళం పోలీసువారు మున్నటినుండి సముద్రతీరంలో కాపలా అక్కడక్కడ యితనికొరకు యుంచినారు.

అతడు యీ సముద్రపుతీరమున 60 మైళ్లు కాలినడకను నడిచి మోఖసు బందరు అను గ్రామము చేరెను.

అచ్చటి ప్రజలు వీనినిచూచి యుద్ధసంబంధం ఎరిగినందున భయమొందిరి. శ్రీకాకుళం పోలీసువారు వెంటనే తెలుసుకొని రాత్రి ఒకబస్సుపైని సాయుధులను రక్షకభటులతో సదు యినస్పెక్టరుగారు వెళ్లి వానిని మంచి మాటలతో స్టీమరునకు తెచ్చిరి. రాత్రి జిల్లా సూపరింటెండెంటుకు ఆతని అరెస్టుచేయుటకై పెర్మిషను అడిగి తెప్పించి అరెస్టుచేసిరి.

ఆతనివద్ద భగవద్గీతయను పుస్తకమున్నూ నోటుపుస్తకమును, మన దేశపటము, నరులు చూపునది మరికొన్ని దేశపటములు ఉన్నవి.

విశాఖపట్నంనుండి టవున్ పోలీసువారు ఉదయము యిచ్చటకు వచ్చి వానిని కొరుపైవెళ్లి జిల్లా సూపరింటెండెంటు ఎదుట పెట్టుటకు తీసుకొని వెళ్లిరి.

కాకినాడ

హిందూస్థాన్ స్కౌటుసంఘం

(స్వకీయ విలేఖిని)

కాకినాడ, సెప్టెంబరు 6:—

ది 3-9-39 తేదీ ఆదివారంనాడు జరిగిన హిందూస్థాన్ స్కౌటు సంఘమునకు 1939-40 సం॥రమునకు యీ క్రిందివారు కార్యనిర్వాహకులుగా ఎన్నుకొనబడిరి.

ప్రెసిడెంటు: శ్రీ మల్లిప్రగడ కిష్టం రాజుగారు వైస్‌ప్రెసిడెంటు శ్రీ యస్. జోసఫబాబాగారు, కార్యదర్శి శ్రీ జయంతి వెంకటశాస్త్రిగారు, ట్రూపులీడరు శ్రీ పెద్దిశెట్టి శ్రీరామమూర్తిగారు, అసిస్టెంటు. శ్రీ లంక నరసింహారావుగారు, పెట్రోలు:-1 శ్రీ కె. సభాపతిరావుగారు 2 శ్రీ జి. శ్రీరామారావుగారు, 3 శ్రీ కె. భాస్కరరావుగారు, 4 శ్రీ వి. చిదానందంగారు.

హొసపేటి

ఆరాధన

(స్వకీయవిలేఖిని)

హొసపేటి, సెప్టెంబరు 5:—

శ్రీ మంత్రాలయ రాఘవేంద్రస్వాములవారి ఆరాధన యిన్నటి దినరుస్వాములవారి మఠమున మొన్నటి దినము మిసుల విజృంభణముగా నెరవేర్పబడినది. దాదాపు 15 వందల మందికి భోజనాన్నదానము లీపబడెను.

నంతెనకాపలా

భద్రపాటికి గూడు మైళ్ల దూరమున మునిరాబాదు రైలుపే స్టేషనువద్ద తుంగభద్రానదికి కట్టియుండు రైలుపే బ్రిడ్జను ఒటువైపు మన పోలీసువారును, అటువైపు బైజాము పోలీసువారును కావలి కాయుచున్నారు.

తత్వజ్ఞానసభ

మధ్యజిల్లాల దివ్యజ్ఞాన సమాజముల కౌన్సిలు తన్ను ఈ నెల 23, 24, వ తేదీల యందు బళ్లారి యందు జరుగనుండులాగున బళ్లారి సమాజమువారు ప్రకటించి యున్నారు.

మద్రాసురేడియో

(8—9—1939)

మద్రాసు 1. (వి. యు. యం. 211 మీటర్లు)

సాయంకాలము:

5-00 గం॥ వి. ఆర్. గాయకులు (వీణ, పిడేలు)

5-30 గం. కె. సి సుబ్రహ్మణ్యం (గాత్రము)

6-00 గం. అనయంపత్తి కె. సుబ్బయ్యర్ (జలతరంగము)

6-45 గం. పిల్లలకు ప్రత్యేక కార్యక్రమము (తమిళము)

7-15 గం. జి. యస్. బాలసుబ్రహ్మణ్యంగారి తమిళప్రసంగము.

7-30 గం. అనయంపత్తి కె. సుబ్బయ్యర్ (జలతరంగము)

8-00 గం. కె. జి. సంపత్‌కుమార్ (గాత్రము)

8-45 గం. కర్నాటిక్ ఆర్కెస్ట్రా

8-55 గం. వి. యస్. రామస్వామిశాస్త్రిగారి ప్రసంగము.

9-10 గం. స్థానికవార్తలు; ప్రకటనలు.

9-15 గం. వార్తలు, వాతావరణవిశేషాలు.

9-30 గం. శ్రీమతి జె. భర్గాంబ (గాత్రము)

10.30 గం. ముగింపు.

మదరాసు 2. (60.98 మీటర్లు) సాయంకాలం 5-00 గం. నుండి 6-00 గం. వరకు మద్రాసు 1 లో వలె,

6-00 గం. "పురాణకాలక్షేపం" దంటు సుబ్బావధానిగారు.

6-20 గం. మార్కెటు ధరలు ప్రకటన(తెలుగు)

6-25 గం. గ్రామఫోనురికార్డులు.

6-31 గం. "ఇంటిరలు ప్రతిధ్వనించే జ్ఞానబోధ" శ్రీనివాసశిరోమణిగారి తెలుగు ప్రసంగము,

6-41 గం. "అష్టపదులు" ఒక రేడియో గాయకుడు.

6-45 గం. నుండి 9-30 గం. వరకు మదరాసు 1 లో వలె.

9-30 గం. నుండి 10-30 గం. వరకు యూరోపియను సంగీతము.

10-30 గం. ముగింపు.

నందిగామ

(స్వకీయవిలేఖిని)

నందిగామ, సెప్టెంబరు 6:—

నందిగామతాలూకా రైతుసంఘపు వర్కింగ్ కమిటీ సమావేశము 5-9-39 తేదీన నందిగామలో శ్రీ చావా రామలింగయ్యగారి అధ్యక్షతక్రింద సమావేశమైనది. ప్రతి తాలూకారైతు సంఘ సభ్యుడూ ఒక్క గ్రామము ప్రతివర్కింగ్ కమిటీ సభ్యుడూ నాల్గుగ్రామములూ తిరిగి రైతుసంఘప్రచారము చేసి సభ్యుల చేర్చవలెననియూ మునగాల రైతు సత్యాగ్రహార్థై దీలను గవర్నమెంటువారు వెంటనే విడుదలచేయవలెననియూ సుభాషచంద్రబోసుగారిమీద కాంగ్రెసువారి ఆంక్ష తీసివేయవలెననియు, వారి ఆంధ్రదేశ సంచారములో ఘనమగు స్వాగతము లివ్వవలెననియూ మున్నగు తీర్మానములు ప్యాసు జేసికొనిరి.

బొబ్బిలి చందాదారుల కొక మనవి

పైస్థలమున మా న్యూస్ వెండరుగ నున్న శ్రీయుత R. కామేశ్వరరావుగారు సదరు న్యూస్ వెండరు పదవినుండి 4-9-39 తేదీ మొదలు విరమించుకున్నారని తెలుపుచున్నారము. గౌన చందాదారులందరు వారి చందాపైకములను పైతారీకుమొదలు చేరుగ మా కార్యాలయమునకే పంపగోరెదము.

మేనేజరు.

భగవద్గీత

(టీకాతాత్పర్య విశేషార్థ వివరణ సారాంశ హితము)

ద్వితీయముద్రణము

శ్రీ కా. నాగేశ్వరరావుగారు

చిరకాలయత్నమించి, టీకా, తాత్పర్య విశేషార్థ వివరణ, సారాంశములను స్వయముగా, స్వోపజ్ఞముగా రచించియున్నారు. అందమైన ఫ్లేజ్ కాగితములమీదముద్రింపబడియున్నది. 550పుటల గ్రంథము. భద్రపరుచుకొనదగిన గీతాధ్యయనము చేయువారికి మహోపకరమైన పుస్తకము.

వెల ఒకరూపాయ మాత్రమే.

కాపీలు మాపజెట్లవద్ద దొరకును.

వలయువారు— మేనేజరు,

ఆంధ్ర గ్రంథమాల,

7, తంబుచెట్టివీధి, మద్రాసు

ప్రకటన

లండన్, సెప్టెంబరు 5:—

స్టాక్ ఎక్స్ఛేంజి తిరిగి నేడు తెరువబడుటవలన నేడుదయము ఆఫీసులమధ్య బేరము నందముగా జరిగెను.

ఇంటర్ ఆఫీసు బేరములు 3½ ఇండియన్ స్టాక్ పౌ 79¼ కనీసము. 2½% కాన్సల్సు పౌ 6½ నుండి పౌ 63½

(రూటరు)

విదేశధరలు

(రూటర్ ప్రత్యేకసర్వీసు)

(రూటరు) లండను, సెప్టెంబరు 6:—

	కడపటి ధర	క్రితధర
బర్మా జోడు	20-5/8	21-1/16
వాయిదా	20-7/16	21/-
కొన్నుకారి బంగారు	పౌ. 8-8-0	8 8.0

అదనము మూలధనము

లండను, ఆగస్టెంబరు 6:—

	కడపటిధర	క్రితధర
తంతెమీద		
లండను-న్యూయార్కు	4.02/4.03	4.02/4.03
లండను - ఫ్యూరిచుకు	174/175	174/175
,, బెర్లినకు	—	—
,, మాడ్రిడ్	—	—
,, మాంట్రియల్	4.47/4.51	4.40/4.44
,, అమ్స్టర్‌డమ్	7.57/7.64	7.57/7.64
,, బ్రసెల్సుకు	24.16½	23.42/23.72
,, మిలాన్	—	—
,, జరీచు	17.93/18.11	17.93/18.11
,, బొంబాయి (కొ)	1/5-29/32	1/5-29/32
,, బొంబాయి(వి)	1/5.31/32	1/5 31/32

కొనువారు

న్యూయార్కుదూది

న్యూయార్కు, సెప్టెంబరు 6 —

	కడపటిధర	క్రితధర
అక్టోబరు	8.75	8.93
డిసెంబరు	8.65	8.87
జనవరి 1940	8.60	8 85
మధ్యరకము జోడు	9.25½	9.49½

నామకము

లివర్‌పూలు దూది

లివర్‌పూలు, సెప్టెంబరు 6 —

పౌండ్లు పెంపుకు మధ్యమపు ధరలు నిలుకడగా నుండెను.

		కడపటిధర	క్రితధర
సెప్టెంబరు	,,	6 38	6 38
అక్టోబరు	,,	5.20	6.20
నవంబరు	,,	6.22	6 22
డిసెంబరు	,,	6.21	6.21
జనవరి	1940	6 18	6 18
ఫిబ్రవరి	,,	6.08	6.08
మార్చి	,,	5 93	5 93
ఏప్రిల్	,,	5 88	5.88
మే	,,	5.78	5.78
జూను	,,	5.64	5.64
జూలై	,,	5 55	5.55
ఆగస్టు	,,	5.45	5.45
సెప్టెంబరు	,,	5.35	5.39
అక్టోబరు	,,	5 25	5.26
జనవరి	1941	5.20	5.20
మార్చి	,,	5.17	5.17
మధ్యరకము జోడు		6.88½	6.98

పెంపుకు మధ్యమపు ధరలు నిలుకడగా నుండెను.

లివర్‌పూలు పొగాకు

లివర్‌పూలు, సెప్టెంబరు 6:—

		నాణ్యతధర	క్రితధర
సెప్టెంబరు	,,	7.07	7 0
అక్టోబరు	,,	7.04	7 0
నవంబరు	,,	7.04	7.0
జనవరి	1940	6.94	6.9
మార్చి	,,	6.93	6 9
మే	,,	6.87	6.8
జూలై	,,	6.83	6.8
ఎఫ్. ఎ. ఎఫ్. ఫ్లాట్		7.54	7.6

(గీత)

సెప్టెంబరు	,,	7.72	7.72
అక్టోబరు	,,	7.89	7.89
నవంబరు	,,	7.94	7.94
జనవరి	1940	7.94	7 94
మార్చి	,,	7 94	7.94
మే	,,	7.89	7.89
జూలై	,,	7.91	7.91
ఎఫ్. జి. ఎఫ్.		8.69	8.64

పొగాకుధరలు నిలుకడగా నుండెను.

లివర్‌పూలు పొగాకు

లివర్‌పూలు, సెప్టెంబరు 6:—

		నాణ్యతధర	క్రితధర
సెప్టెంబరు	,,	6 38	6 38
అక్టోబరు	,,	5.20	6.20
నవంబరు	,,	6.22	6 22
డిసెంబరు	,,	6.21	6.21
జనవరి	1940	6 18	6 18
ఫిబ్రవరి	,,	6.08	6.08
మార్చి	,,	5 93	5 93
ఏప్రిల్	,,	5 88	5.88
మే	,,	5.78	5.78
జూను	,,	5.64	5.64
జూలై	,,	5 55	5.55
ఆగస్టు	,,	5.45	5.45
సెప్టెంబరు	,,	5.35	5.39
అక్టోబరు	,,	5 25	5.26
జనవరి	1941	5.20	5.20
మార్చి	,,	5.17	5.17
మధ్యరకము జోడు		6.88½	6.98

పొగాకుధరలు నిలుకడగా నుండెను.

స్టాకు ఎక్స్ఛేంజి మార్కెటులకు సెలవు

మద్రాసు, సెప్టెంబరు 6:—

నేటిదినము లండను, బొంబాయి, కలకత్తా స్టాకుఎక్స్ఛేంజి మార్కెటులు మూయబడెను.

చెన్నపురి ధరలు

మదరాసు, సెప్టెంబరు 7:—

మూలధనము

ఒకవారము మాత్రమే నగదు.

ఇ. సి. లోటు తంతి	రూ 17-7/8
ఇ. సి. లోటు జర్మనీకు	17-7/8
బ్యాంకు అమ్మకము తంతి	17-29/32
బ్యాంకులఅమ్మకము దర్శనము	17-29/32
బ్యాంకు (కొనుగోలు) దర్శనము లండనుమీద	18-1/16
కొనుగోలు లోటు 3 మాసముల దర్శన వాయిదా లండనుమీద	18-13/32
కొనుగోలు లోటు 6 మాసముల దర్శన వాయిదా లండనుమీద	
మార్కెటు నిలకడ	
ఫ్రాన్సు బ్యాంకుల (అమ్మకము) దర్శనము	1260 ఫ్రాంకులు రు 100 కు
స్విస్ బ్యాంకుల (అమ్మకము) దర్శనము	75 మార్కులు రు 100 కు
అమెరికా డాలర్లు బ్యాంకులు(అమ్మకము) దర్శన	రు 350- లు 100 డాలరులకు
అమెరికా డాలర్లు బ్యాంకు(కొనుగోలు)దర్శనము	రు 330 లను డాలరులకు
సింగపూరు డాలర్లు బ్యాంకులు (అమ్మకము) దర్శనము రు	లు 100 డాలరులకు
సింగపూరు డాలర్లు బ్యాంకులు (కొనుగోలు) దర్శనము రు	లు 100 డాలరులకు
హాంకాంగ్ (అమ్మకము)	
జపాను	,,
జపాను బ్యాంకులు (అమ్మకము) దర్శనము లేక తంతి	రు 100 యెన్‌కు
జావా బ్యాంకు(అమ్మకము) దర్శనము లేక తంతి	55 రు 100 లకు
జావా బ్యాంకు (కొనుగోలు) తంతి జామకము	
బ్యాంకింగ్ లండన్ క్రాస్ 1.74	ఫ్రాంకులు పౌను స్టర్లింగులకు
లండన్ - న్యూయార్కుకు లండన్	4.03 పౌను స్టర్లింగులకు

వడ్డీరేటు

రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా వడ్డీరేటు	3½%
బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండు వడ్డీరేటు	4%
బ్యాంక్ ఆఫ్ ఫ్రాన్సు రేటు	6% (7-9-1939) నుండి

గవర్నమెంటు పత్రములు

3½% 1948/52 పత్రములు	93-12-0 నుండి
3½% 1968/68 గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఋణము	90-0-0
3% మదరాసు ఋణము 1941	100-0-0
3½% ఇండియా గవర్నమెంటు 1951-54 పత్రములు	రు 96-0-0 నుండి
3½% ఇండియా గవర్నమెంటు పూపాయి కాగితము	రు 87-0-0 నుండి
3½% ఇండియా గవర్నమెంటు 1947-50 ఋణములు	రు 97-0-0 నుండి
4% ఋణము 1948	101-8-0 నుండి
4% ఇండియా గవర్నమెంటు 1960-70 ఋణములు	రు 100-0-0 నుండి
3½% ఇండియా గవర్నమెంటు 1955-60 ఋణపత్రములు	రు 100-8-0 నుండి
5% ఇండియా గవర్నమెంటు 1940-43 ఋణములు	రు 100-0-0 నుండి
5% ఇండియా గవర్నమెంటు 1945-55 ఋణములు	రు 100-0-0 నుండి
,, ఇండియా గవర్నమెంటు బాండ్లు	రు నుండి
3% గవర్నమెంటు ఆఫ్ మైసూరు 1956-61	100-0-0 నుండి
3½% మైసూరు స్టేటు ఋణములు 1951-68	రు 103-0-0 నుండి
4% మైసూరు స్టేటు 1953-63 ఋణములు	రు 107-0-0 నుండి
5, మైసూరు సంస్థానపు 1955 ఋణపత్రములు	రు 120-0-0 నుండి
5½% మైసూరు ప్రభుత్వ 1939 ఋణము	రు నుండి
6½% మైసూరు ప్రభుత్వ 1940 ఋణము	రు 102-0-0 నుండి
6½% మైసూరు ప్రభుత్వ 1941-51 ఋణపత్రము	105-0-0 నుండి
5% కొచ్చిను గవర్నమెంటు 1948-58 ఋణము	104-0-0 నుండి
5½% తిరువాంకూరు ఋణము 1956-61	నుండి 100-0-0
5½% కొచ్చిను గవర్నమెంటు 1956	100-0-0 నుండి
5½% మద్రాసు గవర్నమెంటు 1953 ఋణము	98-8-0
3% మద్రాసు ఋణము 1958	93-8 0
3% ఋణము 1959	93 0-0

కలకత్తా ధరల పెంపకం నిరోధం

లాభాశగల వర్తకులను అరెస్టుచేయుట

కలకత్తా, సెప్టెంబరు 6:—

యుద్ధము ననుసరించి ధరలుపెంచి లాభాలను పెంచుచున్నారను నేరమునకై నిన్నరాత్రి నేడుదయం పోలీసువారు అరెస్టుచేసిన వారందరిని స్వంతపూచీపై విడుదల చేయబడి సెప్టెంబరు 14 వ తేదీన హాజరు కావలెనని ఉత్తరువు చేయబడిరి.

పోలీసువారు ముఖ్యంగా మందులు, నల్లెర్ర, పిండి ఉప్పు వర్తకులను అరెస్టు చేయుచున్నారు.

ఇనుము, మిల్లు పరికరములు, తినుబండారములు, మోటారు పనిముట్లు, విక్రయించువారిలో ధరలు పెంచేవారినిగూర్చిగూడ శ్రద్ధవహింతురు.

(అ. ప్రె)

జాతీయ స్వాతంత్ర్య సంరంభ సభలు

విశాఖపట్నం

విశాఖపట్నం, సెప్టెంబరు 4:—

నిన్నటిదినం సాయంకాలం బస్సుస్టేండు మైదానమువద్ద గొప్ప యుద్ధప్రతికూలభేరి సమావేశమైనది. యుద్ధ వ్యతిరేక ఊరేగింపులు నగర ముఖ్యవీధులలో తిరిగివచ్చి సమావేశస్థలమున కేంద్రీకరింపబడినవి. శ్రీయుతులు కె. సత్యనారాయణ, కె. వెంకట్రాను శాస్త్రిగార్లు, యూరోపు ప్రస్తుత పరిస్థితులను వివరించుచు, జర్మనీ పోలండు తగాదా ఏవిధముగ యుద్ధరూపముగ పరిణమించినదీ, నూతన మారణమార్గములను, జర్మనీ దౌష్ట్యములను తెల్పుచు, సామ్రాజ్యవాద యుద్ధంకోసం, మన మనుష్యులనూ, మన ధన, సామగ్రినీ యుద్ధంలో ఉపయోగించటానికి బ్రిటిషుప్రభుత్వం, ఏలా ప్రయత్నిస్తున్నదీ విపులీకరించుచు, యుద్ధానికి మన వ్యతిరేకాన్ని చాటాలని ప్రసంగించారు. అనంతరం, సారిపురా కాంగ్రెసు యుద్ధ ప్రతికూలతీర్మానం ఏకగ్రీవంగా ఆమోదింపబడినది. (స్వ వి.)

కాంగ్రెసు దేశస్వాతంత్ర్యమును కోరవలెను

బందరు, సెప్టెంబరు 3:—

బందరు పట్టణకాంగ్రెసు సోషలిస్టుపార్టీ, పట్టణ ప్రెస్‌వర్కర్సుల జాయింటు యాజమాన్యమున నిన్న సాయంకాలము బహిరంగసభ రాబర్టుసన్ చౌకులో శ్రీ పెనుమర్తి లక్ష్మీపతిశాస్త్రిగారి అధ్యక్షతన జరిగెను.

శ్రీ యం. రామారావుగారు ఉపన్యసించుచూ, సామ్రాజ్యవాదులను బ్రిటిషువారు ప్రస్తుత యుద్ధములోచేరిన, బ్రిటిషువారికి హిందూదేశము ఎట్టి సహాయము చేయరాదనిరి. గత ఐరోపా మహాసంగ్రామమునందు, బ్రిటిషువారు దేశస్వాతంత్ర్య మిచ్చెదమని చెప్పి, యుద్ధమునకు సహాయముపొంది, యుద్ధానంతరమున తమవాగ్దానమును భగ్నముచేసిరి. యిప్పుడును అట్టి పొరబాటు జరుగకుండ, ముందుగనే దేశస్వాతంత్ర్యతను కావలసిన విషయములను ఖండితముగా ఒప్పందల చేయించుకొనవలెను. యిది మంచితరుణము. ఈ తరుణమును కోల్పోవరాదని ప్రజలను హెచ్చరించిరి. (స్వ. వి.)

పేరుసెనగలు

చెన్నపురి, సెప్టెంబరు 7 —

కోరమాండల్ మెషిన్ తప్పు ఫ్రెంచి	స్టాకులేదు
,, గ్రౌండ్ మెషిన్	
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి) ఎక్సుపెల్లర్	
తొడ్డుటూరు	రెకి 54-8-0
ఎన్నవూరు	రెకి రు. 54-8.0
కడలి అడబల్ (పశంగల్)	రెకి 5-1-0
కాంగాయనూరు కాండి కొచ్చిరకము 500 పౌనులు గలది నిల	
కోలంబో	61-0-0
నువ్వులనూనె (39½ పౌనులు తూకాలు గల పిప్పా) పశంగల్ రకము	స్టాకులేదు
ఆముదము	(బిల్ టిలెరకి) ఎక్సుపెల్లరు
కర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది	61-0-0

చక్కెర ధరలు

చెన్నపురి, సెప్టెంబరు 7 —

చక్కెర (2 హండ్రెడ్ వైట్ బస్తా 1-కి)	
స్వదేశి కృష్ణబెల్ పంచదార	
జావా రెడి	33-8-9
బ్రౌన్ కియస్ షుగర్ బస్తా	33-8-9
సంబారాం ఇండియన్ షుగర్	స్టాకులేదు
8 పైచు బ్రిటిషు చక్కెర	34-8-9

మంచ్యా

వస్తువుల ధరలు పెరుగుట

తగ్గింపవలెనని ప్రభుత్వమునుకోరుట

మద్రాసు కార్పొరేషనువారి సమావేశం

సభ ముగియుటకుముందు దీపము లారిపోవుట

చెన్నపురి, సెప్టెంబరు 6:—

మేయరు కె. వెంకటస్వామినాయుడుగారి అధ్యక్షతను మద్రాసు కార్పొరేషనువారి సామాన్యసమావేశము నిన్న సాయంత్రము సమావేశమాయెను.

ఇంటి పి. టి. అవసరవాదారిగారి ప్రశ్నల కాలంలో త్యాగరాయనగర నిర్మాణవిధానమును గురించి పెక్కు ప్రశ్నలువేసిరి.

ధరలు హెచ్చుట

తరువాత సి. వాసుదేవ్ గారు ఈ క్రింది అత్యవసర తీర్మానమును ప్రతిపాదించిరి.

మన దేశమునందు ముఖ్యముగ ఈ నగరమందు ఏర్పడియున్న నిరుద్యోగము, నిరుత్సాహము, అశాంతి, సరియైన వేతనములు లేనిదినములలో ఆహారపదార్థములు వేలలు హెచ్చించుట సంఘమున కెంతయో నష్టము కలిగించును. యుద్ధప్రకటనానంతరము అకస్మాత్తుగా ధరలు హెచ్చుటచే తి, ప్రభుత్వమువారు వెంటనే ఆహార పదార్థములు తదితర అనవసరవస్తువుల ధరలు సెప్టెంబరు 1 వ తేదీన ఏమాదిరిగ నున్నవో ఆప్రకారముగనే నుంచవలెనని ఉత్తరువు నివ్వవలెనని ఈ సభవారు కోరుచున్నారు.

తీర్మానము ఏకగ్రీవముగా ఆమోదింపబడెను.

బోర్ వెల్సు ఏర్పాటు

గత ఆగస్టు 4 వ తేదీ సమావేశములో నొట్టపు నూతుల ఏర్పాటు చేయుటకు 30000 మంజూరు చేసియుండిరి. చర్చానంతరము 35 అడుగుల లోతున బోర్ వెల్సు త్రవ్వనూతుల ఏర్పాటుచేయుట యుత్తమమనియు ఒక్కొకనూతికి 290 రూ అగునని యు కమీషనరుగారనిరి. ఈ సవరణకు యీసంఘమువారు ఆమోదమును ఎస్. సుబ్రహ్మణ్యం అయ్యరుగారి ప్రతిపాదనపై సభవారంగీకరించిరి.

పశనమందిరము లు

పశనమందిరముల ఏర్పరచుటకు స్థాయిసంఘమువారి క్రిందిసూచన చేసిరి.

డా॥ విజయరాఘవులురోడ్డు తిరువత్తియూరు రోడ్ లందు రూ 1400, (డి. ఎస్. గౌల్చీవీధి నిర్మింపబడుచున్నది. 1400, డి. ఎస్. 12 గోవిందప్పనాయకవీధి ఓవర్‌సీస్ ఆఫీసుఎదుట 2000 డి. ఎస్. 14 బ్రిటెలిన్ బేకర్‌రోడ్డు రూ 1400 డి ఎస్. 147 ముత్తుమొదలివీధి, ఎరుకంజిరోడ్డు వ్యాసరపాడి రూ 14,00 డి. ఎస్. 25 ఎల్లప్పనాయకన్‌వీధి హోరిస్ రోడ్డు రూ 1400 (దీనిని సి. వి. నాయుడుగారు బహూకరించిరి) డి ఎస్. 28 కందపిళ్లవీధి (నుంగంబాక్కం) రూ 1400 డి. ఎస్. 80 జానిబచ్చావీధి, సుబ్బరాయ మొదలివీధి రూ 1400 రూ 1400 డి. ఎస్. 40 ఎమండవల్లి వీధి మైలాపూరు డి. ఎస్. 20 ఎడ్వర్డు పార్కులోని భవనమరమ్మతుకు రూ 400

పై సూచనలను పకీరుసామిపిళ్లగారి ప్రతిపాదనపై అంగీకరించిరి.

తిరువాంకూరు మహారాజావారి శిలావిగ్రహం

'నార్త్ ఫోర్టు సయిడ్‌రోడ్డు అంక్షనులో (ఎస్ప్లనేడ్) తిరువాంకూరుమహారాజావారి శిలావిగ్రహమును పెట్టుటకు ఏటా 2 లేదా రూపాయలు తీసుకొనకయే ప్రత్యేకసంచర్చుక్రింద సభవారంగీకరించు చున్నారు. పి. ఎస్. భాష్యం చెట్టిగారి ప్రతిపాదనపైపై తీర్మానము మోదింపబడెను.

నూతనభవనముల నిర్మాణము

రిపన్ భవనములకు అడిషనల్ బ్లాకునిర్మించుటకు బి. జగన్నాథదాసుగారి ఈక్రింది ప్రతిపాదనము సభవారంగీకరించిరి.

2 1/4 లక్షలు ఋణం వచ్చినపుడు దానిలో సరిపడిట్టి స్కీము ఉండవలెను (2) రెండు అంతస్థులపైన కప్పు ఉండవలెను.

ఎలెక్ట్రిసిటీ ఛార్జి

మదరాసు ఎలెక్ట్రిక్ సప్లయి కార్పొరేషనువారు సాధ్యమైనంత త్వరలో వీధులలో దీపములకు లేట్లు తగ్గించుటకు ప్రభుత్వ మనుమతింపవలెనని ఇ. కృష్ణయ్యరుగారు ప్రతిపాదించిరి.

ఎ. ఆర్. వి. అచారిగారు ఎం. ఎస్. ఆర్. కంపెనీ దగ్గర పైకంపెనీవారు తక్కువ ధరభూ తీసుకొనుచున్నారు. గాని తేడాలేకుండ ప్రలు త్వము చూడవలెనని.

పై తీర్మానము ఆమోదింపబడెను.

విమానదాడి రక్షణ

విమానదాడి రక్షణలో నర్సులకు, మంత్రసానులకు తర్ఫీదు నిచ్చుటకు స్థాయిసంఘమువారుచేసిన సూచనను సభవారు ఆమోదించిరి.

మదరాసు ప్రభుత్వపు పర్యటన జరవల్ గారు 4-8-39 ఉత్తరములో గ్రాయుమా మదరాసులో బాంబులు వేయబడినచో ఇరుకున్న నర్సులు చాలరు. గావున స్వచ్ఛందముగా సేవచేయు వారవసరమనియూ కార్పొరేషను సంస్థలలోని నర్సులు కూడా విమానదాడి రక్షణకు ఉపయోగింపవలెనని.

స్థాయి సంఘమువారు పై సూచన నామోదించిరి.

ఇతర తీర్మానములు

టి. జి. లక్ష్మణస్వామి మొదలియారుగారి ప్రతిపాదనపై కార్పొరేషనులో అప్రెంటిస్‌గా 18 మాసములపైగా పనిచేసినవారికి ఉద్యోగములలో ప్రాధాన్యత ఉండవలెనను సూచన ఆర్థిక స్థాయి సంఘమువారికి పంపబడెను.

ఇ. కృష్ణ అయ్యరుగారి ప్రతిపాదనపై ఈ క్రింది విషయములలో ఇతరులకు సహాయము చేయబడని డివిజనులకు ప్రాధాన్యత నివ్వవలెనని. (1) రోడ్లు, వీధులు, నాలా టేబిల్సు, దార్లు మరమ్మతు, మరుగుదొడ్లు, పార్కులు, ఆటస్థలములు, పశువుల దొడ్లు.

పై తీర్మానము అంగీకరింపబడెను.

పకీరుస్వామి పిళ్ళగారి ప్రతిపాదనపై సెంటియను యునిఫాల్ సరిహద్దులలోనికి తెచ్చు విషయము పర్యవేక్షణ స్థాయి సంఘమువారికి పంపబడెను.

పుస్తకాల సందర్శకుల అభివృద్ధులు గూర్చి ఆయా వార్డులలో వారపు నివేదికలు ప్రతి కౌన్సిలర్‌కు పంపవలెనని పి. ఎస్. భాష్యం చెట్టిగారు ప్రతిపాదించిరి.

సత్యమూర్తిగారు భాగ్యవంతు లెక్కువగ నున్నచోట్ల పని త్వరలో ముగింప బడునని సెక్యూరిటీ ఉండవలెను అపవాదుల తొలగింపవలెనిరి.

కమిషనరుగారు భాగ్యవంతులు నీవారలను, ఒకే మాదిరిగ చూచుచుందురనియూ, ఉద్యోగులకు హాని ప్రాసిక్యూట్ చేయుటకు వెనుదీయరనియూ అనిరి.

దానిపై తీర్మానము ఉపసంహరించుకొనబడెను.

జి. రాజమన్నార్ చెట్టిగారి ప్రతిపాదనపై కార్పొరేషను ఆసుపత్రులలో దేశీయ ఆటలకు ఒకశాలను తెరువవలెను తీర్మానము ఆమోదింపబడెను.

ఈ సమయమున దీపములు ఆరిపోయెను.

'బాక్‌బెంచీ' అని కొందరు సభ్యులనిరి.

దీపములు వెలిగిన వెంటనే సభ వాయిదా వేయబడెను.

సాంఘికసేవ సేయుడు

—(*)—

విద్యార్థులకు శ్రీ సుభాష్చంద్రుని సలహా

నిరక్షరత నిర్మూలింపుడు

చెన్నపురి, సెప్టెంబరు 6:—

శ్రీసుభాష్చంద్రబోసుగారి సమక్షమున మద్రాసు విద్యార్థుల సోషల్ సర్వీస్ కోర్‌వారిచే హైకోర్టుబిల్డింగులో నిన్న సాయంత్రము రాలీ జరుపబడెను.

శ్రీ సుభాష్చంద్రబోసుగారి రిటుల తెలిపిరి. 'స్వతంత్రదేశములందు సంఘసేవ, అభ్యున్నతి ప్రభుత్వసంస్థలద్వారా జరుపబడును. భారతదేశమును మనదేశమునందు అన్నివిధముల సంఘసేవ చేయుట కెన్నియో వీధులు అవసరములు గలవు. సేవ చేయవలెను వాంఛయుండవలెను. ఈమధ్య కాలములో ఎల్లెడలను ఇటువంటి సంఘములు స్థాపింపబడుట సంతోషకరము. సంఘసేవతోడు నిరక్షరత నిర్మూలించి, వయోజనవిద్యా వ్యాప్తికి మీ రెంతయో తోడ్పడవలసియున్నది. ప్రజలనుండి, విద్యార్థులనుండి ప్రోత్సాహబలములు కలిగినకొలదీ, మీ ప్రయత్నములు విరివిగ సాగించవలెను. స్త్రీలు గూడా ఇందుకు తోడ్పడవలెను. ప్రజలందరు ఇట్టి సత్ప్రయత్నములకు సర్వవిధముల తోడ్పడవలెననిరి.

అంతటితో రాలీ ముగిసెను.

ట్రాపికల్ ఇన్సూరెన్సుశాఖవారి అల్పాహారవిందు

నిన్నను 6 గంటలకు వుడ్‌లాండ్సులో ట్రాపికల్ ఇన్సూరెన్సు కంపెనీ డైరక్టరు, సెక్రటరీ అగు ఎస్. పార్థసారథి, కె. ఎస్. రామమూర్తి గారలు శ్రీబోసుగారి గౌరవార్థము విందొసంగిరి. ఎస్. శ్రీనివాసఅయ్యంగారు, సర్ కె. వి. రెడ్డినాయుడుగారు మొదలగు పెద్దలు వచ్చియుండిరి. శ్రీ సుభాష్చంద్రబోసుగారు స్వాతంత్రమునకు సమాధానము తెలుపుచూ భారతదేశమునందలి భీమాసంస్థల ప్రోత్సహించి, విదేశీయుల వ్యాపారమును అరికట్టవలె ననిరి.

అంతటితో విందు ముగిసెను.

కార్మికసంఘముల నేర్పరచుడు

చెన్నపురి, సెప్టెంబరు 6:—

శ్రీ సుభాష్చంద్రబోసుగారు 7 గంటలకు రాబిన్‌సన్ పార్కులో కాంగ్రెసు సోషలిస్టు పార్టీవారి ఆధ్వర్యమున జరిగిన సభలో ఉపన్యసించిరి. బి. శ్రీనివాసరావుగారు అధ్యక్షత వహించిరి.

అనేకసంస్థలతరపున స్వాగతపత్రములు శ్రీ బోసుగారికి సమర్పింపబడెను.

శ్రీ బోసుగారు మాట్లాడుచూ వెనుకటి ఆర్థిక అభ్యున్నతి ఇపుడు తగ్గిపోయినదనియు, కార్మికులు తమ ఆర్థికాభ్యున్నతికై కార్మిక సంఘముల స్థాపించుకొని కాంగ్రెసును నమ్ముకొనియుండవలెననియు, ఐకమత్యము కలిగి యుండవలెననియు తెలిపిరి.

సభ ముగిసినతరువాత మధురకు ప్రయాణమై పోయిరి.

విమానదాడి రక్షణకు ఉపయోగింపవలెననిరి.

స్థాయి సంఘమువారు పై సూచన నామోదించిరి.

ఇతర తీర్మానములు

టి. జి. లక్ష్మణస్వామి మొదలియారుగారి ప్రతిపాదనపై కార్పొరేషనులో అప్రెంటిస్‌గా 18 మాసములపైగా పనిచేసినవారికి ఉద్యోగములలో ప్రాధాన్యత ఉండవలెనను సూచన ఆర్థిక స్థాయి సంఘమువారికి పంపబడెను.

ఇ. కృష్ణ అయ్యరుగారి ప్రతిపాదనపై ఈ క్రింది విషయములలో ఇతరులకు సహాయము చేయబడని డివిజనులకు ప్రాధాన్యత నివ్వవలెనని. (1) రోడ్లు, వీధులు, నాలా టేబిల్సు, దార్లు మరమ్మతు, మరుగుదొడ్లు, పార్కులు, ఆటస్థలములు, పశువుల దొడ్లు.

పై తీర్మానము అంగీకరింపబడెను.

పకీరుస్వామి పిళ్ళగారి ప్రతిపాదనపై సెంటియను యునిఫాల్ సరిహద్దులలోనికి తెచ్చు విషయము పర్యవేక్షణ స్థాయి సంఘమువారికి పంపబడెను.

పుస్తకాల సందర్శకుల అభివృద్ధులు గూర్చి ఆయా వార్డులలో వారపు నివేదికలు ప్రతి కౌన్సిలర్‌కు పంపవలెనని పి. ఎస్. భాష్యం చెట్టిగారు ప్రతిపాదించిరి.

సత్యమూర్తిగారు భాగ్యవంతు లెక్కువగ నున్నచోట్ల పని త్వరలో ముగింప బడునని సెక్యూరిటీ ఉండవలెను అపవాదుల తొలగింపవలెనిరి.

కమిషనరుగారు భాగ్యవంతులు నీవారలను, ఒకే మాదిరిగ చూచుచుందురనియూ, ఉద్యోగులకు హాని ప్రాసిక్యూట్ చేయుటకు వెనుదీయరనియూ అనిరి.

దానిపై తీర్మానము ఉపసంహరించుకొనబడెను.

జి. రాజమన్నార్ చెట్టిగారి ప్రతిపాదనపై కార్పొరేషను ఆసుపత్రులలో దేశీయ ఆటలకు ఒకశాలను తెరువవలెను తీర్మానము ఆమోదింపబడెను.

ఈ సమయమున దీపములు ఆరిపోయెను.

'బాక్‌బెంచీ' అని కొందరు సభ్యులనిరి.

దీపములు వెలిగిన వెంటనే సభ వాయిదా వేయబడెను.

వ్యాయామక్రీడలు

డేవిస్‌కప్ టెన్నిసు

ఆస్ట్రేలియా అమెరికాను ఓడించెను

హోవర్‌ఫోర్డు, సెప్టెంబరు4:—

డేవిస్‌కప్ టెన్నిసుపందెములలో ఆస్ట్రేలియా దేశం అమెరికాను 3-2 పోటీలతో ఓడించెను. క్విస్టు రిన్సను 6-1, 6-4, 3-6, 6-4, తోను, బ్రాంఎన్ పార్కరును 6-0, 6-3, 6-1 తోను ఓడించిరి. (రూటరు)

* * *

యం. సి. సి. భారతదేశ పర్యటనము

రద్దు చేయబడెను

లండన్, సెప్టెంబరు 4:—

యం. సి. సి. వారు తమ భారతదేశ క్రికెటు పర్యటనమును రద్దుచేయవలని వచ్చినందున విచారము దెలుపుచూ ఇండియా క్రికెటుబోర్డు కార్యదర్శి శ్రీ జే. యస్. రంగరావుగారికి తంతిని అందజేసిరి. (రూటరు)

మద్రాసు రాజధానిలో ప్రజారోగ్యం

మద్రాసు, సెప్టెంబరు 5:—

2-వ తేదితో అంతమొందిన వారములో అంటువ్యాధులువచ్చి మరణించినవారి మొత్త సంఖ్య యిట్లు గలదు:—

కలరా 11 మందికి వచ్చెను, 4 గురు చనిపోయిరి; మసూచికము 130 గురకు వచ్చెను, 16 గురు చనిపోయిరి. ప్లేగు యిద్దరకువచ్చెను. ఒకడు చనిపోయెను.

కలరా:—తూ॥ గో॥ కృష్ణా, నెల్లూరు జిల్లాలలో యీవ్యాధి కొద్దిగా నున్నది.

మసూచికము:—చెంగల్పట్టు జిల్లాలో యీ వ్యాధి 29 గురకు వచ్చెను, 9 మంది చనిపోయిరి. గుంటూరు, నెల్లూరు, దక్షిణ ఆర్కాటు, తంజావూరు, తిన్నెవెల్లి, కర్నూలు, ఉత్తర ఆర్కాడు, చిత్తూరు, సేలం, కోయంబత్తూరు, మలబారు, మధురా పట్టణములయందు యీ మధ్య కొద్దిగా గలదు.

ప్లేగు:—సేలములో యిద్దరకు యీ వ్యాధి వచ్చెను, ఒకడు చనిపోయెను.

తూ॥ గో॥ జిల్లా బోర్డు ఎన్నికలు

కాకినాడ సెప్టెంబరు 6 —

తూ॥ గో॥ జిల్లా కాంగ్రెసు కమిటీ ప్రధాన కార్యదర్శి గారిట్లు ప్రకటించుచున్నారు:—

తూ॥ గో॥ జిల్లా ఎన్నికల సందర్భమున తూ॥ గో॥ జిల్లా కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గమువారు సమావేశమై అభ్యర్థులనువిచారించెదరు: గాన అంగీకరింపబడిన అభ్యర్థులును, అర్జీలు పెట్టుకొన్న అభ్యర్థులును ఆయా తేదీలలో పై స్థలమున హాజరు కావలయును.

ఆంధ్రరాష్ట్రీయ మహిళా సమావేశం

బెజవాడ, సెప్టెంబరు 5:—

శ్రీమతి ఎస్. సుబ్రహ్మణ్యగారు అఖిలభారత మహిళాసంఘ ఆంధ్రశాఖా కార్యదర్శి ఇట్లు వ్రాయుచున్నారు:—

అఖిలభారత మహిళాసంఘ ఆంధ్రశాఖా వార్షిక సమావేశము రాబోవు అక్టోబరు కడపటివారములో జరుపబడును. జిల్లా కమిటీలు తమ జిల్లాల సమావేశములు అక్టోబరు 10 లోగా జరిపి తీర్మానములు చర్చలు గల ప్రతిని ఆంధ్రశాఖా కార్యదర్శికి అందజేయవలెనని కోరుచున్నారు.

మదరాసు వెండి బంగారు ధరలు

చెన్నపురి, సెప్టెంబరు 7:—

పవరను 1-కి (బోసుధర)	26-12 0
పవరను 1-కి (చిల్లరధర)	27-0 0
పింటుబార్ గోల్డు తులము 1-కి (వా)	39-13-0
,, ,, (రెడి)	39-11-0
గోల్డుమూసా తులము 1-కి	39 4 0
వెండి ,, (రెడి)	60 0-0
సీమ వెండి తులము 100-కి (వాయిదా)	59 0-0
వెండి తులము 1-కి	0 10 0

Advertise in Andhra Patrika,
The Premier Telugu Daily,
& increase Your Sales.

ఆంధ్రపత్రిక

1939 సం॥ సెప్టెంబరు 7 తేది గురువారము

ఆంధ్రపత్రికలో
మీ ప్రకటనలను ప్రచురించి
వ్యాపారమును వెంపొందించుకొనుడు

కాంగ్రెసా? ఆంధ్రరాష్ట్రమా?

కాంగ్రెससహాయంకోరితే - గుంటూరుతీర్మానం మార్పుచేయాలి

ముఖ్యపట్టంతగాదా రాష్ట్రపరిష్కారానికి అడ్డురాకూడదు

కాంగ్రెసునాయకుల కర్తవ్యం - మంత్రులబాధ్యత - ప్రజలధర్మం

(కాంగ్రెసు రాష్ట్రాభిమాని)

గుంటూరులో జరిగిన ఆంధ్రమహాసభ కార్యక్రమాన్ని బట్టి కొన్నిచిక్కులు సంభవించినమాట వాస్తవం. ఆంధ్రమహాసభ కేవలం విజ్ఞానాభివృద్ధి కొరకే ప్రారంభింప బడ్డప్పటికీ, రాను రాను రాజకీయ వ్యవహారాల్లోకిదిగి రాష్ట్రంకోసం ప్రయత్నించవలసి వచ్చింది యీ చనవల్లను, విజ్ఞులద్వారాను రాష్ట్ర నిర్మాణాంశోభన జరుగుతూవచ్చింది. అటువంటి సందర్భంలో కాంగ్రెసుమహాసభ భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణ సూత్రాన్ని అంగీకరించింది. అందువల్ల ఈ రాష్ట్రసమస్య తేలికైంది. ఇంతలో సహాయ నిరాకరణోద్యమం వచ్చింది. సహాయనిరాకరణోద్యమంలో పనిచేసే పెద్దలు ఆంధ్రరాష్ట్ర సభావేదిక పైనెక్కి ఆంధ్రలాష్ట్రం అవసరమని చెప్పుతూ సంతృప్తి చెందేవారు. అందుచేతనే 1921 సం॥ మొదలు 1031 వరకు ఆంధ్రరాష్ట్ర సభలు సారహీనములై, కళాశూన్యములై రాజకీయవ్యవహారాల్లో కాంగ్రెసు అనే బండికి వెనుకవైపుకట్టిన బొల్లెద్దులాగా వెళ్లుతూ వచ్చినది.

వర్కింగుకమిటీ వాగ్దానం

ఇటీవల రాష్ట్రవాదము బలవత్తరమై అ. భా. కాం. వర్కింగు కమిటీవారివద్దకు ఆంధ్ర నాయకులు రాయబారం వెళ్లటము, వర్కింగు కమిటీవారిచే చర్చింపబడతగిన ఒక ముఖ్య సమస్యగా పరిగణింపబడుటము జరిగినది. వర్కింగు కమిటీవారీ విషయమై చాలాముఖ్యమైన వాగ్దానం కూడా యిచ్చారు. (రామదాసు పంతులుగారు వ్రాసిన పుస్తకంలో పుటనోటులో వర్కింగుకమిటీవారి తీర్మానం వున్నది.)

క్రొత్తవాదము:

ఈ విషయంలో కాంగ్రెసువారెంతవరకు వెళ్లగలరో అంతవరకు వెళ్లారు. వర్కింగుకమిటీవారు కాలపరిమితిని, హద్దుపద్దులను యాపత్తూ ఏర్పాటుచేశారు. కాని గత రెండుసంవత్సరాల నుంచి ఒక క్రొత్తవాదం ప్రబలుతూవచ్చింది. ఆదేమంటే:

"కాంగ్రెసువారియొక్క రాజనీతి ఎప్పటికప్పుడు మారుతూవున్నది. ఒకమాటు నాన్-కో ఆపరేషన్; ఒకమాటు కో-ఆపరేషన్; ఒకమాటు చట్టాన్ని 'కంజేటింగ్;' మరొకమాటు 'వర్కింగ్;' ఫెడరేషనుకు భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణానికి లంకెతప్పదు. కాంగ్రెసువారియొక్క వైఖరి కాలయాపనకు కారణమౌతున్నది" అని ఈ క్రొత్తగా బయలుదేరిన వాదం.

గాంధిగారి ఉపేక్షకు కారణం

కాంగ్రెసులో గాంధిగారిమాట కెదురులేదనీ గాంధిగారు పటేలుమాటవింటాడనీ, విన్నావినకపోయినా వుభయులకు సజరాతు ప్రత్యేకరాష్ట్రముగా వేరేపోవటం ఇష్టంలేదనీ అందుచేత కర్ణాటకం వేరుకావటానికి సమ్మతింపలేదనీ ఆంధ్రరాష్ట్రం ప్రత్యేకింపబడటానికి సబబయిన హేతువులెన్ని వున్నప్పటికీ ఆంధ్రరాష్ట్రం ఏర్పడితే తమప్రాంతాలుకూడా వేరుపడక తప్పదని అందుచేత గాంధిపటేలు ప్రభుతులు ఆంధ్రరాష్ట్రం విషయమయి వుపేక్షవహిస్తున్నారని యీ కాంగ్రెసేతరాభిమానుల వాదన ఇందులోసత్యం వుండవచ్చు వుండకపోవచ్చు దానితో మనకు పనిలేదు కాంగ్రెసువుద్దేశం మాత్రం స్పష్టమే. తామువెళ్లకలిగినంతవరకు వెళ్లినారు. చెప్పవలసినదంతా చెప్పినారు. అంతకుమించి వెళ్లలేరు. కాని కాంగ్రెసేతర నాయకులు దీనితో సంతృప్తిచెందలేదు పైగా వీరిని నిందిస్తూ యున్నారు. కాంగ్రెస్‌లో వున్న ఆంధ్ర నాయకులు స్వతంత్రులు కారనీ, భృత్యులవుతున్నారనీ, భయపడో, లేక లంచంతినో రాష్ట్రవిషయంలో ముందంజవేయటం లేదనీ ఆక్షేపిస్తున్నారు. మీ రీరాష్ట్రవిషయం మాకు వదలిపెట్టండి, ఇంతకంటే తీవ్రమైన ఏర్పాటు మేము చేస్తాము. అని వీరి వాదన. అందుకోసమే మొన్న గుంటూరు సభలో ఆరుసెలల గడువుపెట్టుతూ తీర్మానం చేశారు. కాంగ్రెసులో పనిచేసేవారికిదకూడదు. అందుచేత రెండు చీలిక లేర్పడినవి.

యుద్ధ సమస్య

ఇది యిట్లావుండగా యుద్ధం ఆరంభమైంది. గాంధి - రాజప్రతినిధి సంభాషణలు జరిగినవి. ఈ సంభాషణలవల్ల ఆచరణయోగ్యమైన పరిష్కారమొకటి ఉభయులమధ్యను ఏర్పడిందా అది ఫెడరేషనుకు సంబంధించివుండాలి. ఫెడరేషనుకు విషయం పరిష్కారం చేసుకునేప్పుడు ఆంధ్రరాష్ట్ర విషయము పరిష్కరిస్తామని 1938 సం॥ జూన్ మాసంలో వర్కింగు కమిటీవారు వాగ్దానంచేసే ఉన్నారు. కాబట్టి సకాలంలో స్వవిషయం వర్కింగు కమిటీవారికి జ్ఞాపకంచేయటం ఆంధ్రుల విధి. ఇందునుగూర్చి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘంవారు తప్పకుండా అప్రమత్తులై ఉంటారు. రాజీపడరు లేదా పోరాటం నిశ్చయం. ఆ పోరాటంలోనే కాంగ్రెసేతర నాయకుల పోరు కూడా ఇమిడిపోవును. కాబట్టి, కాంగ్రెసు ఇటువంటి పోరాటంలో దిగితే ఇది కాంగ్రెసు పోరాటమని మారంగా వుండక కాంగ్రెసేతర ఆంధ్ర నాయకులుకూడా ఏవిధంగానైతే హైదరాబాదు స్టేటుకాంగ్రెసు పోరాటం జరిపితే ఆర్యసమాజంవారు వచ్చిచేరారో ఆవిధంగా రాదును. అట్లా వస్తారో, రారో చెప్పజాలము. ఏది ఎలావున్నప్పటికీ కాంగ్రెసులోవుండే ఆంధ్రనాయకుల కర్తవ్యం అఖిలభారత కాంగ్రెసు నాయకులయొక్క తీర్మానాన్ని అనుసరించే నిర్ణయింపబడినట్టు కన్పిస్తున్నది. ప్రభుత్వంతో పోరాటం లేని సందర్భంలో రాజీ జరగవలెను ఆ రాజీలో ఆంధ్ర రాష్ట్రం వచ్చి తీరవలెను. ప్రభుత్వంతో పోరాటం జరిగేసందర్భంలో ఆ పోరాటంలోనే ఈ పోరాటం కలిసిపోవును.

స్థాయి సంఘంవారి కర్తవ్యము

ఈ కారణం చేతను ఆంధ్రమహాసభ స్థాయి సంఘంవారు వెంటనే సమావేశమై ఈ నూతన పరిస్థితులలో తమ తీర్మానం, తమవిధానం ఏవిధంగా వుండవలెనో స్పష్టంగా పరిష్కరింపవలెను. పైన చెప్పిన మార్గాంతరములనుబట్టి, ఆలాంటి సందర్భములలో ఆరుసెలలగడువుతీసివేయవలెను.

ప్రభుత్వంతో కాంగ్రెసువారు రాజీ పడబడో, లేక పోరాటం సాగించబడో ఈ రెండు మార్గములు కాకుండా ప్రభుత్వం వారు ఫెడరేషన్ విధానాన్ని రద్దు చేసేట్టు మన ఉత్తరోత్తర మనవారందరుకలిసి ఒక ప్రణాళిక తయారుచేసేట్టు, అంతవరకు బ్రిటిషువారు ఫెడరేషను ప్రయత్నంమానుకునేట్టు, మనవారు యుద్ధ ప్రయత్నంలో పాల్గొనకుండావుండేట్టు ఇలాంటి పరిస్థితుల్లో కొంతవ్యవధి వుండవచ్చు. అటువంటి సందర్భంకలిగితే రాష్ట్రంకోసం సత్యాగ్రహం చేస్తామని కాంగ్రెసేతర ఆంధ్రనాయకులు అనవచ్చు. అది వారిబలాన్నిబట్టి నిర్ణయించుకోవలసినవిషయం. ఏ సందర్భంలోనైనా ఆంధ్రమహాసభ స్థాయిసంఘంవారు సమావేశమై ఈ విషయములన్నిటినీ విచారించి పునర్నిర్ణయంచేయటం అనివార్యం.

కాంగ్రెసువారేమిచేస్తారు?

ఐతే కాంగ్రెసేతర ఆంధ్రనాయకుల లోటును ఖండించటంతో తృప్తిచెంది ప్రయోజనం లేదు. కాంగ్రెసువర్కింగు కమిటీవారు ఏదిచేస్తే కాంగ్రెసు ఆంధ్రనాయకులు అది చేస్తారు. కాంగ్రెసు వర్కింగుకమిటి వారీవిషయమై ఉదాసీనత పొందలేదన్నవిషయం అందరికీ తెలుసును. కనుక కాంగ్రెసు వర్కింగు కమిటివారు అఖిలభారత సమస్యలపైన ఎటువంటి ప్రసంగాలు, రాయబారాలు జరుపుతున్నారో జాగ్రత్తగా పరికిస్తూనే, లోగడ వారుచేసిన వాగ్దానాన్ని పాలించటానికి సర్వవిధాలా ప్రయత్నింపవలెను. ఆంధ్రరాష్ట్ర సంఘాధ్యక్షుడే అ. భా. కాంగ్రెసు వర్కింగు కమిటీలో సభ్యుడుగావుండటం తటస్థించటంచేత ఆ పరిశీలన తేలికఅయింది.

మంత్రివర్గంవారి విధి

ఈ విషయంలో రాష్ట్రకాంగ్రెసు సంఘంవారు చేయవలసినపని కొంతవున్నది. మదరాసు ప్రభుత్వంవారు ఇండియా కార్యదర్శితో జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలన్నింటిలోను ఆంధ్రరాష్ట్రంయొక్క వాంఛాన్ని సమగ్రంగా, సర్వతోముఖంగా తెలియచేసినట్లు సాక్ష్యమేమీ కన్పించదు. ప్రధానమంత్రి రాజగోపాలాచారిగారు ఇండియా కార్యదర్శితో చేసిన వాదప్రతివాదాల్లోగాని, ఉత్తరప్రత్యుత్తరాల్లోగాని ఇందును గురించి చర్చించినట్లే కన్పించదు.

ఇటు ఆంధ్రరాష్ట్రం ఆర్థికంగా స్వయంపోషకంగా వుండగలదనే విషయంలోను, ఆంధ్రరాష్ట్రంయొక్క ముఖ్యపట్టణంవిషయంలోను ఇండియా కార్యదర్శికి సందేహం వున్నట్టు తెలుస్తున్నది.

ఈ సందేహాన్ని నివారణచేయటం మంత్రివర్గంవారి విధి. మంత్రివర్గంవారు ఈసరికే ఆర్థిక సంబంధమైన లెక్కలను తయారుచేసి వుండవలెను. ఎందుకు తయారుచేసివుండలేదో, చేసివుంటే ఇండియా కార్యదర్శికి ఎందుకు పంపలేదో, పంపివుంటే ఎందుకు చెప్పలేదో అంతు తెలియకుండా వున్నది. ఆంధ్రమహాసభ స్థాయిసంఘం వారొక మేమోరాండం, ఈవిషయమై తయారుచేసి పంపినట్లు తెలుస్తున్నది. కనుక ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘం వారున్నూ, ఆంధ్రమంత్రులున్నూ మంత్రివర్గం మీద వత్తిడికలగజేసి మంత్రివర్గం వారేతీర్మానాన్నయితే ఏకగ్రీవంగా శాసనసభలో ఆమోదించారో దానిని సమర్థించటానికి, ఆ సందర్భంలో పెట్టటానికి గల పరుపాయములను ఇండియా కార్యదర్శికి వెంటనే పంపుటకు ఆలోచించెదరుగాక!

ముఖ్యపట్టణసమస్య

ఆంధ్రులు భాగస్వాములగతమవాటాను విడదీయమంటున్నారు. పరిహద్దులు మొదలైనవాటిని సున్నితరీత్యను నిర్ణయించమంటున్నారు గానీ, పరిహద్దులు ముఖ్యపట్టణాలు యిలా వుంటేనేగాని వాటా పుచ్చుకొనజాలమని గాని, విభజనకు వొప్పుకోమని గాని వారు అనటంలేదు. ఇదివరకు జరిగిన మహాసభలలో చెన్నపట్టణం ఆంధ్రరాష్ట్రానికి ముఖ్యపట్టణంగా వుండవలెనంటే చెన్నపట్టణమీద మాకు హక్కువున్నదనే. హక్కువున్నది లేనిది ప్లీడింగులో చెప్పుకోవచ్చును. దానిని రుజువు చేసుకునేభారము వీరిపైన వున్నది. డిక్రీ యిచ్చేభారం పరిహద్దులనిర్ణయిస్తుంపైన వున్నది. కాబట్టి మద్రాసుపైన మాకు హక్కువున్నదని ఆంధ్రులు చేసేవాదనవల్ల అరవలు భయపడవలసిన పనిలేదు; మంత్రివర్గంవారు వెనుదీయవలసిన పనిలేదు; గవర్నరు భీతి చెందవలసిన అవసరంలేదు. ఇండియా కార్యదర్శి ఆందోళనను కట్టిపెట్టవలసిన అగత్యంలేదు. ముఖ్యపట్టణం విషయమై ఎవరివాదన వారికుండవచ్చును. మద్రాసు ముఖ్యపట్టణంగా వుండవలసినదని ఆంధ్రులు కోరటం సహజము, న్యాయమున్నూ కాని, ముఖ్యపట్టణాన్ని గురించిన పరిష్కారం ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి అడ్డుకూరదు.

ఆగ్రా క్రైస్తవులు

బ్రిటిషుప్రభుత్వమునకు సహాయం

ఆగ్రా, సెప్టెంబరు 6:—

భారతీయక్రైస్తవులు ఒకసభచేసి, జర్మను ప్రభుత్వంవారు అనవసరంగా పోలండుపై దాడి మొదలుబెడుతు నిరసించుచు, తాము బ్రిటిషుచక్రవర్తిగారియందు భక్తి తెల్పుచు, తమసేవను ఇండియా ప్రభుత్వమునకు దాఖలుచేసికొనుచున్నామని తెల్పుచు తీర్మానించిరి. (అ. ప్రె.)

కార్పొరేషనువారి రాయబారము

నగరములో నీటిసప్లయి

చెన్నపురి, సెప్టెంబరు 6:—

నగరమునకు సంబంధించిన 8 ముఖ్యవిషయముల గూర్చి చర్చించుటకు కార్పొరేషనువారు ప్రభుత్వమువారివద్దకు రాయబారము వచ్చిరి. ప్రధానమంత్రి స్థానిక శాఖామాత్యులు, ప్రధాన పార్లమెంటరీ కార్యదర్శి, లోకల్ బోర్డ్సు ఇన్స్పెక్టరు మేయరు కమిషనరు, వాసుదేవ్, హమీద్ ఖాన్, సత్యమూర్తిగారలు, సమావేశమై క్రిందివిషయములగూర్చి చర్చించిరి.

నగరములో నీటిసప్లయి విషయము, ఒకటి (బోరువెల్సు) నూతులుత్రవ్వుట. రెడ్ హిల్సు టాంక్సులో ఇరిగేషనుహక్కులు తీసుకొనుట, పూండిస్కీము అమలుపరచుటఆలోచింపబడెను, ఎలెక్ట్రిసిటీ రేట్లు తగ్గించుట. భిక్షుకసమస్య, కూనుపది బాగుచేయుట మొదలగు విషయముల గూడా చర్చించిరి.

కోహాట్ జిల్లాప్రజల తోడ్పాటు

పెషావరు, సెప్టెంబరు 6:—

కోహాట్ జిల్లాలోని ఖటక్ జాతివారు యుద్ధములో బ్రిటిషువారికి తోడ్పడుటకు నిశ్చయించిరి. రిటైర్డు మిలిటరీ ఆఫీసర్లుగూడ సభచేసి ప్రభుత్వమునకు తోడ్పడుటకు నిశ్చయించిరి. (అ. ప్రె.)

భవభూతి జన్మస్థానము

సద్మపుర లక్షణము

సిమ్లా (మెయిలు),

మహా విఖ్యాత సంస్కృత కవియు నాటకకర్తయు నగు భవభూతి జన్మస్థానమని ఒక గ్రామము కనిపెట్టబడినది. అందలి పురాతన శిథిలములన్నియును చట్టరుక్రింద రక్షింపబడుచున్నవి.

విదర్భ దేశము పద్మపురములో ఒక విశ్రుత బ్రాహ్మణ కుటుంబమున పుట్టినట్లు భవభూతియే తననాటకములో జెప్పుకొనెను. ఈ పద్మపురి మే పద్మపురీ గ్రామమని నిర్ధరింపబడినది. ఇది మధ్యరాష్ట్రములలో •భండారా జిల్లాలో బెంగాలు నాగపూరు రైల్వేలైనుమీదనున్న అంగారఖ్ స్టేషనుకు మూడుమైళ్లదూరములోనున్నది.

పద్మపూరులో యిప్పుడున్న శిథిలములను అదివరలో ప్రభుత్వ ప్రకటనలందు "మూలము తెలియని పెద్దరాతి భవనముల విచిత్ర పురాతన శిథిలములు"గా వర్ణింపబడెను. పురావస్తు పరిశోధన శాఖద్వారును, యితర పరిశోధక పండితులును పరిశీలించి యీ శిథిలము లన్నియు ఆ ప్రదేశమున నున్న పురాతన దేవాలయములకు సంబంధించినవని నిర్ధరించిరి. పద్మపూరు చుట్టుప్రక్కల మూడు దేవాలయముల •శిథిలములున్నవి. అవి పెద్దపెద్ద మోటురాళ్లతో కట్టబడినవి. అందు చేతనే వానిమీద చెక్కడాలేమీ కనిపించవు. గణేశవిగ్రహము చెక్కిన పెద్ద రాయి ఒకటియు, పెద్ద-స్తంభములు మాత్రము యీ దేవాలయములకు సంబంధించినవి మిగిలియున్నవి. చుట్టుప్రక్కల పొలాలలో కొన్ని జైన విగ్రహాలున్నవి. ఇవన్నియు పురాతన మధ్యయుగమునకు సంబంధించినవే. దగ్గరలోనే ఒక నాథబోవా అనే చిన్నకొండ ఉన్నది. అందులో చిన్న గుహ ఒకటి ఉన్నది. ఆ కొండమీద మరొక దేవాలయము శిథిలములున్నవి. విష్ణుమూర్తి విగ్రహం గూడా ఒకటున్నది.

పద్మపూరులోను, చుట్టుప్రక్కలనున్న శిథిలము లన్నిటిని ప్రభుత్వమువారు కాపాడుచున్నారు.

గుంటూరు జిల్లాలో కాంగ్రెసు సభ్యులు

శ్రీ మంతెన వెంకటరాజుగారి ప్రకటన

తెనాలి, సెప్టెంబరు 6:—

గుంటూరుజిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షుడు శ్రీ మంతెన వెంకట్రాజుగారు ఈక్రిందిరిధముగా తంతివార్త నంపుచున్నారు:—

కాంగ్రెసులో నాల్గణాల ఆదాదారులు సెప్టెంబరు 15 వ తారీఖువరకు చేర్చుకొనబడుదురు. 16 వ తారీఖునుండి 23 వ తారీఖువరకు కాంగ్రెస్ రిజిస్టరును యెవ్వరు బట్టినవారు పరిశీలింపవచ్చును. 23 తారీఖు తరువాత ఆక్షేపణలుచేసినచో అంగీకరింపబడదు. సవరణలతో పట్టిక అక్టోబరు 10 తారీఖునకు సిద్ధమగును. తరువాత రిజిస్టరులో పేర్లు హెచ్చించుటగాని, తగ్గించుటగాని వీలులేదు. కాంగ్రెసులో హిందువులను మహమ్మదీయులను విశేషముగా చేరవలెనని కోరుచున్నాను. (తంతి)

యుద్ధములో సహాయము

ప్రభుత్వోద్యోగియుని విరాళము

సిమ్లా, సెప్టెంబరు 6:—

ఒక చిన్న ప్రభుత్వోద్యోగి తన ఖర్చులు తగ్గించుకొని యుద్ధకార్యములకుగాను విరాళముగా 40 రూపాయలు పంపెను. ఈ మొత్తము కృతజ్ఞతతో నంగీకరింపబడెను. (అ. ప్రె)

మహమ్మదీయులకు స్టేట్ కౌన్సిలు సభ్యుని విజ్ఞాపన

సిమ్లా, సెప్టెంబరు 6:—

జర్మనీవారి దురాశవలన కలిగిన ఈ యుద్ధములో మహమ్మదీయులందరును బ్రిటిషువారికి తోడ్పడవలెనని కోరుచు స్టేట్ కౌన్సిలు సభ్యుడగు గౌ॥ సర్ హిసాముద్దీన్ గారు విజ్ఞాపన గావించుచున్నారు. ఆంగ్లేయులు జయించునట్లు చూచుట బ్రిటిషు ఇండియా ప్రజలయొక్కయు సర్వసాన్నప్రజలయొక్కయు కర్తవ్యమని ఆయన చెప్పుచున్నారు. (అ. ప్రె)

శ్రీమత్సత్యజ్ఞానతీర్థ విజయంలేక చరితామృతం

ఒక సవరణ

ఈ గ్రంథం వెల పోస్టేజి కాక అయిదణాలు. 8 అణాలు పంపినవారికి పోస్టు ఖర్చు లక్కర లేకుండానే పుస్తకం పంపుతారు.

అడ్రెసు:—సత్యానంద కృష్ణాచార్యులు గారు, సత్యానంద భవనం, కాశీ విశ్వనాథం స్ట్రీటు వెస్టు బాంబాయం. మదరాసు,

దక్షిణదేశంలో సుభాషచంద్రబోసుగారి సంచారం

మద్దూరి అన్నపూర్ణయ్యగారి ప్రకటన

మదరాసు, సెప్టెంబరు 6:—

సుభాషచంద్రబోసుగారికి దక్షిణదేశంలో ప్రజలు స్వాగతమియ్యగూడదని కాంగ్రెసు దక్షిణపక్షనాయకులు చాలాప్రచారంచేశారు. ఆంధ్రరాష్ట్రకాంగ్రెసుసంఘ కార్యదర్శి అన్నికాంగ్రెసు సంఘాలకు సర్కులరులను పంపాడు. ఆంధ్ర-తమిళరాష్ట్రీయకాంగ్రెసు సంఘాల అధ్యక్షులిద్దరును సంతకాలుచేసి ఒకప్రకటన చేశారు. కాని ఆంధ్రదేశంలోను మదరాసు నగరంలోను వేలకొలది ప్రజలు బోసుగారికి ఘనతమమైన స్వాగత మిచ్చారు. చామర్లకోట, కాకినాడ, రామచంద్రపురం, మండపేట, ద్వారపూడి, పట్టణాలలో మిక్కిలి ఘనమైన స్వాగతం యియ్యబడింది. చిన్నచిన్న రైలుస్టేషనులలో సహా అర్ధరాత్రివేళకూడా ప్రజలు బోసుగారిని చూడాలని కేకలువేస్తూనే వుండేవారు. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘ కార్యదర్శి సర్కులరులను పంపడంవల్ల కాంగ్రెసు కార్య సంఘాలలో సభ్యులుగా వున్నవారు చాలామంది తమ అసమ్మతిని తెలపడానికి సభ్యతలపు రాజీనామాలనిచ్చి బోసుగారి స్వాగతోత్సవాలలో పాల్గొన్నారు. మరికొందరు కార్యదర్శిసర్కులరును తిరస్కరించి స్వాగతోత్సవాలలో పాల్గొన్నారు. మదరాసునగరంలో ప్రజలు బోసుగారికి బ్రహ్మాండమైన స్వాగత మిచ్చారు.

ఈనెలరివతేదీని వార్ధాలోజరుగనున్న భారత కాంగ్రెసుకార్యసంఘసభకురావలెనని వల్లభాయి పటేలుగారు మొన్న సుభాషచంద్రబోసుగారికి తంతినిచ్చారు. అందుకు బోసుగా రంగీకరించి వార్ధావస్తానని పటేలుగారికి తంతిని పంపారు. అందువల్ల తమిళ కేరళ దేశాలలోను యితరప్రాంతాలలోను బోసుగారి సంచారమును యిష్టపు నిలిపివేయవలసివచ్చింది.

వార్ధాలో భారత కాంగ్రెసుకార్యసంఘసభ యున్న భారత ఘార్వర్తుబ్లాకు కార్యసంఘసభ యున్న యిష్టపు జరుగుతాయి. ఈ రెండుసభలూ జరిగినతరువాత బోసుగారు మళ్లీ ఆంధ్రదేశంలోను దక్షిణదేశంలో సంచారంచేస్తారు. ఆ వివరాలు యిటుపైని ప్రకటింపబడును. బోసుగారికి ఘనమైనస్వాగతం యియ్యవలసిందని నేను కోరినప్రకారం బోసుగారికి మనఃపూర్వకమైన స్వాగతి మిచ్చినందుకు ఆంధ్రదేశీయులకు నేను మనఃపూర్వకంగా నమస్కరిస్తున్నాను. తమ తమస్థలాలకు బోసుగారిని తీసుకొనిరావలసిందని కోరుతూ చాలామంది నాకు వ్రాశారు. బోసుగారు నిర్ణయించినకాలంలోగా వెళ్లి రావడానికి వీలైనస్థలాలన్నిటికి బోసుగారు వస్తానాహ్వానించినవారు ఓరిమిని వూనవలెను" ఆంధ్రా ఘార్వర్డుబ్లాకు కార్యదర్శి మద్దూరి అన్నపూర్ణయ్యగారు ప్రకటించారు. (యు. ప్రె.)

జనమార్లాల్ నెహ్రూగారు మాండలేనగరం చేరుట

రేపుప్రొద్దున్న రంగూనువస్తారు

రంగూను, సెప్టెంబరు 6:—

పండితజవహర్‌లాలుగారు లాషియోనుంచి యీవాళ్లసాయంకాలం 4 గంటలకు బర్మాలో మాండలేనగరం చేరారు. అక్కడ చీనావారు భారతీయులు బర్మావారు మొదలైనవారందరూ కూడా నెహ్రూగారికి ఘనమైనస్వాగతమిచ్చారు. మీరు చీనా వారిపట్ల అధికమైనసానుభూతిని చూపుతున్నందుకున్నూ మీరు చీనా వెళ్లి వచ్చినందుకున్నూ మాండలేనగరంలో వున్న చీనావారందరూ మీపట్ల అధికమైన కృతజ్ఞతను కలిగివున్నారు. అని చీనాప్రజలనాయకుడు బాయిగారు నెహ్రూగారికి తెలియజేశారు. నెహ్రూగారు రేపుఉదయానికి రంగూనువస్తారు. (అ. ప్రె.)

భారతమిత్రవాదపక్ష కార్యసంఘసభ

నేషనలు లిబరలుఫెడరేషను

బొంబాయి సెప్టెంబరు 6:—

నేషనలులిబరలు ఫెడరేషను అనబడే భారతమిత్రవాదపక్షంవారి కార్యసంఘసభ యీనెల 10 వ తేదీ సాయంకాలం 4 గంటలకు బొంబాయిలో జరుగుతుంది. ఆసభవారు యుద్ధాన్ని గురించి ఆలోచిస్తారు. అని మిత్రవాదపక్ష కార్యదర్శి ప్రకటించాడు. (అ. ప్రె.)

దేశీయ పశువైద్యము

పరిశోధనకై

లక్ష రూపాయలు

భారత వ్యవసాయ పరిశోధన సంఘ ఆలోచనలు

సిమ్లా, సెప్టెంబరు 7:—

పశువైద్యమున కుపయోగించుటకు దేశీయౌషధాలను గూర్చి పరిశోధించుటకై లక్ష రూపాయలు వైగా ఖర్చు చేసి మూడు స్కీములను గూర్చి ఆలోచించుటకు భారత వ్యవసాయ పరిశోధన సంఘమువారు మంజూరు చేసిరి. ఈ స్కీములలో మందుకు పనికి వచ్చు ఔషధాలను పెంచుటను గూర్చియు, దేశీయ వనమూలికల పటుత్వమును గూర్చియు, దేశీయ పశువైద్యచికిత్సను గూర్చియు పరిశోధనలు చేయబడును.

కలకత్తా ట్రాపికలు మెడిసను స్కూలులోని లెఫ్టినెంటు కర్నలు ఆర్. యన్. చోప్రాగారు అయిదు సంవత్సరముల పాటు పరిశోధన జేయుటకై 62,860 రూపాయల గ్రాంటు ఇవ్వబడెను. భారత దేశములో నేయే ఓషధులను పెంచవచ్చునో యీ స్కీము క్రింద పరిశోధించవలెను. అంతే, కాక రసాయనశాస్త్ర ప్రకారము యే యే మూలికతో నేయే చికిత్స జరుగునో వివరించ వలెను. ఆహార ద్రవ్యాలలో ముఖ్యముగా పప్పు వస్తువులలో యెంతవరకు విషమున్నదో పరిశోధించవలెను.

ఈ పరిశోధనలు వ్యవసాయ, ఆటవిక, వైద్య, పశువైద్య శాఖల సహకారముతో జరుపవలెను.

సుప్రసిద్ధ ఔషధులు

రెండవ స్కీము ప్రకారము విష మూలికలను గూర్చియు, పశువైద్యము నందీయ వలసిన మోతాదులను గూర్చియు పరిశోధింప వలసియుండును.

ఈ పనిని మదరాసు సర్జను జెనరలుగారు జరిపెదరు. ఇది మూడేండ్లు జరుగును. ఇందుకు 89 వేలీయబడినది. ఇందులో ఉద్దేశము యితర దేశముల నుంచి దిగుమతి చేయకుండా యీ దేశములో ఔషధ ప్రక్రియ లెంతవరకు దొరకునో విచారించుటయే.

అముద్రిత గ్రంథ పరిశోధన

మూడవ స్కీమును భారత వ్యవసాయ పరిశోధక సంఘ పాలక వర్గ సభలో ఒరిస్సా ప్రధానమంత్రిగారు దెచ్చిరి. దేశీయ పశువైద్య చికిత్సకు సంబంధించిన గ్రంథములన్నింటిని చక్కగూర్చుట కిది యుద్దేశింప బడినది. ఇందుకు ఆరుసెలలపాటు ముందు 4,500 రూపాయలు యీయబడినది. అముద్రిత గ్రంథములనుండియు యితర మూలముల నుండియు యిందుకు గావలసిన విషయములు సంగ్రహింపబడుచున్నవి. ఒరిస్సాలోను, తిరువాంకూరులోను కొన్నిచోట్ల చికిత్స యేవిధంగా జరుగుచున్నదో పరిశీలింప బడుచున్నది.

పరిశోధన-పరిశీలన

ఈ స్కీములు మూడింటిలో రెండు పశువైద్యమునకు సంబంధించినవి కాబట్టి యీ పని ముక్తేశ్వర్‌లోని ఇంపీరియలు వెటెరినరీ రిసర్చి ఇన్స్టిట్యూటు సహాయముతో పశురోగముల పరిశోధన జరుగును. భారతదేశములోని పశురోగములను తగ్గించుటకు 1938 లో ఇంపీరియలు కౌన్సిలువారు ముక్తేశ్వర్‌లో నొక పరిశోధనాలయమును స్థాపించిరి. అచటనే వెటెరినరీ పరిశోధనోద్యోగుల ద్వారా యీ పని చేయించబడును. అట్టి ఆఫీసరు ఒకరు ప్రతిరాష్ట్రమునను ఉన్నారు. వీరు ఆ పరిశోధనాలయమునందు ముఖ్యముగా స్థానిక సమస్యలను గూర్చి శిక్షణము బొందినవారు. వారు రాష్ట్రములలో వెటెరినరీ డైరెక్టర్ల క్రింద పనిచేయుచు ముక్తేశ్వరులో అంటువ్యాధులను గూర్చి పరిశోధించుటకు ఆయా చోట్ల కావలసిన విషయముల నన్నింటిని సంగ్రహించెదరు. ఆఫీసర్లు తమకు దెలిసిన విషయముల నన్నింటిని ప్రకటించుచు పశువులకు రోగములు రాకుండా యేవిధంగా కాపాడుకోవచ్చునో వాటియజమానులకు సలహాలనిచ్చెదరు.

సైన్సు విజ్ఞాన సంబంధమైన సహాయం

కలకత్తా సైన్సుసంస్థ యుద్ధసహాయప్రకటన

కలకత్తా, సెప్టెంబరు 6:—

సైన్సువిజ్ఞానం అవసరమైన అన్నివిషయాలలోనూ యావత్సహాయమూ చెయ్యడానికి సంసిద్ధత తెలుపుతూ కలకత్తా సైన్సుసంస్థయొక్క అధ్యక్షులు సైరాయిగారికి సంస్థతరపున తంతి పంపారు. (అ. ప్రె.)

Printed & Published by S. SambhuPrasad at the Andhra Patrika Press, 6 & 7, ThambuChetty Street, Madras.